నవశక్తి

Vol. 1, no. 28

(Jul. 6, 1938)

బెజవాడ, 1938

Navaśakti

Vol. 1, no. 28

(Jul. 6, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

NAVASAKTI Telugu Weekly Regd. No. M. 3824

నవ★శక్తి

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పత్రిక

సంపాదకుడు : మద్దూరి అన్నపూర్ణయ్య

సంపాదకవర్గం

కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య.

తుమ్మల వెంకటరామయ్య. మద్దూరి చంద్రశేఖరరావు.

వార్షిక చందా 3-0-0

ప్రచురణ : ప్రతి బుధవారము

సంపుటం 1 } 6-7-38 బెజవాడ { సంచిక 28

ఈ అట్ట ఉండవలసింది మరొకోటి (27 వ సంచిక చివర)


"చైనా దినోత్సవం"

—ంం❀ంం—

జూలై 7, 8, 9 తేదీలలో జరుపవలెను.

"క్రిందటి (జూన్) నెల 12 వ తేదీని దేశమంతటా 'యావద్భారత చైనా దినోత్సవము' జయప్రదంగా చేయబడింది. ఆరోజున ప్రజలు చూపిన ఉత్సాహమునకు నేను కృతజ్ఞుడను. కాని తక్కువ వ్యవధి వల్ల, అప్పుడు సంతృప్తి కరముగా ధనము పోగు చేయబడలేదు. కాబట్టి, జూలై 7, 8, 9 తేదీలలో చైనా నిధిని వసూలు చేయుటకు మరల ప్రజలను కోరుచున్నాను. జూలై 7, 8, 9 తేదీలు చైనా చరిత్రలో చాలా ప్రధానమైనవి. దేశమందలి కాంగ్రెసు సంస్థలన్నియు పైతేదీలలో చందాలను వసూలు చేయవలసినదిగా కోరుచున్నాను. వసూలైన ధనమును అ. భా. కాం. కమిటీ ఆఫీసు, అలహాబాద్‌కు పంపవలయును."

—సుభాష్ చంద్రబోసు.



జపాను బాంబులకు భార్య బలి అయింది. పసి బిడ్డ ప్రాణ మెగిరిపోయింది. నిరాశా దైన్యములతో మీ సహాయం అర్థించు చున్నాడు చైనా యోధుడు.


కాన్పూరు కార్మికులకు విజయం తప్పదు

నెహ్రూ సందేశం

" భారత దేశ కార్మికులంతా మీవంక చూస్తున్నారు. మీ భవిష్యత్తేగాక వారి భవిష్యత్తుగూడ ఈ సమ్మె పైననే ఆధారపడి ఉంది. చాలవరకు దేశములోని కాంగ్రెసువారు మీ పోరాటమును పరిశీలించు చున్నారు. ఈ సమ్మె ప్రభావం స్వాతంత్ర్య పోరాటం పైన ఉంటుందని వారికి తెలుసు."

—నెహ్రూ

(విదేశ పర్యటనానికి ముందు నెహ్రూ ఇచ్చిన సందేశము)



విజ్ఞప్తి

చందాదారులకు

కొంతమంది తాము మా ఏజెంట్లకు చందా డబ్బు ఇచ్చామనియు, పత్రిక రావడము లేదనియూ జాబులు వ్రాస్తున్నారు. మా ఏజెంట్లు విడిప్రతుల నమ్మడానికే మేము బాధ్యులము. వారికి చందా చెల్లించినవారు వారివద్ద నుంచియే పత్రిక తీసికొనవలయును. లేదా ఆఫీసుకు తిన్నగా చందాను మనియార్డరు ద్వారాగాని లేక కాన్వాసింగు ఏజెంట్ల ద్వారాగాని పంపించవలయును. దీనిని అందరు గమనించ ప్రార్థన.

మా కాన్వాసింగు ఏజెంట్లు రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక సభ్యులు, జిల్లా పార్టీల కార్యనిర్వాహక సభ్యులు, పట్టణ, తాలూకా పార్టీల కార్యదర్శులు.

మేనేజరు,
నవశక్తి.

నవశక్తి

6—7—38 బుధవారం

చైనాకు సానుభూతి!

చైనాకు సానుభూతి:— ఈ మాటలో ఎంత అశక్తత గోచరిస్తున్నది? మనమే బానిసలము గాకున్నచో— బ్రిటిష్ సామ్రాజ్యము మన నెత్తిపై కెక్కి తైతక్క లాడకుండ నున్నచో—ఈ నాల్గు డబ్బుల చందాలతో సానుభూతి వాక్యాలతో సంతృప్తి పడెడి వారమా? జపాను సామ్రాజ్య దురహంకార మణచుటకు స్వాతంత్ర్య వీర స్వయంసేవకు లెంతమంది బయలుదేరెడి వారో? స్వాతంత్ర్య భారతదేశ సైన్య మెంత సహాయకారిగ నుండెడిదో? ఇట్లని మనము చేతులు ముడుచుక కూర్చొనవలెనా? స్వాతంత్ర్య భారతదేశపు స్వప్నాలలో, ఊహలలో మున్గి తేలుచూ నిశ్చేష్టులు గావలెనా? లేదు—ఈ జపాను దౌష్ట్యాన్ని—పట్టపగటి దోపిడిని — అరికట్టడానికి మనము ప్రయత్నము చేయగలము. పీడిత సోదరులగు చైనావారికి మనము సాయము చేయగలము. దానికి అదను "చైనా డే". మన సానుభూతిని — సహాయమును — సామ్రాజ్య వాదులయెడ క్రోధమును — ప్రకటించు దినమది.

ఒక సంవత్సరము గడచినది. చైనా—జపాను యుద్ధ ఫలితముగ ఎన్నో వేలమంది సైనికులు నశించిరి. అమాయక పౌరులు గతించిరి. స్త్రీ, శిశు, వృద్ధ భేదములేక జపాను బాంబులకు గురియైరి. ఆధునిక మారణ యంత్ర సామగ్రి జపానుకున్నంత లేకున్ననూ తమ ఐకమత్యముతో, దేశభక్తితో, అపూర్వ సాహసముతో జపానుదాడి నెదుర్కొను చున్నారు. స్వరక్షణ చేసికొను చున్నారు. ఇపుడు చైనా సోదరులకు విదేశీయుల సానుభూతీ — నైతిక సహాయము మాత్రమే గాదు కావలసినది. ఆహారము — వస్త్రములు — వైద్య సహాయము, అత్యవసరము. పూర్వమొకసారి నెహ్రూ పండితునికి, సుప్రసిద్ధ చైనా కమ్యూనిస్టు నాయకుడు వస్త్ర సహాయ మర్థించుచు లేఖ వ్రాసినాడు.

నెహ్రూ పండితుడు భారతదేశమున నుండగనే చైనా సహాయమునకై విజ్ఞప్తుల గావించినాడు. స్వయముగా నిపుడు పాశ్చాత్య దేశములలోగూడ ధనము ప్రోవుచేయు చున్నాడు. ఆయన మార్గ మందరకు ఆదర్శము.

ఈనాడు భారతదేశము తరఫున బంపు వైద్య సహాయమునకు, మన శాయశక్తుల ప్రయత్నించి సాయము చేయవలెను.

ఒకసారిగాదు, రెండుసార్లు గాదు, ఎన్నిసార్లు చైనా దినములు జరిపినను మనము పంపగల్గునది కొద్దియే. అందుచే మన కర్తవ్యము పూర్తియైనదని ఎప్పటి కపుడు కూర్చుండరాదు.

7, 8, 9వ తేదీలలో పెద్దపెద్ద సభలు, యూరేగింపులు జరుపవలెను. పీడిత ప్రజలందరూ ఏదేశము వారైనా ఒకరేనని, సామ్రాజ్యవాద వ్యతిరేకులందరూ ఒకటేనని ప్రబోధించవలె. దమ్మిడీలతో — కానులతో ప్రారంభించి రూపాయలు — పదులు—వందలు—ప్రోవుచేసి పంపుట మనవిధి.

సభలలో ధనము ప్రోవుచేయుట మాత్రమే గాదు మనపని. బ్రిటిష్ సామ్రాజ్యవాదముచే మనమెట్లు పీడింపబడుచున్నామో, వివిధదేశాల స్వాతంత్ర్య పోరాటము సామ్రాజ్యవాదముతో ఎట్లు సాగించుచున్నదో, ఫాసిజమునకు—యుద్ధములకు మన మెందులకు వ్యతిరేగించవలెనో తెల్పవలెను. సోదర చైనా వాసులకు మన సానుభూతి — ఐక్యత చూపవలసిన ఆవశ్యకత యేదో వివరింపవలెను. యుద్ధాలను వ్యతిరేకించుటయే గాక, ప్రపంచ యుద్ధము సంభవించునపుడు మన కర్తవ్యమేమిటో తెల్పవలెను.

చైనాకు ధనవైద్య సహాయము—జపాను వస్తు బహిష్కరణము, ఈరెండే చైనా సోదరుల గొంతుల నులుముచున్న జపాను ఫేసిస్టు హంతకులకు చెప్పు దెబ్బ!

ఆంధ్ర రాష్ట్ర రైతుసభ

సప్తమ ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభ త్వరలో సమావేశము కానున్నది. ఈ సంవత్సరము అనేక నూతన సమస్యలు మనల నెదుర్కొను చున్నవి.

ఒక్క ఆంధ్రరాష్ట్రము ననేగాదు, యావద్భారత దేశమును పరికించినను, రైతుల హాహాకారము, జమీందారుల ప్రతిఘటన హెచ్చుచున్నది.

సంయుక్త రాష్ట్రములలోని టెనెన్సీ బిల్లుకు, అన్ని రాష్ట్ర, జిల్లా, స్థానిక కాంగ్రెసు సంఘములు బలము నిచ్చినవి. కాని, జమీందార్లు కాంగ్రెసునకు ప్రతికూలముగా వలంటీర్లను-ఉద్యమమును లేవదీయ వలెనని తలచుచున్నారు. బొంబాయిలో ఇప్పటికి పైకుబుకక పోయినను జమీందార్లకు పెద్ద పెద్ద భూస్వాముల ఒత్తిడి చేతనే రైతు సమస్యలపై "రహస్య సభను" మంత్రులు కాంగ్రెసువారునూ గావించినారు, బీహారులో రైతులకు హానికరమగు ఒడంబడిక యొకటి గావించికొని దానికే ఇపుడు 'వెనరు పెట్టుచున్నారు' జమీందార్లు. పంజాబులో నైతము—కాంగ్రెసు మంత్రులు లేకున్నను—కొంచెము రైతులకు సహాయము గావింప దలచిన సికందరు పక్షంలోనే కొందరు మూతులు ముడుచుకొన్నారు. ఇది యంతయు జమీందార్లు—భూస్వాములు తీయుచున్న దాడికి సూచనలు. ఈ భారత దేశపు కర్షకుడు సహించినాడు. కాని ఇక సహించగలడా? అతనిలో గల్గిన చైతన్యము, రాజకీయ పరిజ్ఞానము జమీందార్లకు కంటగింపుగా నున్నది. రైతు ఉద్యమానికి సహాయము చేయదలచుకొను కాంగ్రెసు వారిని భగ్నపరచాలని వారి ప్రయత్నము.

ఇక ఆంధ్ర రాష్ట్రమున పరికించెదము. రైతు రక్షణ యాత్రలు గత సంవత్సరము దిగ్విజయముగ జరిగినవి. ప్రజల ఒత్తిడి, బాధల గమనించి ఋణ నివారణ చట్ట మొకటి కాంగ్రెసు మంత్రివర్గము గావించినది, కాని రైతుల బాధలింతటితో పూర్తిగాలేదు. ఋణ శేషము వ్రణమువలె బాధించుచునే యున్నది. జమీందార్ల అఘాయిత్యములు, అచ్చటచ్చట తలలెత్తినవి, జమీందారీ విచారణ కమిటి రిపోర్టు ఇంకనూ వెలువడ లేదు, వచ్చే సభలో చర్చకు రాదని వినికిడి. ఇదే నిజమగుచో జమీన్ రైతులకు బ్రదుకు దెరువు లుండవు. ఇప్పటికే కమిటీ ఎదుట సాక్ష్యమిచ్చిరని పన్ను బాధలకు గురియగు చున్నారు ప్రజలు.

మరొకవంక కులతత్వ వాదులు, జమీందార్ల ఏజంట్లు, ఊపిరిపోయిన జస్టిసు పక్షమువారు నూతన నామధేయాలతో రైతు ఉద్యమ నాశనమునకు బయలు దేరారు. ఇంకొక ప్రక్క "ప్రత్యేక రైతు సభలు" వెడలు చున్నవి. ఇవన్నీ రైతు ఉద్యమాన్ని నాశనం గావించడానికి జమీందార్లువేసిన బీజాలు.

ఈ విషయము లన్నియూ మనసు నందుంచుకొని రైతు మహాసభ నూతన కార్యక్రమమునకు దిగవలెను. గత సంవత్సరము కావించిన తీర్మానములు ఎంతవర కాచరణలో బెట్టినదియు, ఆంధ్ర రాష్ట్రీ రైతుసంఘము ఆంధ్ర రైతాంగమునకు గత సంవత్సరము ఎంత సేవ చేయగల్గినదియు పరీక్షించుకొనవలెను.

రైతుల ఇబ్బందులను కాంగ్రెసు మంత్రివర్గమున కెరిగించి నివారించు విధానమూ;

జమీందారీ దౌష్ట్యము నెదుర్కొనుటకు స్వయం సేవకులను తయారుచేయుట;

కాంగ్రెసునకూ, కార్మిక కర్షకోద్యమమునకూ వ్యతిరేకులగు 'బూటకపు' రైతు ఉద్యమాలను, కాంగ్రెసుతో గలిసి ఎదుర్కొనుట;

వ్యవసాయపు కూలీలకు రైతులకు సామరస్య విధానము ఆలోచించుట;

మొదలగు సమస్యలలో ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ సమావేశము తగు నిర్ణయములు గావించెదరని ఆశించుచున్నాము.

వజీరు స్థానములో పఠానుల అప్రతిహత సాహసం

"ప్రపంచములో యెవరును పఠానులను లొంగదీయ జాలరు"

—అబ్దుల్ ఖయ్యూం (ప్రాంటియర్ శాసన సభా సభ్యుడు.)

"ఒక వైపు తమ సామ్రాజ్యములోనే ఒక భాగమైన వజీర్‌స్థాన్‌లో ప్రజలపై బాంబుల వర్షం కురిపిస్తూ, ఎక్కడో స్పెయిన్ దేశంలో బాంబుల ప్రయోగాన్ని అరికట్టుటకు ప్రయత్నిస్తున్నామని బ్రిటన్ ప్రకటించుకోవడంవట్టి బూటకం."

జవహర్లాల్.

పశ్చిమోత్తర సరిహద్దులో ప్రజలపై బ్రిటిషు సేనలు కురిపించుచున్న బాంబుల వర్షం యెట్టి పరిస్థితులలో ప్రయోగింప బడుచున్నదో విచారించి రిపోర్టు చేయుటకు బ్రిటిషు వారితో కూడిన విచారణ సంఘాన్నిగాని, అంతర్జాతీయ కమీషన్‌ను గాని నియమించ వలసినదిగా ఒక పార్లమెంటు సభ్యుడు అడిగినప్పుడు, అట్టిది ప్రస్తుతం అనవసరమని బ్రిటిషు ప్రధాని జవాబు చెప్పాడు.

భారతదేశంలో బ్రిటిషువారు స్థావరమేర్పరచుకొని నప్పటినుంచీ వజీర్‌స్థాన్ ప్రజలు వారికి పక్కలోని బల్లెమే అవుతూ వచ్చారు. దేశము నాక్రమించుకొనుటకు వచ్చిన యే సైన్యమును ఈనాటి వరకు విజయోత్సాహంతో వెళ్లలేదు. 1852—1930 సం॥ల మధ్య బ్రిటిషు ప్రభుత్వం 17 సార్లు వజీర్‌స్థానమును జయించుటకు వెళ్లి యుద్ధముచేసెను. వీటి అన్నిటిలోను 1919లో సాగించిన దండయాత్ర ముఖ్యమైనది. మొట్టమొదటి సారి ఈ కొండ ప్రజలు ఆకాశమునుండి కురియు బాంబుల వర్షమును రుచి చూచిరి? బ్రిటిషువారి నాగరికత అననేమో మొదటి పాఠమున నేర్చుకొనిరి. అప్పటినుంచి నేటివరకు బ్రిటిషు బాంబులు వజీర్‌స్థానములో "శాంతి—భద్రత"ల కాపాడుచున్నవి. కాని, వజీర్లు మాత్రం బ్రిటిషువారికి లొంగలేదు.

వజీరుల పట్టుదల.

1930వ సం॥ లో భారత దేశంలో శాసనోల్లంఘనోద్యమం తీవ్రంగా సాగుచుండెను. ఆ సంవత్సరములో సరిహద్దు యందలి వజీర్లు, అఫ్రిదీలు కలిసి ఇంగ్లీషు సైన్యములను తుత్తునియలు చేసెను. 1936 లో కూడా యిట్లే బ్రిటిషువారి ఆధునిక మారణ యంత్రముల యెదుట నిలబడి, తమ మందుగుండు సామాను పూర్తి అయేవరకును పోరాడుచునే యుండిరి. ఆకాశమునుండి పడు బాంబులను గాని, నేలమీద ప్రయోగింపడు యంత్రపుతుపాకులను గాని లక్ష్యముచేయక చాలా నెలలవరకు పోరుసలిపిరి. ఈ పోరాటములో సామ్రాజ్యవాదులు 2 కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చు చేసిరి. రోజు 1కి 1 లక్ష రూపాయలగు చుండెను! గవర్నమెంటు రిపోర్టు ప్రకారం, 700 మంది వజీర్లు ఈ యుద్ధములో మరణించిరి, కాని, ఇంకను చాలమంది మరణించియే యుందురు. కారణ మేమనగా, ఎడతెగని బాంబుల ప్రయోగమునకు కట్టు బాట్లుండవు.

కొత్త యెత్తులు.

వజీర్ స్థానమును పూర్తిగా బ్రిటిష్ ఇండియాలో ఒకభాగముగా చేసికొనుట నేడు బ్రిటిషు రాజనీతి కాదు. అట్లు చేసినచో, అక్కడ ప్రజలు ఆఫ్ఘన్ స్థానమునకు దగ్గర సంబంధం గలిగి యున్నందున, ఆఫ్ఘన్ రాజు వారిపక్షము వహించి, బ్రిటిషు వారికి శత్రువగును. మరియొక కారణము: వజీర్ స్థానపు ప్రజలను బ్రిటిషు ఇండియాలో ఒక భాగము గుర్తించిన యెడల, వారు బ్రిటిషు వారికి వినయ విధేయతలతో మెలగు స్వభావము లేక పోవుటయే గాక, ఎల్లప్పుడు సరిహద్దునకు అవలనున్న స్వతంత్ర రాజ్యములతో కుట్రలు పన్నుచో బ్రిటిషు సామ్రాజ్య వినాశమునకు తీవ్రముగా సహాయ పడెదరు. బ్రిటిషు వారికి శత్రువులు అధిక మయ్యెదరు. మూడవ కారణము: వజీర్లు ధనవంతులు కారు. వారినుండి పన్నుల రూపముగా గవర్నమెంటుకువచ్చు ఆదాయము చాలతక్కువగా ఉండును. కాని, వారిస్కూళ్ళకు వారి రోడ్లకు, వారిఆసుపత్రులకు గవర్నమెంటు ధనము వెచ్చించ వలెను. నాల్గవ కారణము ఇప్పుడున్న మిలిటరీ రాజ్యమునకు బదులు సివిల్ అధికరులే ఆ ప్రదేశములో రాజ్యమేలవలయును.

ఈ కారణముల వల్ల బ్రిటిషువారు తమ పూర్వపు యెత్తులను మార్చి కొత్త యెత్తులు ప్రారంభించినారు. మిలటరీ రోడ్లతో వజీర్ స్థానమును నింపివేయుటే యీ కొత్త యెత్తుల సారాంశము: కొన్ని కప్పములు కూడా ఆ ప్రజలు కట్టవలెను. దీని అర్థమేమనగా-సరిహద్దుప్రజలు బ్రిటిష్ సైన్యముయొక్క అధికారమును అంగీకరించుచు, మిలిటరీ రోడ్ల కొరకు తమ భూములను వారికి ఒప్పగించుటకును, ఎల్ల కాలమును బ్రిటిషువారితో స్నేహముగా ఉండుటకును అంగీకరించిన యెడల వారి సొంత వ్యవహారములలో బ్రిటిషువారు జోక్యము కలుగ జేసికొనరన్న మాట.

కంభంపాటి సత్యనారాయణ, ఎం. ఏ.

ఈ షరతులకు పౌరుష జాతి అయిన సరిహద్దు ప్రజలు అంగీకరించ లేదు. కనుకనే యీ బాంబులు, యీ మర ఫిరంగులు, యీ రక్తపాతము: "శాంతి—భద్రతలు" కాపాడు నెపముతో బ్రిటిషువారీ యుద్ధమును సాగించుచున్నారు.

బందిపోటు దొంగలు.

కాని బ్రిటిషువారు వీరిని బందిపోటు దొంగలని ప్రపంచమునకు చాటించుచున్నారు, దీనిలో ఆశ్చర్యము లేదు. "శాంతి-భద్రతల"ను కాపాడుచున్నామని పైకిచెప్పుచు, సరిహద్దు ప్రజల స్వాతంత్ర పోరాటమును సులభముగా భగ్నము చేయవచ్చును. ఎక్కడో యెవరో ఒక స్త్రీని అపహరించుకు పోయిరనో, లేక ఎక్కడో ఒక దుకాణము లూటీ చేయబడినదనో ఒక కారణముగా చెప్పి, కొన్ని వేల సైన్యమును ఆ ప్రజలపై పంపి నిర్దాక్షిణ్యముగా బాంబులతో మాడ్చివేయుట ఏ రాజ్యాంగ న్యాయశాస్త్ర ప్రకారము సబబో, ఏ అంతర్జాతీయ న్యాయశాస్త్ర ప్రకారము సమర్థనీయమో తెలియదు.

యుద్ధ ప్రయత్నములు.

ఇంచుమించు అన్ని దేశములలోను విపరీతంగా జరిగే యుద్ధ ప్రయత్నములు చేస్తే, రేపో మాపో తప్పక ప్రపంచ యుద్ధము వచ్చునని బ్రిటిషు ప్రభుత్వమునకు తెలియును. వచ్చే యుద్ధమునుండి కాచుకొనుటకే యిప్పటినుంచీ యీ ప్రయత్నాలు. అందుకొరకే, అందుబాటులో ఉన్న యీ సరిహద్దు ప్రజలను చీల్చి చెండాడుట. గ్రేట్‌బ్రిటన్ అనేక దేశములతో యుద్ధములో యిరుక్కొను నప్పుడు యీ సరిహద్దు ప్రజలను లొంగదీయుట కంటె ఇప్పుడే వారిని లొంగదీసి తన స్థానమును బలపరచుకొనుట రాజనీతి. ప్రపంచ యుద్ధము ప్రకటింపబడి నప్పుడు, తక్షణమే సరిహద్దులో వేయబడు రోడ్లమీదుగా అనేక వేలమంది సైన్యమును ప్రయాణము చేయించవచ్చు. అచ్చటి సైనిక శిబిరములలో బ్రిటిషు సైన్యము లుండవచ్చు. విమానముల నుండి కురిపించు బాంబుల వర్షంతో ప్రజల బలము చాలవరకు క్షీణించును. అప్పుడు వారిని అవలీలగా ఓడింపవచ్చును.

ఈ విధముగా, ప్రపంచయుద్ధపు వచ్చు క్లిష్ట పరిస్థితులందు ఒకవైపు ఇండియాలోని అశాంతిని, రెండవవైపు సరిహద్దు ప్రజల తిరుగుబాట్లను చక్కగా ఎదుర్కొన వచ్చును. సరిహద్దులో ప్రబలమైన శత్రువే ఉన్నయెడల ఇండియాలోని బ్రిటిషు సైన్యమును అచ్చటికి పంపవలసి వచ్చును. అప్పుడు ఇండియా యందలి అశాంతి తమకు ప్రమాదకరమగును. అంతే గాక, సరిహద్దు ప్రజల పోరాటం భారతీయ స్వాతంత్ర్య పోరాటమునకు దోహద మిచ్చును.

రష్యా.

మరొక రహస్యము కూడ గలదు. మధ్య ఆసియాలోని అనేక స్వతంత్ర రాజ్యములు తమకు సమీపములోనే ఉన్న సోవియట్ రష్యా ఏవిధముగా సోషలిజంను స్థాపించి ప్రజలకు అఖండైశ్వర్యము నిచ్చుచున్నదో చూచి, అట్టి రాజ్యాంగమునే తాముకూడ స్థాపించుటకు కుతూహలురై యున్నారు. ఇది జరుగవలెనంటే ప్రపంచ యుద్ధములో సామ్రాజ్యవాదులను తీవ్రముగా ఎదుర్కొన వలెను. అట్టి పోరాటముల నుండి కాచుకొనుటకు బ్రిటిషు ప్రభుత్వం సరిహద్దులో నున్న మిలిటరీ రోడ్ల ద్వారా రష్యాకు, ఇతర శత్రుదేశములకు సైన్యములను పంపవచ్చును.

ఇండియాలో పోరాటమునకు సరిహద్దు

ప్రోత్సాహం.

సరిహద్దు ప్రజలు అనేక సందర్భములలో భారతీయుల స్వాతంత్ర్య పోరాటమునకు ప్రోత్సాహమిచ్చిరి. 1930-31 సం॥లలో గవర్నమెంటు రిపోర్టులో యిట్లు కలదు.

"అఫ్రిదీలు ప్రభుత్వముతో సంప్రతింపులు జరుపునప్పుడు గాంధిగారిని విడుదలచేయుట, ఇండియాలోని ఆర్డినెన్సులను రద్దుచేయుట రెండు షరతులుగా కోరిరి. దీనిని బట్టి, కాంగ్రెసు ఏజంట్లు సరిహద్దులోకూడా పనిచేయు చున్నారని స్పష్టమగు చున్నది.

వజీర్ స్థానములో బ్రిటిషు విమానములు బాంబులు వేయుటవల్ల అనేకమంది మహమ్మదీయులు సరిహద్దు రాష్ట్రములో కాంగ్రెసు మెంబర్లుగా చేరుచున్నారని మొన్న యీ మధ్యనే ఒక సరిహద్దు రాష్ట్రపు శాసన సభ్యుడు మ్యాంచస్టర్ గార్డియన్ పత్రికలో వ్రాసియున్నాడు. కొద్ది రోజుల క్రితం సరిహద్దు ప్రజల నాయకుడైన ఇపీకర్ జవహర్లాల్ నెహ్రూగారికి ఒక లేఖ వ్రాయుచు, దానిలో, భారతీయుల స్వాతంత్ర్యపోరాటములో తాముకూడ చేరెదమని ఘంటాపథముగా వ్రాశాడు.

కాంగ్రెసు మంత్రివర్గం.

అంతేగాక, సరిహద్దు రాష్ట్రములో నేడు కాంగ్రెసు మంత్రివర్గము కలదు. ఇందువల్ల, అవలనున్న సరిహద్దు ప్రజలకు ఒక నూతనోత్సాహం, ఒక నూతన పిపాస ముందుకు తోసుకొని పోవుచున్నది.

బొంబాయి కాంగ్రెసు మహాసభ మొదలు నేటివరకు ప్రతి మహాసభలోను యుద్ధ ప్రతికూల తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదింపబడుచున్నది. ప్రపంచ యుద్ధము వచ్చుచో, అందు గ్రేట్‌బ్రిటన్ ఒక భాగస్వామిగా ఉన్న యెడల తప్పక మన స్వాతంత్ర్య పోరాటము జయప్రదమగునట్లు నడుపవచ్చును. అప్పుడు మనకు సహాయపడు దేశములలో మొట్టమొదటి దేశము వజీర్ స్థానమే.

ఇందువల్లనే, గ్రేట్ బ్రిటన్ ఇంత పట్టుదలతో, యిన్ని సంవత్సరముల నుండి, యిన్ని కోట్ల రూపాయలు వజీర్ స్థానంలో ఖర్చు పెట్టుచున్నది.

ఇందువల్లనే కూడ వజీర్ స్థానమందలి ప్రజలు బందిపోటు దొంగలనియు, పితూరిదార్లనియు ఇండియా ప్రభుత్వము ప్రకటనలలో వ్రాయుచున్నది. ఎట్లయినా భారతీయులు వజీర్ స్థానమందలి స్వాతంత్ర్య పోరాటము యెడల సానుభూతిని కలిగి యుండరాదనియే ప్రభుత్వము యొక్క ఆశయము.

గుణపాఠం.

వజీర్‌స్థాన్ ప్రజలు బందిపోటు దొంగలు, అడవి జాతివారు, అల్లరి మూకలు, పితూరిదార్లు అని ఒకవైపు ప్రకటనలు చేయుచూ, మరొకవైపు యీ ప్రజలే కాంగ్రెసు ఏజంట్ల ప్రభావములో ఉన్నారని చెప్పుటలోగల రహస్యమేమో పాఠకులే ఊహించుకొన గలరు.

ఈ వజీర్ స్థానమువల్ల మనమొక గుణపాఠము నేర్చుకొనవలెను. అక్కడి ప్రజలు గవర్నమెంటుతో చేయుచున్న పోరాటము మన పోరాటమేనని గ్రహించవలెను. మన శత్రువుతో పోరాడు ప్రతిమనిషి మనకు సహాయకారే. కాబట్టి, వెంటనే సరిహద్దులో బ్రిటిషు విమానములు, బాంబులు అక్కడి ప్రజలపై ఉపయోగించబడకుండ పెద్ద ఆందోళన చేయవలెనని యున్నది. అక్కడి సైన్యములను వెంటనే తిరిగి వచ్చునట్లు చేయవలెను. ఎప్పుడో ప్రపంచ యుద్ధం వచ్చునని [illegible] సరిహద్దు యందలి బాంబుల వర్షం ప్రపంచ యుద్ధములో ఒక సోపానము.

భారత రాజకీయాలు

మంత్రుల మధుర వాక్కులు — పట్టాభిగారి పట్టుదల—
మదరాసు జైళ్ల రిపోర్టు—మలబారులో వాలంటీర్ల శిక్షణ.

కాంగ్రెసు నీతికి విరుద్ధము.

కమ్యూనిస్టు పార్టీ సభ్యులను ఆరోపణపై రెండు సంవత్సరాల చొ॥న కఠినశిక్ష విధింప బడ్డ రామేశచంద్ర సిన్హా, జగన్నాథభట్టాచార్య అనే యిద్దరు యువకులు కాంగ్రెసు ప్రభుత్వ హయాంలోనే శిక్షింపబడటం కాంగ్రెసు నీతికి విరుద్ధం. కాబట్టి వారిని వెంటనే విడుదల చేయాలంటూ, 82 గు సం. రాష్ట్రీ కాంగ్రెసు శాసన సభ్యుల సంతకాలతో ప్రధాన మంత్రి కొక జాబు వ్రాశారు. శిక్ష అనుభవిస్తూన్న యువకులిద్దరూ విద్యార్థులు, కాంగ్రెసు వర్కర్లు, కాంగ్రెసు ఆజ్ఞానుబద్ధులు అని ఆ జాబులో వ్రాయబడి ఉన్నది.

బొను. కాన్పూరు సమ్మెదార్ల విషయంలో అక్కడి కమ్యూనిస్టులు ఏ విధంగా కాంగ్రెసు కమిటీకి, కాంగ్రెసు మంత్రి వర్గానికి సహాయం చేస్తున్నారో గ్రహించి అయినా, పై యిద్దరు బందీలను సం. రా. ప్రభుత్వము విడిచి పెట్టాలి.

రాజాజీ హితబోధ

శ్రీమాన్ రాజగోపాలాచారిగారు యీమధ్య మధుర బార్ అసోసియేషన్‌లో మాట్లాడుతూ, న్యాయ కార్య నిర్వాహక శాఖల విభజనను గురించి యీ విధంగా చెప్పేరు.

"ఏ రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని విభజన చేసుకోజాలదు. హైకోర్టుతో కలిసి పనిచేస్తే, దేశ సేవ చేయలేము. ....హైకోర్టు యొక్క అధికారం హెచ్చితే, కలెక్టర్ల మీద మంత్రుల అధికారం తగ్గుతుంది. అప్పుడు పోలీసులు నేను చెప్పిన మాట వినరు."

పోలీసులు కార్య నిర్వాహక శాఖవారు. మంత్రులు ఆ శాఖకు అధికార్లు. జీతాలకు, పోలీసులు మంత్రులపై ఆధారపడి ఉండాలి. తప్పదు పోలీసులు తన మాట అంటే, వినేటట్లు చేయాలి. గాని, రెండు శాఖల విభజనకు అప్పు తగలకూడదు. ఏ నాగరికత దేశంలోనూ న్యాయ, కార్య నిర్వాహక శాఖలు ఒకే అధికారి చేతులో లేవు.

స్వేచ్ఛా వాయువులు.

1929 వ సం॥పు లాహోరు కుట్ర కేసు ఖైదీలలో ఒకరైన కమలనాథ్ తివారీగారు పాట్నా జైలునుంచి;

సుప్రసిద్ధ శిఖునాయకుడైన సర్దార్ ఖరక్ సింగు రాజద్రోహ నేరం క్రింద శిక్ష అనుభ వించి లాహోరు జైలునుంచీ; విప్లవోద్యమంలో విఖ్యాతి గాంచిన బాబర్ అకాలీ ఖైదీలలో ఒక రైన పియారే సింగు పంజాబ్ జైలు నుంచీ విడుదలై, తిరిగి స్వేచ్ఛా వాయువులు పీలుస్తు న్నారు.

ఎందుకో వీరికీ గతి!

ఊటీ బ్యాంకు ఖైదీలలో హజార్‌సింగు, ఖుశీరాం, ప్రేమనాథ్ అను ముగ్గురు మదరాసు ప్రభుత్వంచే శిక్షింపబడి. నేడు సం. రాష్ట్రపు జైళ్ళలో ఉన్నారు. ముగ్గురు విప్లవకారులు, రాజకీయ ఖైదీలు. వారి కేసులో చదవబడిన జడ్జిమెంటు చదివితే, ఇదే స్పష్టమవుతుంది. అయినప్పటికీ వారిని మదరాసు ప్రభుత్వం విడిచి పెట్టటం లేదు. వారి తల్లిదండ్రులు ఎన్నోసార్లు రాజాజీకి విన్నవించు కున్నారు. ఏమీ లాభం లేక పోయింది. హింసా పద్ధతులలో తమకు విశ్వాసము లేదనియు, తమ్ము వెంటనే విడుదలగాని మదరాసు జైళ్ళకు ట్రాన్సుఫరుగాని చేయవలసిందని గాంధీగారికి, రాజాజీకి జాబులు వ్రాశారు కూడ. అయినప్పటికీ విడుదల లేదు. ఎందుకో వీరికి గతి?

పట్టాభిగారి పట్టుదల

మదరాసులో పట్టాభిగారి ఉపన్యాసం ప్రతి ఆంధ్రుణ్నీ ఆలోచించేటట్టు చేస్తుంది. రెండు శాసన సభలలో ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డ భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన తీర్మానాన్ని రేపో మాపో అమలు జరుపవలసి యుండగా, స్టాన్లీ ప్రభువు మే 2 వ తేదీని యిచ్చిన స్టేటుమెంటు ఈ తీర్మానాలకు పూర్తిగా విరుద్ధ మనియు; మదరాసు గవర్నమెంటు ఇండియా కార్యదర్శికి పంపిన లేఖ యెట్టిదో ప్రజలు, ముఖ్యంగా ఆంధ్రులు, తెలిసికొన గోరుచున్నా రనియు; ఆంధ్ర రాష్ట్ర విభజనను గురించి మంత్రులు త్వరలో ఎట్టి చర్యయు తీసుకొనక పోతే, శాసన సభ్యులు తీసుకొనేటట్టు చేయా లనియు; అ. భా. కాం. వర్కింగు కమిటీ కూడ యీ విషయమై శ్రద్ధ తీసుకోకపోతే, తమ తీర్మానాన్ని తామే వ్యతిరేకించు కోవడం అవుతుందనిన్నీ పట్టాభిగారు గంభీరంగా ఉప న్యసించారు. ఆంధ్ర రాష్ట్ర విభజనకై పట్టాభి గారు పూనుకొన్న ఈ పట్టుదల ప్రశంసనీయం. తాము కూడ వర్కింగు కమిటీలో సభ్యులు కాబట్టి, ఇతర సభ్యులకు ఈ సమస్యయొక్క ప్రాధాన్యతను గురించి నొక్కి చెప్పెదరని నమ్ము చున్నాము. కాని ఫెడరేషన్ సమ స్యను ఈ సమస్యతో ముడిపెట్టి ఎట్టి సంధికీ దిగవలదని హెచ్చరిస్తున్నాము.

రాబోయే కాంగ్రెసుకు సన్నాహాలు

మహా కోశల్ రాష్ట్రంలో జరుగబోయే కాం గ్రెసు మహా సభకు సన్నాహములు తీవ్రంగా జరుగుచున్నాయి. సేట్ గోవిందదాసు, యం. ఎల్. ఏ. గారును యితర నాయకులును విరి విగా ధనము పోగు చేస్తున్నారు.

దీన్ని మనం ఆపలేము.

ఊటీలో, మన ఆరోగ్య శాఖ మంత్రిగారు ఉపన్యసిస్తూ, యీ విధంగా చెప్పారు.

"ఈ దేశములో నేటి పరిస్థితులను బట్టి, ఆసుపత్రులలో భాగ్యవంతులకు బీదవారికి ఉన్న భేదాలు అంతరింపజేయుట అసాధ్యము. భాగ్య వంతులు ఎక్కువ సౌకర్యాల కొరకై ధనం ఖర్చుపెట్టుకుంటారు, దాన్ని మనం ఆపలేము."

కాని, సౌకర్యాల మాట అటుంచి, లంచం యిస్తేనేగాని డాక్టరు రోగియొక్క మొగమే చూడ్డు; బీదవాడు ఎక్కడిచ్చుకుంటాడు యీ లంచాలు?

జపాన్‌కూ బొంబాయికీ మధ్య రాయబారాలు

జపాను బట్టల వ్యాపార సంఘ ప్రధాన కార్యదర్శి అయిన 'ఒక మురా' అనే ఆయన ఈ మధ్య బొంబాయి వచ్చారు. తమ దేశంలో తగినంత ప్రత్తి లేదనిన్నీ; నిరుటి కంటె ఎక్కు వగా సప్లయి చేయవలసిందనిన్నీ; దాన్ని నరు వది దీర్ఘ వాయిదాలపై వసూలుచేసుకోవలసింద నిన్నీ బొంబాయి షావుకార్లను కోరుతున్నారు. ఈయన, హబిబుల్లా సాహేబు మొదలైన వర్తక సంఘ ప్రముఖులు ఇందుకు అనుకూ లంగానే సలహా యిస్తున్నారు.

కాని, జపాను చైనాను కబళించటానికి పూనుకుంది. కాంగ్రెసు సంస్థ చైనాకు సర్వ విధములా సహాయ పడ్డానికి కృషి చేస్తోంది. జపాను యొక్క సామ్రాజ్య తృష్ణను పూర్తిగా ఖండించింది. ఇప్పుడు జపానుకు ఏ విధమైన సహాయం చేసినా, చైనాకు అపకారం చేసినట్టే. కాబట్టి, కాంగ్రెసు తీర్మానంయొక్క ఉద్దేశాన్ని గ్రహించి, బొంబాయి షావుకార్లు జపానుతో రాజీకి దిగకూడదు.

వీరికి దేశ భక్తి ఎక్కువ ప్రధానమో, లాభాలు ఎక్కువ ప్రధానమో చూడవలసి యుంది.

మన శాసన సభలోకూడ యిట్టిది అవసరం

గుజరాత్‌లోనూ కర్ణాటకములోనూ శాసనో ల్లంఘన కాలంలో ప్రభుత్వం లాక్కున్న భూములను తిరిగి యిచ్చివేయటానికి బొంబాయి శాసన సభలో కాంగ్రెసువాడు ఒక బిల్లును ప్రతిపాదింప దలచుకున్నారు.

కొద్ది రోజుల్లోనే మదరాసు కూడ శాసన సభ సమావేశమవుతోంది. ఇట్టి బిల్లునే మన రాష్ట్రానికి కూడా చాల అవసరం.

మీరు చేయవలసింది

తిరునల్వేలిలో మదరాసు ప్రధాని సుమారు 50 మంది కాంగ్రెసు వర్కర్లతో సంభాషణ చేశారు. ఆ జిల్లాలో పోలీసుల క్రూరప్రవర్తన చాల ఘోరంగా ఉన్నదనీ, ప్రభుత్వ ప్రకటన వల్ల ప్రయోజనము కనపడుటలేదనీ వారు విన్న వించు కొనగా, "ప్రభుత్వం చేయవలసినదంతా చేసింది. మీరు చేయవలసింది, ప్రభుత్వోద్యోగు లకు మామూళ్లు యివ్వటం మాని వేయడం."

గవర్నమెంటు ఉద్యోగస్థుల మీద తీవ్ర మైన ఆరోపణలుంటే, బహిరంగ విచారణ పెట్టటం మంచిదని ఒక వకీలు సలహా యిస్తే, "అట్టి వాటివల్ల సంతృప్తి కరమైన ఫలితాలు రావ"ని వెంటనే జవాబు!

మలబార్ ఆదర్శం

కేరళ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ యొక్క యాజమాన్యాన్ని తిక్కోడి అనే గ్రామంలో చక్కని వాలంటీర్ శిక్షణా శిబిరాన్ని నెలకొలి పారు. తరిఫీదు పొందిన వాలంటీర్లకు కాం గ్రెసు కమిటీ అధ్యక్షుడైన అబ్దుల్ రహిమాన్, ఎం. ఎల్. ఏ. గారు సర్టిఫికెట్లిచ్చారు.

ఆంధ్ర రాష్ట్రంలో కూడా యిట్టి శిక్షణా శిబి రాన్ని రా. కాం. కమిటీ వారు ఏర్పరిస్తే రాష్ట్ర మందలి యువకులు, ఎంతో ఉత్సాహంతో, వందల తరబడి వచ్చి చేరుతారు. ఎందుకు పూనుకో కూడదు, రాష్ట్ర కాంగ్రెసు కమిటీ దీనికి?

జైళ్ల రిపోర్టు

1937 వ సంవత్సరపు జైళ్ల రిపోర్టు మద రాసు ప్రభుత్వం ప్రకటించింది. గమనించవల సిన వాక్యం ఒకటి దానిలో ఉంది. అది:

"ఈ వివరాలను చదివితే, నేరము లిక జరుగకుండా చేయుటకు ఆధునిక జైలు సం స్కరణపద్ధతులు వ్యర్థమైనవని చెప్పవచ్చును."

మరొక విషయం కూడా రిపోర్టువల్ల తెలి యగలదు. రాజకీయ ఖైదీల విషయమై ఒక్క మాటకూడా లేదు. అలవాటుగా నేరాలు చేసే ఖైదీలను కొత్తవాళ్ళతో కలపడం వల్ల చాలా హాని ఉన్నదని రిపోర్టు చెప్పిందే గాని, రాజ కీయ ఖైదీలను సామాన్య ఖైదీలతో కలిపి ఉంచడం మంచిది కాదని గాని, వారికి ప్రత్యేక సౌకర్యాలు అవసరమని గాని రిపోర్టు గుర్తించ లేదు.

అధికారంలో ఉన్న కాంగ్రెసు మంత్రులు యీ మాత్రపు స్వల్ప సదుపాయం చేయలేక పోరు—గట్టిగా ధైర్యం వహిస్తే.

మానవ పరిపాలనా రాక్షస పరిపాలనా?

పుదుచ్చేరిలో కార్మిక నాయకుడైన వి. సుబ్బయ్యగారి యిల్లు మాటిమాటికి ఫ్రెంచి పోలీసులు సోదాచేస్తున్నారు. ఆయన ఇంటివద్ద లేనప్పుడు మొన్న మళ్ళీ సోదా చేశారట. కాని యింట్లో ఏమీ పట్టుబడలేదు.

సుమారు 2000 మంది రైతులు కూలీలు, చేనేత పారిశ్రామికులు పుదుచ్చేరి విడిచిపెట్టి, మూట, ముల్లెతో కాలినడకను బ్రిటిషు ఇండి యాకు ప్రయాణమయారు. ఫ్రెంచి సరిహద్దులో వదలినప్పటికీ, పోలీసులు దారిలో కొందరు కా ర్మిక నాయకులను, కార్మికోద్యమంలో తీవ్రంగా పాల్గొంటూన్న వారిని అరస్టు చేస్తున్నారు. ఈ నెల 3 తేదీని 500 మంది మిల్లు కార్మి కులు పుదుచ్చేరి నుండి తిండివనం అనే పట్ట ణం చేరుకున్నారు. వారికి స్థానిక సోషలిస్టు పార్టీ వారు సహాయం చేస్తున్నారు.

ఇదంతా మానవ పరిపాలనా, రాక్షస పరి పాలనా?

జాతీయ కాంగ్రెసు — సోషలిస్టులు

గత వారం, "కాంగ్రెసు : సోషలిస్టులు" అను వ్యాసం ప్రకటించాము. అది ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్య నిర్వాహకవర్గమూ, ప్రతినిధులూ, ఒక వారము రోజులు చర్చించి గావించిన తీర్మానములలో ఒకటి. తక్కిన తీర్మా నములు గూడ వరుసగా ప్రకటిస్తాం. "ఆంధ్ర రాష్ట్రము" పై తీర్మానంగూడ ఈ సంచికలో ప్రకటింప జాలనందుకు చింతిలుచున్నాము. వచ్చే సంచికలో ప్రక టించెదము.

ఈ తీర్మానములలో ఆత్మ విమర్శనము కొందరకు కటువుగా నుండవచ్చును. స్వాతంత్ర్య పోరాటములో జయాప జయములు, తప్పులు జేసి సవరించుకొనుటలు, మామూలే. స్వాతంత్ర్య పోరాటమే మన లక్ష్యమైనపుడు, ఇతరులకు తెలియునేమో నని, కుందవలసిన భయం లేదు. ఇతరులకు మన లోపములు తెలిసినంత మాత్రాన మన త్యాగ నిరతికి—అకుంఠిత దీక్షకూ భంగము వాటిల్లదు.

—సంపాదకుడు.

ప్రచారం

(గత సంచిక తరువాయి)

ఈ క్రింది ప్రచారంతో కాంగ్రెసు సభ్యులను చేర్పించాలి.

(1) బలవంతంగా భారతదేశంపై రుద్దబడు చున్న ఫెడరేషన్‌కు వ్యతిరేకముగా పోరాటాన్ని బలపరచండి.

(2) కార్మిక కర్షక ప్రజాసామాన్యం యొక్క కోర్కెలన్ను,వారు ప్రత్యేక సంఘాలుగా ఏర్పడే హక్కును కాపాడటానికి కాంగ్రెసును బలపరచాలి.

(3) కాంగ్రెసును ప్రజాస్వామ్య మొనర్చి ప్రైమరీ కమిటీలు సంయుక్త సంఘటనా ప్రదర్శనాలు జరిపించునట్లు చేసి జాతీయైక్య సంఘటన యొక్క జీవకణాలుగా పని చేయిం చాలి.

కాని సభ్యులను చేర్పించుటలో సోషలిస్టులు స్వంతడబ్బు ఖర్చుపెట్టి చేర్పించరాదు. అట్లు చేసిన వారిపై డిసిప్లినరీ చర్య గైకొనవలెను. మితవాదులకు పోటీచేయుటయే ప్రధానంగా పెట్టుకోకూడదు. సోషలిస్టు పార్టీ సభ్యులు తప్పక ఎన్నుకోబడతారనే నమ్మకంవుంటే గాని పోటీ చేయరాదు,

కమిటీల అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక లలో, పలుకుబడిగల మితవాదులకు పోటీ కొరకు పోటీ పెట్టరాదు, మితవాది అతివాది పోటీలో మనం అతివాదికి ఓటు చెయ్యాలి. కాని ఆ పోటీ పెట్టుటకు సోషలిస్టులే కారణం కారాదు.

III వెంటనే చేయవలసిన పనులు.

(a) ప్రతి జిల్లా సో॥ పార్టీ కార్యనిర్వా హక వర్గము, ఆయా తాలూకాలలో చేర్పించ వలసిన కాంగ్రెసు ప్రాథమిక సభ్యుల సంఖ్య నిర్ణయించాలి.

(b) కాంగ్రెసు ఎన్నికలలో కాంగ్రెసు యునైటెడ్ ఫ్రంటు కార్యక్రమాన్ని ప్రచారం గావిస్తూ, ఆ కార్యక్రమం అమలు జరపడానికి ప్రయత్నిస్తాము, కావున తమ్ము ఎన్నుకోవాలని ప్రచారం గావించాలి. కాం॥ ఎన్నికలు కాంగ్రె సుకు, సోషలిస్టులకు పోటీ రంగం కాకూ డదు.

(c) ప్రాథమిక సంఘాలను ఏర్పరచి వాటిని ప్రజాసామాన్యపు హక్కుల సంరక్షించు నవిగా చేయించాలి.

(d) "నవశక్తి"లో, కాంగ్రెసులో సోష లిస్టుల పనిని రివ్యూచేసి సూచనలిస్తూ వ్యాసాలు వ్రాయాలి. అందుకై జిల్లా కాం॥ సంఘాలలో తమ పనిని గురించి జిల్లా కాం॥ సో॥ పార్టీ కార్యనిర్వాహక వర్గం నెలకొక రిపోర్టు పంపాలి.

(e) స్థానిక కార్మిక కర్షకుల కనీసపు హక్కులను, పౌరసత్వ హక్కులను కాం గ్రెసు కమిటీల (మితవాద నాయకులతో సహా) సహకారంతో సంపాదించడానికి సర్వవిధాల ప్రయత్నించాలి.

(f) కాంగ్రెసు నిబంధనావళిలో ఈమార్పు కొరకు ఆందోళన సాగించాలి.

(1) పట్టణ, తాలూకా, కాం॥ సంఘాలకు సింగిల్ నియోజకవర్గాలు ఏర్పాటుచేయాలి.

(2) పట్టణ, తాలూకా, సంఘాలనుండి జిల్లా సంఘాలకీ, జిల్లా సంఘం నుండి రాష్ట్ర సంఘానికి ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ (సింగిల్ ట్రాన్సఫరబుల్ వోటు ద్వారా) పద్ధతిని ఎన్ని కలు జరపాలి.

(g) వాలంటీరు దళాలను కాంగ్రెసు క్రింద ఏర్పాటు చేయాలి.

ఆందోళనా విధానం

ప్రస్తుతం గావిస్తూన్న ఆందోళనా పద్ధతిలో కాంగ్రెసు కాన్ఫరెన్సులలో తప్ప మిగిలిన ప్రజాసంఘముల యొక్క పార్టీయొక్క కాన్ఫ రెన్సుల బహిరంగ సమావేశములు మానివేసి వాటిని దెలిగేట్ల మీటింగులుగా జరపాలి. అట్టి సంఘములు ఏర్పడడానికి కావలసిన బహిరంగ సమావేశాలను (Rallies) ఏర్పాటు చేయ వలయును. అంతేగాక ఆందోళన రోజు-రోజు కష్టాలపై సాగించడానికి ప్రజలయొక్క సభలు రాలీలు విరివిగా సాగించవలెను. టూర్లుకూడా అవసర మైనప్పుడెల్ల ఏర్పాటు చేయుచుండ వలెను.

1. సంఘములున్న స్థలములలో దెలిగేట్లు మీటింగులు, లేనిస్థలములలో రాలీలు, ఏర్పాటు చేయుటకు కనీసము నెలరోజులకు సాధ్యమైతే రెండు నెలలకు ముందు జిల్లా కమిటీ సమా వేశమై ఈ సమావేశాలకు కావలసిన ఏర్పాటు అన్నియు చిత్తుగా నిర్ణయించవలెను. ఈ చిత్తు నిర్ణయములను ఆరంగములో (ఫ్రాక్షను ?) పని చేసే పార్టీ సభ్యులందరి ముందు పెట్టవలెను. పార్టీ సభ్యులందరిని గాకపోయినను అవస రము సాధ్యము అనుకున్న వ్యక్తులందరి ముందైన పెట్టవలయును. ఈ మీటింగుకు పార్టీ సభ్యులు కాకపోయినను ఆ ప్రజా సంఘములో పనిచేసే ముఖ్యమైన వారి నందరినీ కూడ ఆహ్వానించాలి. రాజకీయ సూత్రములు, రాజ కీయ తీర్మానాల మీద తప్ప మిగిలిన విషయ ములలో పార్టీ సభ్యులకు మేండేటు మామూ లుగా ఇవ్వకూడదు.

2. సమావేశాలకు అప్పులు చేయకూడదు. ఎంత, ఎవరు, ఎచ్చట వసూలు చేయవలసినది నిర్ణయించాలి.

3. సమావేశము జరుగుటకు ముందు ఎన్ని ప్రచారపు సభలు జరుపవలసినది నిర్ణయిం చాలి.

4. ఈ ప్రచారము చేయు చున్నప్పుడు ఆ యా సంఘములను ఏర్పరచడానికి పునా దిగా ఇంత మంది సభ్యులను చేర్పించాలని నిర్ణయించ వలయును.

5. జనరల్ ప్రాపగాండాలో మిగిలిన సం ఘాలలో చేరవలసిన ఆవశ్యకతను నొక్కి చెయ్యాలి. మిగిలిన సంఘాలను ముఖ్యంగా కాంగ్రెసు కమిటీలను ఈ సమావేశము జయ ప్రదంగా సాగించడానికి సాయపడేటట్లు చేయాలి.

6. సమావేశములో చర్చకు రావలసిన తీర్మానాలను తయారు చేయవలయును. ఇవి ప్రజలను అప్పుడు ఎదుర్కొంటూన్న సమస్య లను గూర్చి వానిని ఏవిధంగా పరిష్కరించా లసి వుంటుంది అనే ప్రశ్నలను గూర్చి ప్రధా నంగా వుండాలి.

7. పై కమిటీలనుండిగాని ఇతర జిల్లాల నుండిగాని, ఎట్టి సహాయము కావలసినదీ తెలియచేయాలి.

8. ఈ ఆందోళనము, సమావేశములను నవశక్తిలో ప్రధాన ఘటనలుగా ప్రదర్శించాలి.

ఈ విధంగా సమావేశములు ఏర్పాటు చేస్తూ ఎవరి స్థానములో వారు ఎవరికి వప్ప జెప్పిన ప్రజాసంఘము పని వారు చేసుకుంటూ వుంటే మన ఆందోళన, నిర్మాణ పద్ధతిలో నేడు అవసరమైన మార్పును తీసుకొని వచ్చిన వారమగుదుము. దీనివలననే ప్రజా పోరాటా లను ఆరంభించి నడపడానికి ప్రజాసామా న్యములో విస్తృతమైన పనిని సాగించడానికి అవకాశము ఏర్పడుతుంది.

ఇది కథ కాదు

లోకానికి తెలియని యోధుడు "లియూ"

షాంగే హాస్పిటల్‌లో డాక్టర్లు ఒకరి ముఖం ఇంకోరు చూసుకుని పెదవులు విరిచారు. "ఏమైనా సరే, ఆపరేషను చేయవలసిందే" అన్నాడు. పక్కమీద పడివున్న "లియూ" డాక్టర్ల కేసి చూస్తూను. "ఎందుకు లియూ, ఆపరేషను చేస్తే నీమృత్యువును మరింత దగ్గరకు తెచ్చిన వాళ్లం అవుతాం! పోనీలెస్తూ" అన్నారు డాక్టర్లు. డాక్టర్ల సలహా లియూకి నచ్చలేదు. ఆపరేషను తప్పదన్నాడు.

లియూ మొండి పట్టుదలకు లోలోన విసుగు కొంటూన్న డాక్టరు చేయి అప్రయత్నంగా క్లోరోఫారం సీసామీదికి పోయింది.

........లియూకి తెలివి వచ్చేసరికి రెండు కాళ్ళులేని మొండివాడుగా మారి పోయాడు, కుడిచేతి మూడువేళ్ళు, కాళ్లతో స్నేహం చేసు కుని లియూను విడచి లేచిపోయాయి,

కొంచెం స్వస్థత చేకూరడం తడవు, తనను హాస్పిటల్ నుంచి రిలీవ్ చేయమని ప్రతిరోజూ, లియూ, డాక్టర్లతో దెబ్బలాట. ఒక రోజున, లియూకి రొట్టె పాలు తెచ్చియిచ్చే నర్సు లియూను అడిగింది "ఏం, లియూ, నీవు ప్రతి రోజూ హాస్పిటల్ నుంచి పంపివేయమని డాక్ట రుతో పోరు పెడతావేం? ఇక్కడ నీకు సదు పాయంగా లేదూ?" అని. "అదికాదు. చూడు! మన ప్రభుత్వం జపాను ఫాసిస్టుల నెదుర్కో వలసిన సమయంలో నాలాంటి పనికిరాని వాళ్లని మేపడం కోసం డబ్బంతా ఖర్చుచేస్తే ఎలా చెప్పు?" అన్నాడు లియూ సమాధానంగా. నర్సు మరి మాట్లాడలేక పోయింది. వెచ్చని నిశ్వాసంతో లియూ నుదుటిమీద ఒక్క ముద్దు పెట్టుకుని. "రొస్టైతిను లియూ" అంది మెల్లిగా.

ఏ దెనిమిది వారాలు గడిచాయి. ఇప్పుడు లియూ షాంగే అంతర్జాతీయ సెటిల్‌మెంటులో ఒక రొట్టె లమ్ముకొనేవాడు. మామూలుగా అతనివద్ద రొట్టె కొనుక్కునే వారందరికి అత నిలో వుండే గొప్పదనం ఏం తెలుస్తుంది? సామాన్య దృష్టిలో లియూ, యుద్ధంలో కాళ్ళు పోగొట్టుకుని ప్రస్తుతం జీవనోపాధికోసం రొట్టె లమ్ముకుంటూన్న ఒక సైనికుడు. కాని అత నికి ముఖ్య స్నేహితులైన కొద్ది మందికి మా త్రమే తెలుసు అతడొక అద్భుతవ్యక్తి అని. ఔను! ప్రభుత్వం ఇస్తామన్న పెన్షను కూడా లియూ, దేశం కోసం నిరాకరించాడని అందరికీ ఎల్లా తెలుస్తుంది? లియూ అమ్మే రొట్టెలు చాలా రుచిగా మాత్రం వుండేవి. వారికి కావల సింది అంతే.

లియూ తాను అమ్మిన రొట్టెల బాపతు డబ్బులో ఏ విధంగానో కొంత మిగిల్చి అప్పు డప్పుడు చైనా రెడ్‌క్రాస్ సొసైటీకి పంపుతూ వుండేవాడు. తాను పంపేది స్వల్పమైనా అలా పంపడంలో అపరిమితానందం పొందుతూండే వాడు. అదేమిటో వికలాంగుడైనా అతడంటే ఆ సెటిల్‌మెంటులో వుండే విదేశీయులు కూడా ప్రేమించేవారు, అతని పెదవుల మీద చిరు నవ్వు ఎప్పుడూ తాండవిస్తూ వుండేది. వచ్చీ రాని ఇంగ్లీషులో, వేళ్ళులేని మొండిచెయ్యి పైకెత్తి, కనబడిన పరిచయస్థుడికల్లా, "గుడ్ మార్నింగ్" అంటూండేవాడు లియూ.

లియూ పూర్తిపేరు, లియూ-టాంగ్-లి. అతని కిప్పుడు నిండా 30 ఏళ్ళు కూడా ఎక్కువ లేవు. ఏనాడు జపాన్ సామ్రాజ్య తృష్ణతో చీనాను కబళించడానికి దూకిందో (1937 జూలై 7) ఆనాడే మన లియూ స్వాతంత్ర్య రక్షణ కోసం యౌవనవతియైన భార్యనూ, పసిపాపయైన కొడుకునూ, విడిచి సైన్యంలో చేరాడు.

జపాను సేనలు "చాపే"ను ముట్టడించాయి. 76 రోజులు ఘోర యుద్ధం సాగింది. ఆపో రాట ఫలితంగానే లియూ కాళ్ళులేని మొండి మానవుడు కావలసి వచ్చింది.

ఒకనాడు సాయంకాలం ఏడో, ఎనిమిదో, అవుతువది. నిశీధమనే కిరాతవనిత తన చీకటి కొంగుతో షాంగే పట్టణముపై ముసుగు బెట్టింది. ఎవరింటికి వారు తొందర తొందరగా పోతు న్నారు. సిగ్నల్ పోస్టుకి కొంత దూరంలో ఒక స్త్రీ కెవ్వుమని కేకవేసి మూర్ఛపోయింది. నలుగురూ చేరారు. ఏముంది! అంతవరకు సజీవంగావున్న లియూ మొండెం యిప్పుడు జీవంలేనిదై రోడ్డుమీద పడివుంది. అమెతో కబుర్లు చెబుతూ ఇంటికి పోతూన్న లియూను, లైట్లు లేని జపాన్ పోలీసు లారీ ఒకటి సిగ్నల్ పోస్టుమీది ఎర్రదీపాన్ని కూడా లెక్క చేయకుండా అమాంతంగా వచ్చి గుద్దింది. లియూ మరణించాడు—కాని లియూవంటి— లోకానికి తెలియని—దేశ భక్తులు చైనాలో ఎందరున్నారో?

రైతులోకం

జమీందార్లు దాడికి సన్నాహమౌతున్నారు!

దేశమంతటా రైతుల హాహాకారమే

ఆంధ్రదేశం

కాకపట్నంలో 144.

[illegible] ప॥ గో॥ జిల్లా నర్సాపురం [illegible] ఒక గ్రామం. వ్యవసాయానికి [illegible] లేకుండా వుండేది. ఆ గ్రామం [illegible] ఎక్కువగా చేపలు పట్టుకు జీవి[illegible]. వూళ్ళో జమీందారుగారికి కూడా [illegible] ఉన్నాయి. కొద్దికాలం క్రిందనే [illegible] రైతులందరిచేత తమ ప్రాంతా[illegible] సహాయం లేనందువల్ల వ్యవసా[illegible] అ[illegible]ంచిందని. ఒక పంటకాలువ [illegible] పనిసరనీ గవర్నమెంటుకు పిటీ[illegible] పెట్టించారు. ప్రభుత్వంవారు ఒక కాలువ [illegible] కాలువ పడినది మొదలు [illegible]నికి అనుకూలంగా వున్నాయి. [illegible] జమీందారుగారు ఆ భూములనన్నీ [illegible] రైతులను తొలగించి కొన్ని [illegible] కానికి కూడా పెట్టారు. తాత [illegible]నుంచి తమహక్కు భుక్తంలోవున్న [illegible] అమ్మడానికి మీకు హక్కులేదని రైతులు జమీందారుతో మొర పెట్టుకున్నారు. జమీందారు పెడచెవిని పెట్టారు. రైతులు [illegible]నుంచి తొలగమన్నారు. రాజు తలిస్తే [illegible]కొదవ ఏముంది? సబ్ మేజస్ట్రీటుగారు రైతులపై 144 సెక్షను ప్రయోగించారు. 107వ సెక్షను ప్రకారం 12 గురు రైతులపై కేసులు పెట్టారు. పోలీసువారిని గ్రామంలో వుంచి రైతుల్ని బెదరిస్తున్నారు. ఇదంతా రైతు[illegible] జమీందారు స్వంతం గావించుకో[illegible] అక్కడ జరుగుతూన్న రైతు [illegible].

[illegible]తే, కాంగ్రెసుప్రభుత్వం ఉన్నప్పుడు కూడా [illegible] (144, 107 సెక్షన్లు) [illegible] తప్పదా? దీనికితోడు తరతరాల [illegible] అనుభవిస్తూన్న భూమి హక్కును [illegible] పోగొట్టుకోవలసిందేనా?

అమలాపురం తాలూకాలో అలజడి

[illegible]॥ జిల్లా అమలాపురం తాలూకా [illegible] 60 గ్రామాలలో వ్యవసాయ కూలీలు సమ్మెకట్టారు. ఈసమ్మె మొదట్లో [illegible] గ్రామాలలో ప్రారంభమైంది. [illegible] కూలిచాలదనీ, కూలిక్రిందధాన్యం [illegible]తో కొలవడం మానివేయాలని వారికోరిక. మొదట్లో పోలీసువారు కలుగజేసు[illegible]కొని [illegible], లాభంలేకపోయింది. రాజీ ప్రయత్నాలు సాగాయి. జిల్లాకలెక్టరు; డిప్యూటీ [illegible] స్వయంగా వెళ్ళి. [illegible] కొలత మానివేసి, సీలు-కుం[illegible] లవాలనీ, స్త్రీ పురుష భేదంలేకుండా [illegible] ధాన్యం కూలి యిచ్చేటట్లు [illegible].

నెల్లూరు జిల్లా

అమలాపురం తాలూకాలో [illegible] నెల్లూరు జిల్లాలోకూడా: [illegible] కావవల్లి, [illegible] పోలూరు [illegible] గ్రామాల్లో వ్యవసాయ కూలీల సమ్మె జూన్ 11 వ తేదీనుండి జూన్ నెలాఖరు వరకు సాగింది. అక్కడకూడా కూలీలకోర్కెలు

1. కూలీలను కొట్టుట తిట్టుట మానాలి.
2. విశ్వకుంచాల కొలత అంతమొందాలి.
3. రోజుకు సీలుకుంచంతో 4 శేర్లు యివ్వాలనీ. జిల్లాలేబర్ ఆఫీసరుగారు, సమ్మెకమిటీ వారు సంప్రదించి కూలీలకోర్కెలు సఫలమయ్యేటట్లు రాజీకుదిర్చారు.

చిత్తూరు

చిత్తూరుజిల్లా పెదక్లచెప్పు అనే గ్రామంలో కూడా నెలలోజుల నుండి వ్యవసాయ కూలీల సమ్మె సాగుతూంది. కూలీ రక్షణయాత్రలు సాగుతున్నాయి.

సంయుక్తరాష్ట్రాలు

పన్నుల నిరాకరణ.

సంయుక్త రాష్ట్రాలలో రామపురం, జగమన్‌పురం, గోపాలపురం ఎస్టేట్లలోని రైతులు జమీందారుకు పన్నులివ్వటం నిరాకరిస్తున్నారు. ఈ ఎస్టేటు ఆదాయం సాలుకు 3 లక్షలు. పన్ను వసూలు చేయడంలో ఒక నియమం, పద్ధతి ఏమీ లేదట. అందుచేత ఈ బాధ పడలేక రైతులు పన్నులివ్వడం అసలే మానివేశారు. తమ రాష్ట్రంలో కాంగ్రెసువారు తెచ్చిన వ్యవసాయదారుల బిల్లు తమకు కూడా వర్తింప చేయాలని రైతుల కోరిక.

> ## సప్తమ ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభ
> ## సూరవరం
>
> పైమహాసభ జూలై 12, 13, వ తేదీలలో తూ. గో. జిల్లా తుని తాలూకా సూరవరం గ్రామంలో జరుగును. అఖిల భారతరైతుసంఘ ప్రధానకార్యదర్శి ఆచార్యరంగాగారు, మరి యితరరైతునాయకులు విచ్చేసి మహాసభలో ఉపన్యసించెదరు. నేడురైతులోకము నెదుర్కొనుచున్న జమీందారీ, యినాందారీ, పన్నులభారము, లంచగొండితనము, అటవీయిబ్బందులు, ఋణభారము మొదలగు ముఖ్య సమస్యల గూర్చి చర్చింపబడును. కాన రైతులెల్లరు విచ్చేసి, మహాసభ జయప్రదముగా సాగింపజేయ కోరుచున్నాను.
>
> తుని, 6—7—38
>
> ఇట్లు.
> ఇనుగంటి నారాయణరావు.
> ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

తిరునల్వేలి

ఇవి గొంతెమ్మ కోరికలా?

మన ప్రధాన మంత్రి రాజగోపాలాచారిగారు తిరునల్వేలి వెళ్ళినప్పుడు రైతులు వారికొక మెమోరాండం సమర్పించు కొన్నారు. వారు దానిలో కోరిన ముఖ్యవిషయాలివి. (1) ప్రస్తుతం వ్యవసాయదారుడికి దామాషాయిని రోజుకు 1 అణా కంటె ఎక్కువ ఆదాయం లేదు. కావున దానిని కనీసము 4 అణాలకైనా పెంచే ఆర్థిక విధానం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని (2) సింగంపట్టి జమీన్ అడవులకు జమీందారుగారు నీరు పెట్టుకుంటున్నందువల్ల క్రిందికి వ్యవసాయ భూములకు నదిలోని నీరు సరిగా రావడంలేదనీ, అందుచే వ్యవసాయం పాడైపోతోందని, ప్రైవేటు అడవులు గవర్నమెంటు కంట్రోలులో వుండేలాగ లెజిస్లేషన్ తెచ్చి రైతులకు రక్షణ నివ్వవలయుననీ, (3) చెట్ల మీద పన్ను వసూలు చేయకూడదనీ,

దీనికి రాజాజీగారు ఒక వింత సమాధానం యిచ్చారు.

రైతులు కోరే కోర్కెలు, అంతా తమకే [illegible] గొంతెమ్మ కోరికలట. జమీందారు [illegible] సత్రమనేనట.

జమీందార్ల బెదరింపు.

సంయుక్త రాష్ట్రాలలో రైతు ఉద్యమం, కాంగ్రెసు పలుకుబడి ఎక్కువ అవుతుండడం చేత, జమీందార్లంతా కలసి, ఒక లక్షమంది వాలంటీరు దళాన్ని లేవదీసి, రైతు ఉద్యమం వృద్ధిపొందకుండా చేస్తామని, కాంగ్రెసు మంత్రులు తెచ్చే టెనెన్సీ బిల్లు భగ్నంగావిస్తామని బెదరిస్తున్నారు. కాంగ్రెసూ రైతులు ఒకరికొకరు అండగా నిలబడినంత కాలమూ యీ తాటాకు చప్పుళ్ళకి ఎవరూ బెదర నవసరం లేదు.

సరియైన పద్ధతి

సంయుక్తరాష్ట్ర శాసనసభలో ఒక టెనెన్సీ (భూమి స్వాధీన హక్కు) బిల్లు నొకదానిని తేబోతున్నారు. ఆబిల్లులో రైతులకు కావలసిన మార్పులను, సెలెక్టుకమిటీకి తెలియజేయడం కోసం, ప్రతి జిల్లా కాంగ్రెసు సంఘం, తమ ప్రాంతాలలోని రైతుల నందరిని సమావేశపరచి చిత్తుబిల్లును వారితో చర్చించి వారు సూచించు మార్పులను తెలుసుకోవలసిందని రాష్ట్రసంఘం జిల్లా కాం॥ సంఘాలకు తెలియపర్చింది. ఆ ప్రకారం రైతు సమావేశాలు జరుగుతున్నాయి. రైతు సమస్యలపై శాసనసభలో ప్రవేశపెట్టే ముందు ప్రజాప్రతినిధులైన కాంగ్రెసు మంత్రులు అవలంబించవలసిన పద్ధతిఇది. అప్పుడే కాంగ్రెసు సంస్థ, దేశంలోని ప్రజాపోరాటాలకు ఒక నిర్మాణ రూపంయిచ్చి, ఆ పోరాటాన్ని మంత్రుల కార్యక్రమంతో జతపర్చ గలిగిన దౌతుంది. కాని అన్ని రాష్ట్రాలలోనూ ఇదే విధంగా జరిగితే మన స్వాతంత్ర్య పోరాటం ఎంత ముందుకు పోగలుగుతుందో కదా!

బొంబాయి

బొంబాయి శాసనసభలోకూడ, కౌలుదార్ల భూమిఆక్రమణ, మగతానిర్ణయాన్ని గురించి రైతుల అప్పులనుగురించి రెండు బిల్లులు ప్రవేశపెట్టబోతూన్నారు. అందులోని ముఖ్య విషయాలు 1. భూస్వామికి కౌలుదారు యిచ్చే మగతానుబట్టి భూస్వాధీనపు కాలపరిమితి వుంటుంది. 2. ఈమగతా నిర్ణయం భూస్వామికి రయితుకి మధ్య పరిష్కారం కాకపోతే ప్రభుత్వంచే ప్రత్యేకంగా ఏర్పాటుపబడిన అధికారి నిర్ణయానికి ఇరుపక్షాలవారు కట్టుబడి వుండాలి. ఇక అప్పులనుగురించి, 1. ఏబాకీ కూడ 10,000 రూపాయలకు మించకూడదు 2. ప్రభుత్వం నిశ్చయించిన తేదీనాటికి అయిన అప్పులలో నూటికి 40 వంతు తగ్గింపబడుతుంది. మిగతా బాకీ వాయిదాలమీద తీర్చే ఏర్పాటు చేయబడుతుంది. 3. వడ్డీ నూటికి 6-4-0 కు మించకూడదు.

ఈరెండుచట్టాలను గురించి చర్చించడానికి మొన్నపూనాలో బొంబాయి మంత్రుల యొక్క, ప్రత్యేకముగా ఆహ్వానింపబడిన కొంతమంది రాష్ట్రకాంగ్రెసు సభ్యులయొక్క సమావేశం జరిగింది. ఆమీటింగులోని చర్చలన్నీ రహస్యములు. పైకితెలియపరచకూడదట. ఒకరాష్ట్రమంతటిలోని రైతులగూర్చిన బిల్లును చర్చించడంలో రహస్యమేమిటో

పంజాబ్

పంజాబ్‌లో తాకట్టు భూములు తిరిగి యజమానులకు ఇప్పించే బిల్లు ఒకటి శాసనసభలో ప్రవేశపెడతారట. దీనికి ఒక సెలక్టు కమిటీని కూడా నియమించారు. విచారణ జరుగుతూంది.

హైదరాబాదు

హైదరాబాదు సంస్థానంలో దివానీకి చెందిన జిల్లాలలో లాండు రిగ్యులేషను నొకదానికి ఆ ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. ఆ రిగ్యులేషను ప్రకారం సాలుకి రు 500 లు. నీటి తీరువ చెల్లించేవారికి మాత్రమే రక్షణవుంటుంది మిగతా వారికది వర్తించదు. ఈ రక్షణ పొందే వర్గం తమ భూములను, ఇది వర్తించని చిన్న రైతుకు ఎక్కువ కాలంపాటు కౌలుకు ఇవ్వకూడదు. ఇవిగాక కోర్టులకు సంబంధించిన, వడ్డీకి, తాకట్టులకు సంబంధించిన మరికొన్ని సదుపాయాలు కూడా వీరికి కలుగజేస్తుంది ఆ రిగ్యులేషను.

సంస్థానాధీశులను కూడ గట్టుకుని, ఫెడరేషను స్వీకరిస్తే దేశానికి ఏదో ఒలుకుతుందనుకునేవారు మన కాంగ్రెసులో కొందరు లేకపోలేదు. సంస్థాన ప్రభుత్వాలు చేసే యిటువంటి రిగ్యులేషన్లు గమనించియైనా తమ పొరపాటును గుర్తిస్తే ధన్యులం.



సన్-యట్-సేన్
చైనా స్వాతంత్ర్యోద్యమ నాయకుడు

తమకు తలపెట్టిన ద్రోహమును మరచి జపాను నెదుర్కొంటానికి జాతీయ ప్రభుత్వంతో చేతులు గలపిన

చైనా కమ్యూనిస్టుల మహత్తర చరిత్ర

శ్రీ తుమ్మల వెంకటరామయ్య

రేపటికి ఒక్క సంవత్సరం అవుతుంది చైనా జపాను యుద్ధం ప్రారంభమయి. అయినా ఇంతవరకు జపాను యుద్ధం ప్రకటించనట్లే లెక్క. యుద్ధం ప్రకటించకుండా జరిగిన ఈ యుద్ధం ప్రపంచ సంగ్రామంలో ఒక భాగం. ప్రపంచ సంగ్రామం ఎప్పుడో వస్తుంది — తిథులు నక్షత్రాలు చూసుకొని మరీ బయలుదేరుతుంది — అని అనుకోవడం చాల పొరబాటు. ప్రపంచ సంగ్రామం ఇదివరకే ప్రారంభమయింది. సన్నాహాలు జరుగుచూనే ఉన్నాయి. ప్రతిదేశంలోనూ ఈ మహాసంగ్రామాన్ని ఆపడానికి, రూపుమాపడానికీ - తీవ్రమైన పోరాటాలు సాగుతూనే ఉన్నాయి.

అబిసీనియా, స్పెయిన్, చైనా యుద్ధాలు; ఫ్రాంసు రష్యాలలో కుట్రలు; ఆస్ట్రియా ఆక్రమణ; పాలస్టయిన్, వజీర్ స్థాన్‌లలో క్రూర కృత్యాలు; ఏమి తెల్పుచున్నాయి? యుద్ధం ప్రారంభమయింది! శాంతికి భంగం చేకూరింది!! - అని. క్రమక్రమంగా వృద్ధి అవుతున్న మహాసంగ్రామాన్ని ఆపడానికీ — యుద్ధానికు తహతహలాడే ఫేసిస్టులకూ, సామ్రాజ్య వాదులకూ వ్యతిరేకంగా శాంతి నెలకొల్పడానికీ - కొందరు ప్రయత్నిస్తున్నారు. వారు ప్రజా స్వామ్య ప్రియులూ, ఫాసిస్టు వ్యతిరేకులూ, సామ్రాజ్య వాద ప్రతికూలురూ, సోషలిస్టులు, కమ్యూనిస్టులు.

స్పెయిన్‌లో రెండేళ్ళవరకు స్వాతంత్ర్యం నిలబడిందంటే, జపాను ఈనాటి వరకూ చైనాను మ్రింగలేక పోయిందంటే కారణం వీరే.

ప్రపంచ శాంతికాముల ఈ ఉద్యమంలో రష్యా భాగమేమిటి? ముఖ్యంగా చైనా యుద్ధ చరిత్రలో రష్యా పాత్రఏమిటి? కమ్యూనిస్టుల వైఖరి ఏమిటి? ఈ విషయాలనే ఈ వ్యాసంలో చర్చించుదాం.

చైనాలో కమ్యూనిస్టు పార్టీ 1921 లో ఏర్పడింది. 1922 లో అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీకి అనుబంధించారు. చైనాకు ప్రాణ సమానుడయిన డాక్టర్ సన్‌యట్ సేనుకు కమ్యూనిస్టులన్నా, కమ్యూనిస్టు పార్టీఅన్నా అభిమానమే. అందుచే 1923 లో వారితో ఒక సంధి చేసికొని 1924 లో ఒక విప్లవాన్ని లేవదీశాడు. కాని అది జయప్రదం గాకముందే 1925 లో అస్తమించాడు. మరణించే ముందు రష్యాకు ఒక ఉత్తరం వ్రాస్తూ రష్యా విప్లవం లాంటిది తమ దేశానికి ఎన్నడు కల్గుతుందా అని వాపోయాడు.

1925—27 సంవత్సరాల మధ్య కమ్యూనిస్టులు తీవ్రంగా పని చేశారు. జాతీయ పక్షమగు కొమిన్ టాంగ్‌తో కలిసి పనిచేశారు. కాని 1927 లో చీలికలు వచ్చాయి. జులైలో కమ్యూనిస్టులతో విడిపోవడానికి కొమిన్‌టాంగ్ పక్షం నిశ్చయించుకొంది. కాని కమ్యూనిస్టులు విప్లవం లేవదీశారు. కమ్యూనిస్టుపార్టీని విరోధించి 5 రోజుల్లో ఆ విప్లవాన్ని జాతీయ పక్షంవారు అణచారు. ఆనాడు కమ్యూనిస్టులపై గావించిన



సోవియట్ చైనా అధ్యక్షుడు మా-సి-యంగ్ భార్యతో

చిత్రవధలు చరిత్రలో మరచిపోరానివి. ఇలాంటి విప్లవమే డిశంబరులో మరొకటి గావించి కమ్యూనిస్టులు విఫల ప్రయత్నులయ్యారు.

1927—31 సంవత్సరాల మధ్య కమ్యూనిస్టులు ఎన్నో బాధల పడ్డారు. ఫ్యూకిన్-కియాంగ్సీ రాష్ట్రాలలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పరచుకొన్నారు.

వీరిని ఏవిధంగానైనా నాశనం చేద్దామని జంగ్-కే-షెక్ 5 సార్లు దాడివెడలాడు. 1935 లో 5 లక్షల జనంతో తరమ ప్రారంభించాడు.

కమ్యూనిస్టు నాయకులూ — వారి "రెడ్ ఆర్మీ" 6000 మైళ్ళ ప్రయాణం సాగించింది. ఒకప్రక్క శత్రువులతోను, ఇంకొక ప్రక్క తమకు క్రొత్తవారయినే దొంగలతోను, మరొక ప్రక్క ప్రకృతితోను పోరాడారు. క్వీచే, యూనాన్, జచ్‌వాన్, కాన్సూల గుండా "ఉత్తర షెన్సీ"కి యాత్రసాగించారు. 90 వేల "రెడ్ ఆర్మీ" సైనికులిందు పాల్గొన్నారు. ఇది ఒక సంవత్సరం పట్టింది. ప్రతిరోజూ ప్రభుత్వంతో యుద్ధం చేయాలని వస్తూ ఉండేది. కాని ఇంతమందిలోనూ "షెన్సీ" కి చేరినవారు 20 వేలు మాత్రమే!

ఈ అకుంఠిత త్యాగము, ఓర్పు, సాహసం వల్ల కమ్యూనిస్టులు తమ స్థానం నిల్పుకో గలిగారు.

1931లో జపాను మంచూకోను కబళించిన నాటినుండి, జాతీయ ప్రభుత్వం ఎంత ద్రోహం చేస్తున్నా కమ్యూనిస్టులు జపానుసామ్రాజ్యవ్యతిరేక ప్రచారం సాగించుతూ వచ్చారు. 1932 షాంఘే యుద్ధంలోను, 1933లో కమ్యూనిస్టుల ప్రకటన ద్వారాను-కమ్యూనిస్టులు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సంయుక్త ప్రతిఘటనకై చేతులు జాచారు. 1935లో అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ కూడ ఈ నూతన కార్యక్రమానికి అంటే సంయుక్త ప్రతిఘటనకు ప్రోత్సాహమిచ్చింది. కాని జాతీయ ప్రభుత్వం జపానుకు లొంగుతూ, కమ్యూనిస్టులను అణచ సాగింది. కాని 1936లో ఒక మార్పు వచ్చింది.

జంగ్-కై-షెక్ 6వ సారి కమ్యూనిస్టులపై దండయాత్ర సాగించాడు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం మాటిమాటికీ జపాను ఆక్రమణకు లొంగుతూ వచ్చింది.

కమ్యూనిస్టులతో పోరాటానికి పంపిన "యంగ్‌మార్షల్ చాంగ్" సైన్యాలు యునైటెడ్ ఫ్రంటు ఉద్యమం (జపానుకు వ్యతిరేకంగా కలసి పోరాటం)తో ఏకీభవించారు. ఇదేగాక 1936లో కూడ "సియాన్" తిరుగుబాటు జరిగింది. జంగ్-కై-షేక్‌ను ఎత్తుకపోవడం కూడ సంభవించింది.

జంగ్-కే-షెక్ విడిచిపెట్టినపుడు యునైటెడ్ ఫ్రంటు (సంయుక్త ప్రతిఘటన) ఉద్యమం ఒక షరతు. కాని జంగ్-కే-షెక్ దానిని ఉల్లంఘించాడు.

కాని కమ్యూనిస్టులు వదలిపెట్టలేదు. 1937 ఫిబ్రవరిలో జరిగిన కొమింటాంగ్ పార్టీకి కమ్యూనిస్టులు ఒక సందేశం పంపారు. ఆ సందేశంలో, ఈ షరతులను కోరారు.

(1) ఇరుపక్షాలు జపానును ప్రతిఘటించడం.

(2) రాజకీయ ఖైదీల విడచి, వాక్స్వాతంత్ర్యం వృద్ధి చేయడం.

(3) అన్ని పార్టీలవారు కలసి చేసిన సభలో తగిన నాయకులను ఎన్నుకొనడం.

(4) ప్రజా సామాన్యాన్ని బాగు పరచడం.

దీనికి జవాబుగా కొమిన్‌టాంగ్, కమ్యూనిస్టులను, రెడ్ ఆర్మీని రద్దు పరచి, సంయుక్త నాయకత్వం క్రింద సైన్యాలను నడపాలనీ, సోవియట్ ప్రభుత్వాన్ని రద్దు పరచి, కమ్యూనిస్టు, వర్గ కలహ ప్రచారాలను మానాలనీ, కోరింది.

సంధి కుదురలేదు. ఇంతలోనే జపాను దుండగాలు హెచ్చినయి. జులై 7వ తేదీన ఒక చిన్ని ఘటనతో యుద్ధం ప్రారంభమయింది. దీర్ఘంగ చర్చించిన పిదప, దేశక్షేమాన్ని, ఫేసిస్టు భయాన్ని గుర్తించి, ఎన్నో షరతులకు లోబడి సెప్టెంబరు 22 వ తేదీన సోవియట్ చైనాను రద్దు చేసికొంది. రెడ్ ఆర్మీని జాతీయ సైన్యంతో కలిపింది. ఆనాటి నుండి నేటివరకూ ఎట్టి చీలికలు లేకుండా కమ్యూనిస్టులు జాతీయ సైన్యంతో కలసి పోరాడుతున్నారు.

ఈ ఐక్యతకు ముందుకువచ్చినది కమ్యూనిస్టు నాయకులగు మాచే, మాసి-యాంగ్, చౌ-ఎన్-లై మొదలగువారు. తమ ఆయుధ సంపత్తినే గాక, బాగా గొరిల్లా యుద్ధాలలో తయారయిన 100,000 మంది సైనికులను జంగ్-కే-షెక్‌కు అప్పగించారు. ఈ సంవత్సరమందు జరిగిన యుద్ధపు టెత్తులు జూస్తే, కమ్యూనిస్టుల యెత్తులే ఎక్కువ ఫలించినట్లు అందరికీ తెలుస్తుంది.

ఈ యుద్ధంలో రష్యా వైఖరి ఏమిటి? రష్యా, చైనాతో 1932 లోనే "నాన్ ఎగ్రెషన్" ప్యాక్టు ఒకటి చేసుకొంది. రష్యాకు ఎప్పుడూ, చైనా అంటే సానుభూతే. జపాను సామ్రాజ్యంతో పోరాడటం ఒకటి, చైనా కమ్యూనిస్టులు ఉండడం ఒకటి, రష్యా సానుభూతిగా ఉండటానికి ముఖ్యకారణాలు. చైనాతో చీలికను ఉండటం వల్ల జపాను సామ్రాజ్య విస్తీర్ణతకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. జపాను సామ్రాజ్యం వృద్ధికావడం అంటే రష్యాకూ అపాయకరమే గదా!

చైనాకు - రష్యాకు రాకపోకల సౌకర్యాలు ఎక్కువలేవు గనుక సహాయం [illegible] ఇదివరకు ఊహించారు. కాని [illegible] రోడ్లు, క్రొత్త నిర్మాణాలు [illegible] జపాను అధికారుల మొరకూ[illegible] సహాయం గావించుతున్నదనే.

ఇలా రష్యా, చైనాలో[illegible] ఫేసిస్టుల నెదుర్కొనడానికి [illegible]త్వం మరచిపోయారు. [illegible] గావించారు. శత్రువుల [illegible] ఈ జాతీయైక్య సంఘటన [illegible] ప్రపంచానికి ఆదర్శప్రాయం [illegible]

స్పెయిన్‌ను నట్టేట ముంచుతున్న బ్రిటన్

జపాను ఆశలు ఫలించుట లేదు

స్పెయిన్, చైనా, యుద్ధ దృశ్యములు

రష్యా — జపాను యుద్ధమా?

విపరీతమైన వరదల వలన యుద్ధపుతీవ్రత [illegible] తగ్గినది. యాంగెట్సీనది కూడ పొంగడంవల్ల [illegible]పోవడను. లింఘే రైల్వేలీరాన యుద్ధ తీవ్రత [illegible]. కాని జపాను తన బాంబులను విసరడం [illegible].

స్వాటో నగరంపై జపాను విమానాలు తిరిగి బాంబులు విసిరాయి. స్వాటో కాంటనుకు దగ్గరగా [illegible] పక్తకరేవు పట్టణం. కాని జపాను తన ఆశ [illegible] పూర్తిచేసుకోలేక పోతున్నది. జపాను విమా[illegible] తగినంత బలంగాలేవనీ. ప్రతిసారీ కనీసం 5 [illegible]నాలయినా రోజుకు చైనావారు కూల్చుతున్నారని [illegible]నుండి ఏమ్సు బ్రిటిష్ నావికుడొకడు తెల్పాడు.

ఇక నౌకలగుండా జపాను సైన్యాల దింపాలని అనేక ప్రయత్నాల జరుపుతున్నారు. "మాటాంగా" [illegible] మూడు కోటలను జపాను పట్టుకొని చైనా వారిపై ఒత్తిడిచేసింది జపాను. కాని షాంఘై—వుహూ రాష్ట్రాల మధ్య యాంగెట్సీనదీ తీరాన గొరిల్లా యుద్ధాలతో తీవ్రమైన బాధ కల్పించుతున్నారు చైనావారు. [illegible]కు తాళలేక జపాను సైనికోద్యోగులు, సైనికు[illegible], నదిలోపడో, చెట్లకు వ్రేలాడతీసికొనో ఆత్మహత్యలు గావించుకొంటున్నారు.

హైమన్‌వద్ద ఏదో వంకతో దిగదలచిన జపాను నావికులను చైనావారు తరిమారు.

పాపం: జపాను ఎంత ప్రయత్నించినా ఫలించడంలేదు. ఒక సంవత్సర యుద్ధం సాగింది. జపాను-జర్మనీ-ఇటలీల ఒడంబడిక ఉన్నా ఆదేశాలు తమ [illegible]కి సహాయమేమీ చేయడంలేదు. త్వరలో [illegible] అవుతుందనుకొన్న యుద్ధం పూర్తిగాక [illegible] ఆర్థిక బాధ హెచ్చింది. ఇండియా చుట్టూ [illegible] కావాలంటూ తిరుగుచున్నది.

[illegible]లో ఎంత నమ్మదగినది ఉన్నదోగాని, జపాను [illegible]నుండి పారిపోయివచ్చిన ఒక విద్రోహి రష్యా [illegible]నుపై యుద్ధం ప్రకటించుతుందని తెలి[illegible] స్టాలిన్‌ను హత్యచేయ దలచాడు. తీరా [illegible]యట పడేటప్పటికి పారిపోయివచ్చాడు. [illegible]ఖరి చూచినా, రష్యా కుట్రలు అన్నీ [illegible] అని అనుమానించ వలసిన అవసరం ఎందు[illegible]తుందో తెలియదు.

[illegible]గా రష్యా ఒకప్రక్క శాంతి ప్రయత్నాలు [illegible], జపానుపై దండెత్తుతుందంటే అర్థంలేదు. [illegible] చైనాకు చేసే సహాయంవల్ల, జపాను [illegible]న్నపుడు, చైనాలోని కమ్యూనిష్టులు, [illegible]వారు సమయం లభిస్తే, తమ పూర్వ[illegible]చూకో మొదలయిన వాటిని - తిరిగి [illegible]. దానినే రష్యా జపాను యుద్ధమని ఇత[illegible]. ఇంతేగాక ఓడిపోయే పరిస్థితులలో [illegible]కూడ రెచ్చగొట్టి, ప్రపంచ సంగ్రామా[illegible]నమైన లాభంగల్గక పోతుందా అని [illegible]. కాని ఇప్పటికే బలహీనంగా ఉన్న జపాను అలాచేయదు. తెలివి తక్కువగా చేసిందా అదే జపాను - రష్యా యుద్ధంగా మారవచ్చు. కాని దానితోనే జపాను పతనమూ - చైనా స్వాతంత్ర్యమూ కూడ తప్పదు:

పిరికిపంద ఛాంబర్లేను.

స్పెయిన్‌లో విద్రోహులు బాంబులు వేయుట సాగుతూనే ఉంది. అలికాంటి నగరంపై బాంబుల వేశారు. 10 మంది మరణించారు. 20 మంది గాయపడ్డారు. బార్సిలోనా చుట్టుపట్ల కూడా బాంబులవల్ల 34 మంది గాయపడ్డారు. 9 మంది చనిపోయారు. ఇంకో సారి బాంబు ప్రయోగాల వలన, బార్సిలోనా వద్ద 40 మంది చనిపోయారు. సిగోర్బి అనేచోట గూడ 16 గురు మరణించారు.

ఇన్ని బాంబుల ప్రయోగించి, ఇంతమందిని హతమార్చి, విద్రోహులు బాపుకొన్నదేమిటి? రెండు గ్రామాల మాత్రం జయించగల్గారు.

ఇలా స్పెయిన్ రిపబ్లిక్ ప్రభుత్వం తమ దేశాన్ని రక్షించుకొంటున్న కొద్దీ ఇతర దేశాలకు కంగారు ఎత్తుతున్నది. ముఖ్యంగా బ్రిటనుకు. ఆంగ్లో - ఇటాలియన్ సంధికి రిపబ్లికన్ ప్రభుత్వం అడ్డు వస్తున్నది. ఎపుడు ఫ్రాంకో జయించుతాడా అని ఛాంబర్లేన్ కని పెట్టుక కూర్చున్నాడు.

అందుచేతనే బ్రిటిష్ నావలపై బాంబులను వేసినా అది ఫ్రాంకో తప్పుగాదని సమర్థించాడు. బ్రిటిష్ నౌకలే అపాయకర ప్రదేశాలలోకి పోయిన వన్నాడు. ఇంకా తీవ్రచర్యలు తీసికొన్నచో విపరీత పరిస్థితులు వచ్చునని ఇతడు భయపడుచున్నాడు. నిజముగా ఇతగాడికి యుద్ధమందు ప్రేమ లేకపోయినచో అహింసావాది యగుచో, ఆయుధాల పెంపకానికి తహతహ లెందుకు? చౌకగానున్నదని, నాగరీక పద్ధతులతో గావించుచున్నామని, ఫ్రాంటియర్‌లో బాంబుల ప్రయోగమెందుకు? వాస్తవము ఛాంబర్లేన్ ఫాసిస్టులకు లొంగుటేకాని మరోరహస్యం దీనిలో ఏమీలేదు.

బ్రిటిష్ నౌకలపై బాంబులవేయుట గురించి ఫ్రాంకో ఒక ప్రకటన గావించాడు. ఇకముందు బ్రిటిష్ వారిని విడిచివేస్తామన్నట్లుగా ఉంది ఆప్రకటన. ఇంతేగాదు. ఆంగ్లో-ఇటాలియన్ విదేశమంత్రుల సంభాషణ వల్లకూడ, ఇటలీ, ఫ్రాంకో బ్రిటిష్ నౌకలపై బాంబుల పడవేయకుండా ఉండేటట్లు చూస్తానని తెల్పింది. దీని వల్ల తేలిందేమిటి? బాంబుల వేయడంమానరు. కాని రిపబ్లిక్ నౌకాస్థలాలలో మామూలుగా బాంబుల నుపయోగించి ఇతర నౌకలను ముంచుతారు. కాని బ్రిటిష్‌వారిని ముంచరు. ఎందుకో యీ పక్షపాతం?

బహిరంగంగా తమకు సహాయంచేస్తూ బ్రిటిష్ ప్రజలకూ, స్పెయిన్ ప్రభుత్వానికీ, పరిశీలనంవల్ల — కావాలనీ—ద్రోహం గావించుచున్న ఛాంబర్లేనుకు ఆమాత్రం కృతజ్ఞత చూపాలసిన అవసరం ఫేసిస్టులకు లేదూ?

తటస్థంగా ఒకరేవును నిర్మించడానికీ, బాంబు ప్రయోగాల న్యాయాన్యాయ విచక్షణను గురించి విచారించడానికీ ఒక అంతర్జాతీయ కమీషన్‌ను నియమించడానికి ప్రయత్నాలు జరుగుచున్నాయి. ఈ అంతర్జాతీయ కమీషన్‌లో పాల్గొనడానికీ హాలెండ్ ఒకసారి కోరింది. స్పెయిన్‌లో ఇరుపక్షాలవారు తమని ఆహ్వానించాలట ఈపనికి!

కాని ఈ కమిషన్ ఏమైన పనిచేయగలదా? చేసినా రిపబ్లికన్ ప్రభుత్వం చేరువకు పోయే నౌకలను బాంబులను వేయడం న్యాయంగాదని నిర్ణయిస్తుందా? అయినా ఈ కమిషనలు, విచారణలు కాలహరణమూ, ప్రపంచానికి నాటకమూ తప్ప మరేమీలేదు. బ్రిటన్‌కు ధైర్యమే ఉంటే, రిపబ్లికన్ ప్రభుత్వపు ఏ నౌకమీద కూడ బాంబుల వేయడం అధర్మం అని ఎందుకు చెప్పరాదు?

బ్రిటన్ తన పబ్బమేదో తాను గడుపుకొంటున్నది. కాని ఇలా బ్రిటిష్‌నావలపై బాంబుల వేయుటను మాన్పించుట ద్వారా, ఇటలీ మంచియెత్తే ఎత్తినది.


బ్రిటిషు వారివిగాక, స్పెయిన్‌కుపోయేవి సాధారణంగా ఫ్రెంచి నౌకలు. చాటుగా మాటుగా సహాయం వచ్చినా, ఫ్రెంచివారినుండి. ఇలా బ్రిటనును విడదీస్తే ఇక ఫ్రెంచి నౌకలపై బాంబుల గురిపించినా, బ్రిటన్ మాట్లాడదు. స్పెయిన్ ప్రభుత్వానికి సహాయమేమీరాదు. ఇదివరకే ఫ్రెంచి సరిహద్దులలోగుండ వెళ్లెడి సహాయాన్ని ఆపడానికి బ్రిటన్ ఒత్తిడిగావించి కొంతవరకు ఆపగల్గింది. ఒక్క నైతిక బలంతప్ప మరే సహాయం లేకుండా పోరాడుతున్న స్పెయిన్‌కు, ఫ్రాంసునుకూడా విడదీస్తే ఫాసిస్టులకు చాల లాభం. అందుకనే బ్రిటన్ ఫ్రాంసును విడదీయాలని ఇటలీ. ఫ్రాంసునుగూడా తన తోపాటు ఫాసిస్టులకు సలాము కొట్టవలెనని బ్రిటనూ. తలచుతున్నది. కాని ఫ్రాన్సు ఇంకా ఆద్రోహానికి ఒడిగట్టలేదు.

ఇక నాన్ ఇంటర్వెన్షన్ కమిటీలో కొన్నిసూచనలు వచ్చినయి. రష్యా, విదేశ వాలంటీర్లను వెనక్కు పంపునపుడు అయ్యే ఖర్చులలో, ప్రతిదేశం 5వ వంతు పెట్టుకోవాలన్నది. ఈ సూచన కంగీకరించారు చాలా మంది. ఈ "విత్‌డ్రాయల్" (వలంటీర్లను తమ దేశాలకు పంపడం) వల్ల లాభమేమైన ఉన్నదా అని ఆలోచించాలి. ఇపుడొక 10 వేల మందిని పంపినా, ఇంకా 70 వేలమంది ఇటాలియనులు ఉంటారు స్పెయిన్‌లో. ఇంతేగాదు, ముఖ్యమైన వాళ్లు, అంటే యుద్ధాలను నడిపేవాళ్ళు, యంత్ర సాధనాలను, విమానాలను నడుపువారంతా అక్కడే ఉంటారు. పోతే మామూలు సైనికులు వెనక్కిపోతారు. దీనివల్ల ఇటలీ జర్మనీలు తమ విమానాలను పంపవద్దని కాని, యుద్ధసామగ్రిని, పంపవద్దని కాని లేదుగదా? అంచేత 'విత్‌డ్రాయల్' వల్ల కూడ స్పెయిన్‌కు లాభమేమీ గల్గించడం లేదు.

నాన్ ఇంటర్వెన్షన్ అనండి - ఇంటర్నేషనల్ కమిషన్ అనండి - తటస్థపు రేవు - అననీయండి - ఏదైనా అంతా నాటకం. బ్రిటన్ తాముచేసే ద్రోహాన్ని మరుగు [illegible]నికి ఆడుతున్న నాటకం....

నేటి ప్రపంచం

ప్రపంచ శాంతికి బ్రిటనే అడ్డు వస్తున్నది



విదేశాలలో నెహ్రూ పర్యటనము

ప్రతిచోటా స్వాతంత్ర్య సందేశము—ప్రతిచోటా అఖండ సన్మానము.

"ఇండియాయొక్క నిజమైన సమస్య"

లండన్‌లో, కింగ్స్వే హాలులో జవహర్‌లాల్ పండితునికి అనేకమంది బ్రిటీషు సోషలిస్టులు, కార్మిక సంఘప్రతినిధులు లేబర్ పార్టీసభ్యులు ఘనమైన స్వాగతం యిచ్చారు. కొన్నివేలమంది ప్రజలు సభకు హాజరయ్యారు. సభలో జవహర్‌లాల్ ఉపన్యసిస్తూ, ఈ విధంగా గంభీరమైన వాక్యాలలో భారత దేశసమస్యను గురించి వివరించారు.

"భారతీయ కార్మికులు, కర్షకులు నేడు అతిపేదరికంలో ఉన్నారు. ఇదే భారతదేశం యొక్క నిజమైన సమస్య. భారతదేశపు కార్మికుల, కర్షకుల సమస్య కొద్దిమంది లాయర్ల సమస్యకాదు. అంటే, ఇండియా చట్టంకాదు. రాజ్యాంగనిర్మాణ పద్ధతులసలే కాదు. బ్రిటీషు సామ్రాజ్యవాదంగాని, మరొక సామ్రాజ్యవాదంగాని ఇండియాలో ఉండగా ఈ సమస్య పరిష్కరింపబడజాలదు. కనుకనే. ఆపరిపాలన పోవాలి. కాంగ్రెసుసంస్థ రైతుల ఆకలిమంటలనుండి ఉత్సాహాన్ని, బలాన్ని సంపాదించుకొని, యీసమస్యను సోషలిజం ద్వారా పరిష్కరించాలి."

"యుద్ధంవస్తే స్వాతంత్ర్యంకోసం వినియోగించు కుంటాం"

ప్యారిస్ నగరంలో జవహరలాల్ పండితుని సన్మానించుటకు అంతర్జాతీయ శాంతి సమితివారి యాజమాన్యాన్ని పెద్దబహిరంగ సభజరిగింది. సభలో యీవిధంగా ఉపన్యసించాడు.

"భారత కాంగ్రెసు గత కొద్ది సంవత్సరాలలో బ్రహ్మాండమైన ఒక ప్రజా సంస్థగా అయింది. ఆ సంస్థయే స్వాతంత్ర్య పోరాటం నడుపుతోంది. భారతీయులింకా స్వాతంత్రాన్ని పొందలేదనుమాట నిజమే కావచ్చు. కాని వారు తమ ఆదర్శానికి చాల దగ్గరగా వచ్చారు. అంతర్జాతీయ వ్యవహారములలో భారతదేశం యొక్క ప్రాధాన్యత క్రమక్రమంగా అందరూ గుర్తిస్తున్నారు. అంతర్జాతీయ విషయాల యెడ భారతీయుల వైఖరికీ, బ్రిటన్ వైఖరికీ అంతా వైరుధ్యమే. ఎందువల్లనంటే. గ్రేట్‌బ్రిటన్ ప్రపంచ శాంతికి ప్రతికూలంగా ప్రవర్తిస్తోంది. బ్రిటిషు సామ్రాజ్యవాదులు భారత దేశాన్ని పరిపాలించేటంత వరకు ప్రపంచంలో శాంతిస్థాపన కాదని నా దృఢ విశ్వాసం.

యుద్ధం వస్తే, కాంగ్రెసు బ్రిటిషు ప్రభుత్వానికి ఎట్టి సహాయం చేయకుండా, పూర్తిగా అటంక పరుస్తుంది. తమ ఆశయాలకు యుద్ధం విరుద్ధంగా ఉన్నదని భారతీయులు తలిస్తే తప్పకుండా యిదే జరుగుతుంది. యుద్ధం ప్రకటింపబడితే, భారతీయులు స్వాతంత్ర్యం కొరకు దాన్ని వినియోగించుకుంటారు. ఈ రోజున బ్రిటిషువారు యుద్ధానికి కాలుదువ్వరు. ఎందువల్లనంటే, కాంగ్రెసు యొక్క బలాన్నిచూచి వారు భయపడుతున్నారు.

రెండవ కారణం: అంతర్జాతీయ పరిస్థితులు బ్రిటిషు వారికి అనుకూలంగా లేవు. కాని, బ్రిటిషు ప్రభుత్వం, యెవరికీ ఇష్టంలేని ఫెడరల్ రాజ్యాంగ విధానాన్ని ఇండియాకు అంటగట్టితే, అప్పుడు తప్పకుండా పోరాటం వస్తుంది. నేడు భారతీయులకు కావలసింది, ప్రజా పరిషత్తు సభ. యుక్తవయస్సు గల భారతీయులంతా దీన్ని ఎన్నుకుంటారు. భారత దేశాని కెట్టి రాజ్యాంగ విధానం ఉండాలో అట్టి దాన్ని, బ్రిటిషువారి జోక్యంలేకుండా యీప్రజా పరిషత్తు సభ ఏర్పాటుచేయాలి.

"అదినాకు మరపురాదు"

"స్పెయిన్‌లో విదేశస్తుల దాడిని ఎదుర్కోవడంలో ప్రజలు మానవాతీతమైన శక్తిని ప్రదర్శించుట చూచాను. ప్రజాప్రభుత్వం అమల్లో ఉన్నప్రదేశాల్లో, ప్రజలు ఈయుద్ధాన్ని అంతర్యుద్ధమని పిలువరు. విదేశీదోపిడి గాండ్రని పిలుస్తారు. ఈదాడిని యెదుర్కోవడంలో ప్రజల జాతీయత, గర్వాంకనబడుతుంది. ఎన్ని బాధలు వచ్చినప్పటికీ, వారు చక్కని శిక్షణకు బద్ధులై శత్రువుతో పోరాడుతున్నారు. బార్సిలోనా నగరంలో, శత్రువుల బాంబులు దుకాణములయొక్కగాని, థియేటర్లయొక్క గాని, సినిమాలయొక్కగాని, గానసభలయొక్కగాని నిత్యకార్యక్రమాన్ని అడ్డుపెట్టలేవు.

"అందరికిని సమానమైన శత్రువు నెదుర్కోవటానికి స్పెయిన్‌లో నేడు అన్నిపార్టీల వారు ఒక ఐక్యసంఘటనగా యేర్పడ్డారు.

"బార్సిలోనాలో నేను ఉండేటప్పుడు, ఆకాశంనుండి నగరంమీదపడే బాంబుల వర్షంతో ప్రతిరాత్రి నాకు మెలకువవచ్చేది. నేనుబసచేసే హోటల్‌యొక్క ఆరవఅంతస్తు గదిలోనుంచి యిదినేను చూసేవాడిని, విమానాలు ఎంతో ఎత్తునుండి యెగిరేవి. రాత్రి కాబట్టి మాకు కనబడేవి కావు. కాని, వాటిశబ్దాన్ని, వాటి నుండి పడే బాంబులశబ్దాన్ని మేము వినగలిగేవాళ్ళం. కాని విమానాలకు సూటిగా క్రింది నుంచి అనేక ఫిరంగులు మ్రోగేవి. ఆకాశము మీద అప్పుడు ఒక అందమైన [illegible]రంగురంగుల [illegible] చిత్రం యేర్పడేది. [illegible] అసంఖ్యాకమైన [illegible] మెర్పు[illegible] [illegible]లైట్లు [illegible]దేవి. [illegible]మైన విషాదదృశ్యం. ఎప్పుడు అది నామరపుకురాదు"

స్వాతంత్ర్యమే ప్రపంచ శాంతికి పునాది,

జవహర్లాలు ప్యారిస్‌లో యిచ్చిన రేడియో ఉపన్యాసంలో యీక్రిందివి కొన్ని భాగాలు.

"ఇండియాలో మేము చేయుచున్న పోరాటం ప్రపంచ శాంతికి మార్గం అవుతుంది. ఈ పోరాటంలో మేమనుసరిస్తూన్న పద్ధతులు అహింసా శాంతి పద్ధతులే. వీటి వల్ల ప్రయోజనం లేకపోలేదు. భారత జాతీయ కాంగ్రెసు నానాటికిని బలం సంపాదిస్తోంది. కొన్ని రాష్ట్రాలలో మేము కొంత పెత్తనాన్ని సంపాదించాం. అవి మామంత్రుల అధికారంలో ఉన్నాయి. కాని నిజమైన పెత్తనం యింకా బ్రిటిషు సామ్రాజ్యవాదుల చేతుల్లోనే ఉంది. దీని నుంచి మేముద్రిక్తులమై, స్వాతంత్ర్యం సంపాదించుకోవటానికి బద్ధ కంకణులమై ఉన్నాం.

"స్పెయిన్‌లో నేడు జరుగుతూన్న పోరాటాన్ని భారతీయులు ఎంతో ఆతురతతో చూస్తున్నారు. స్పెయిన్ దేశపు ప్రజల యెడలను, వారి ప్రజా ప్రభుత్వము యెడలను భారతీయులకు పూర్తిగా సానుభూతి ఉంది. ప్రపంచమంతటను జరుగుతూన్న స్వాతంత్ర్య పోరాటాలలో ఇది ఒక భాగమని మా విశ్వాసము. అంతర్జాతీయ శాంతిసమితి ప్రపంచంలో శాంతిని సుస్థిరంగా స్థాపించుటకు చేస్తూన్న కృషికి మా అభినందనాలు. వారి కృషి తప్పక ఫలిస్తుందని నమ్ముతున్నాను: ఆ కృషికి మా భారత కాంగ్రెసు పూర్తిగాను, హృదయ పూర్వకంగాను సహాయపడుతుంది.

"స్వాతంత్ర్యమే ప్రపంచశాంతికి పునాది. దీన్నిసాధించడం యెట్లా అనేదే నేటిసమస్య సాధించకపోతే, పెనుభూతంవంటి యుద్ధము ఒకటి ప్రపంచాన్నంతటిని చుట్టివేయకతప్పదు. అప్పుడు నాగరికతఅంతా ధ్వంసం అవుతుంది"

నూతనశక్తి

లండన్‌లో జరిగిన మరొక బహిరంగ సభలో జవహర్లాల్ పండితుడీవిధంగా చెప్పెను

"భారతీయులలో, ముఖ్యంగా రైతులలో, ఒకనూతనశక్తి బయల్దేరింది. వారిప్పుడు తమ బలాన్ని తెలుసుకున్నారు. ఈనూతనశక్తిలో యిన్ని సంవత్సరాలనుంచి వారికి కావలసిన కోరిక ఇమిడిఉంది. భారతశక్తి నేడు రైతుల లో ప్రవేశించింది. అప్పుడప్పుడిది తీవ్రంగా పోతున్నప్పటికీ నాకిదియిష్టం"

"భారతదేశం నేడు తన సమస్యలను తన అంతర్జాతీయ సమస్యలతో సమన్వయం చేసు[illegible] [illegible] గల [illegible]దించుకుంది. కనుకనే అంతర్జాతీయంగా మా దేశం ప్రధాన స్థానాన్ని అలంకరిస్తోంది.

"ఫెడరేషన్‌ను గురించి నేనంతగా ఆలోచించడంలేదు. ఎందువల్ల నంటే, భారతీయ దృష్టిలో సంపూర్ణ స్వాతంత్ర్యమే అన్నిటికి కొలతబద్ద. మాకువెంటనే కావలసినది సంపూర్ణ స్వాతంత్ర్యము."

"సరిహద్దు మాటో"

లండన్‌లోనే జరిగిన మరొక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ జవహర్లాలు యీక్రింది విధంగా చెప్పాడు:

"బార్సిలోనా నగరంలోను, చైనాలోను ప్రయోగింపబడుతూన్న బాంబుల విషయమై మీదేశం ఖండించినమాట నిజమే. సరియైన పనేచేసింది. బార్సిలోనా జరుగుతూన్న భయంకరదృశ్యాలను నేను స్వయంగాచూశాను, కాని, సరిహద్దులో కురుస్తూన్న బాంబులవర్షాన్ని యిదివరకే ఎందువల్ల ఖండించలేదు, ఎక్కడెక్కడవలున్నాయని నాకుతెలుసు. కాని, బార్సిలోనాను బాంబులతో కొట్టడానికి, మాసరిహద్దును బాంబులతో కొట్టడానికి సిద్ధాంతంలో ఏమైనా భేదంఉన్నదా? ఒకచోట జరిగిన బాంబుప్రయోగాన్ని ఖండించి మరొకచోట జరిగినదాన్ని విడిచిపెట్టడం బ్రిటీషు ప్రభుత్వానికి తగనిపని"

"నిజమైన స్వాతంత్ర్యం కొరకు ప్రపంచమంతటిలోను సాగుతూన్న ఉద్యమంలో భారతీయులు కూడా పాల్గొనడానికి ఎంతో కుతూహల పడుతూన్నారు, ఆశతో ముందుకు చూస్తున్నారు. గత రెండు శతాబ్దాలనుంచీ భారతదేశంలో జరిగిన సంఘటన లన్నిటికి బ్రిటిషు దేశస్థులు బాధ్యత వహించవలసి వుంది. మరచిపోవలసిన అంశములెన్నో ఉంటాయి. భారతీయులు మాత్రం బ్రిటిషు ప్రజలను సోదరులుగా భావించి, యిరుదేశస్థులూ ఒకే పోరాటంలో పాల్గొంటున్నారను విశాల దృష్టితోచూచి, తమకు జరిగిన అన్యాయాలను తప్పక మరచిపోడానికి సిద్ధంగా ఉన్నారు.... భారతదేశ సమస్యను మీరు సరియైన దృక్పథంతో చూడాలని కోరుతున్నాను. ముఖ్యంగా, బ్రిటిషు లేబర్ ఉద్యమం స్వాతంత్ర్యమంటే కొంచెం సంకుచిత దృష్టితో ఆలోచించడం చాలా విచారకరమైన విషయం. కొన్ని ప్రత్యేక సమస్యలను గురించి లేబర్ పార్టీ తీసుకొన్న వైఖరి నాకు మరింత విచారాన్ని కలిగించింది."

స్పైన్‌ను నట్టేట ముంచుతున్న బ్రిటన్

జపాను ఆశలు ఫలించుట లేదు

స్పైన్, చైనా. యుద్ధ దృశ్యములు

రష్యా — జపాను యుద్ధమా?

విపరీతమైన వరదల వలన యుద్ధపుతీవ్రత కొంత తగ్గినది. యాంగెట్సీనది కూడ పొంగడంవల్ల కాంటోనద్దను, లింఘే రైల్వేతీరాన యుద్ధ తీవ్రత తగ్గింది. కాని జపాను తన బాంబులను విసరడం మానలేదు.

స్వాటో నగరంపై జపాను విమానాలు తిరిగి బాంబులు విసిరాయి. స్వాటో కాంటన్‌కు దగ్గరగా ఉన్న వర్తకరేవు పట్టణం. కాని జపాను తన ఆశలన్నీ పూర్తిచేసుకోలేక పోతున్నది. జపాను విమానాలు తగినంత బలంగాలేవనీ. ప్రతిసారీ కనీసం 5 విమానాలయినా రోజుకు చైనావారు కూల్చుతున్నారని సింఘెసుండి వచ్చు బ్రిటిష్ నావికుడొకడు తెల్పాడు.

ఇక నౌకలగుండా జపాను సైన్యాల దింపాలని అనేక ప్రయత్నాల జరుపుతున్నారు. "మాటాంగా" రేవు మూడు కోటలను జపాను పట్టుకొని చైనా వారిపై ఒత్తిడిచేసింది జపాను. కాని షాంఘై—వుహూ రాష్ట్రాల మధ్య యాంగెట్సీనదీ తీరాన గోరిల్లా యుద్ధాలతో తీవ్రమైన బాధ కల్పించుచున్నారు చైనావారు. ఆ బాధకు తాళలేక జపాను సైనికోద్యోగులు, సైనికులు. నదిలోపడో, చెట్లకు ఉరిపోసుకొనో ఆత్మహత్యలు గావించుకొంటున్నారు.

హైమన్‌వద్ద ఏదో వంకతో దిగదలచిన జపాను సైనికులను చైనావారు తరిమారు.

పాపం: జపాను ఎంత ప్రయత్నించినా ఫలించటంలేదు. ఒక సంవత్సర యుద్ధం సాగింది. జపాను. జర్మనీ-ఇటలీల ఒడంబడిక ఉన్నా ఆదేశాలు తమ మాటనిలబెట్టి సహాయమేమీ చేయడంలేదు. త్వరలో పూర్తి అవుతుందనుకొన్న యుద్ధం పూర్తిగాక దేశంలో ఆర్థిక బాధ హెచ్చింది. ఇండియా చుట్టూ మాపని అప్పుకై కావాలంటూ తిరుగుచున్నది.

దీనిలో ఎంత నమ్మదగినది ఉన్నదోగాని, జపానుకు రష్యానుండి పారిపోయివచ్చిన ఒక విద్రోహి రష్యా జపానుపై యుద్ధం ప్రకటించుతుందని తెలిపాడు. ... ము స్టాలిన్‌ను హత్యచేయ దలచాడు. తీరా ఆ కుట్ర బయట పడేటప్పటికి పారిపోయివచ్చాడు. ఇదగో ... ఖరి చూచినా, రష్యా కుట్రలు అన్నీ పన్నుతున్నది అని అనుమానించ వలసిన అవసరం ఎందుకు కలుగుతుందో తెలియదు.

ఒకంగా రష్యా ఒకప్రక్క శాంతి ప్రయత్నాలు గావిస్తూ, జపానుపై దండెత్తుతుందంటే అర్థంలేదు. కాని రష్యా చైనాకు చేసే సహాయంవల్ల, జపాను ... న్నపుడు, చైనాలోని కమ్యూనిష్టులు, ... వారు సమయం లభిస్తే, తమ పూర్వ ... ంచూకో మొదలయిన వాటిని - తిరిగి ... దానినే రష్యా జపాను యుద్ధమని ఇత ... ఇంతేగాక ఓడిపోయే పరిస్థితులలో ... నుకూడ రెచ్చగొట్టి, ప్రపంచ సంగ్రామా ... నకేమైన లాభంగల్గక పోతుందా అని ... కాని ఇప్పటికే బలహీనంగా ఉన్న జపాను అలాచేయదు. తెలివి తక్కువగా చేసిందా అదే జపాను - రష్యా యుద్ధంగా మారవచ్చు. కాని దానితోనే జపాను పతనమూ - చైనా స్వాతంత్ర్యమూ కూడ తప్పదు:

పిరికిపంద ఛాంబర్లేను.

స్పైన్‌లో విద్రోహులు బాంబులు వేయుట సాగుతూనే ఉంది. అలికాంటి నగరంపై బాంబుల వేశారు. 10 మంది మరణించారు. 20 మంది గాయపడ్డారు. బార్సిలోనా చుట్టుపట్ల కూడా బాంబులవల్ల 34 మంది గాయపడ్డారు. 9 మంది చనిపోయారు. ఇంకో సారి బాంబు ప్రయోగాల వలన. బార్సిలోనా వద్ద 40 మంది చనిపోయారు. సిగోర్బీ అనేచోట గూడ 16 గురు మరణించారు.

ఇన్ని బాంబుల ప్రయోగించి, ఇంతమందిని హతమార్చి, విద్రోహులు బావుకొన్నదేమిటి: రెండు గ్రామాల మాత్రం జయించగల్గారు.

ఇలా స్పైన్ రిపబ్లిక్ ప్రభుత్వం తమ దేశాన్ని రక్షించుకొంటున్న కొద్దీ ఇతర దేశాలకు కంగారు ఎత్తుతున్నది. ముఖ్యంగా బ్రిటన్‌కు. ఆంగ్లో - ఇటాలియన్ సంధికి రిపబ్లికన్ ప్రభుత్వం అడ్డు వస్తున్నది. ఎపుడు ఫ్రాంకో జయించుతాడా అని ఛాంబర్లేన్ కని పెట్టుక కూర్చున్నాడు.

అందుచేతనే బ్రిటిష్ నావలపై బాంబులను వేసినా అది ఫ్రాంకో తప్పుగాదని సమర్థించాడు. బ్రిటిష్ నౌకలే అపాయకర ప్రదేశాలలోకి పోయినవన్నాడు. ఇంకా తీవ్రచర్యలు తీసికొన్నచో విపరీత పరిస్థితులు వచ్చునని ఇతడు భయపడుచున్నాడు, నిజముగా ఇతగాడికి యుద్ధమందు ప్రేమ లేకపోయినచో అహింసావాది యగుచో, ఆయుధాల పెంపకానికి తహతహ లెందుకు? చౌకగానున్నదని, నాగరీక పద్ధతులతో గావించుచున్నామని, ఫ్రాంటియర్‌లో బాంబుల ప్రయోగమెందుకు? వాస్తవము ఛాంబర్లేన్ ఫాసిస్టులకు లొంగుటేకాని మరోరహస్యం దీనిలో ఏమీలేదు.

బ్రిటిష్ నౌకలపై బాంబులవేయుట గురించి ఫ్రాంకో ఒక ప్రకటన గావించాడు. ఇకముందు బ్రిటిష్ వారిని విడిచివేస్తామన్నట్లుగా ఉంది ఆప్రకటన. ఇంతేగాదు. ఆంగ్లో-ఇటాలియన్ విదేశమంత్రుల సంభాషణ వల్లకూడ, ఇటలీ, ఫ్రాంకో బ్రిటిష్ నౌకలపై బాంబుల పడవేయకుండా ఉండేటట్లు చూస్తానని తెల్పింది. దీని వల్ల తేలిందేమిటి? బాంబుల వేయడంమానరు. కాని రిపబ్లిక్ నౌకాస్థలాలలో మామూలుగా బాంబుల నుపయోగించి ఇతర నౌకలను ముంచుతారు. కాని బ్రిటిష్‌వారిని ముంచరు. ఎందుకో యీ పక్షపాతం?

బహిరంగంగా తమకు సహాయంచేస్తూ బ్రిటిష్ ప్రజలనూ, స్పైన్ ప్రభుత్వానికే, ఎరికితసంపల్ల — కావలనీ—ద్రోహం గావించుతున్న ఛాంబర్లేనుకు ఆమాత్రం కృతజ్ఞత చూపాలసిన అవసరం ఫేసిస్టులకు లేదూ?

తటస్థంగా ఒకరేవును నిర్మించడానికీ, బాంబు ప్రయోగాల న్యాయాన్యాయ విచక్షణను గురించి విచారించడానికీ ఒక అంతర్జాతీయ కమీషన్‌ను నియమించడానికి ప్రయత్నాలు జరుగుచున్నాయి. ఈ అంతర్జాతీయ కమీషన్‌లో పాల్గొనడానికీ హాలెండ్ ఒకషరతు కోరింది. స్పైన్‌లో ఇరుపక్షాలవారు తమని ఆహ్వానించాలట ఈపనికి:

కాని ఈ కమిషన్ ఏమైన పనిచేయగలదా? చేసినా రిపబ్లికన్ ప్రభుత్వం చేరువకు పోయే నౌకలను బాంబులను వేయడం న్యాయంగాదని నిర్ణయిస్తుందా? అయినా ఈ కమిషనలు, విచారణలు కాలహరణమూ, ప్రపంచానికి నాటకమూ తప్ప మరేమీలేదు. బ్రిటన్‌కు ధైర్యమే ఉంటే, రిపబ్లికన్ ప్రభుత్వపు ఏ నౌకమీద కూడ బాంబుల వేయడం అధర్మం అని ఎందుకు చెప్పరాదు?

బ్రిటన్ తన పబ్బమేదో తాను గడుపుకొంటున్నది. కాని ఇలా బ్రిటిష్‌నావలపై బాంబుల వేయుటను మాన్పించుట ద్వారా, ఇటలీ మంచియెత్తే ఎత్తినది.


బ్రిటిషు వారివిగాక, స్పైన్‌కుపోయేవి సాధారణంగా ఫ్రెంచి నౌకలు. చాటుగా మాటుగా సహాయం వచ్చినా, ఫ్రెంచివారినుండి. ఇలా బ్రిటన్‌ను విడదీస్తే ఇక ఫ్రెంచి నౌకలపై బాంబుల గురిపించినా, బ్రిటన్ మాట్లాడదు. స్పైన్ ప్రభుత్వానికి సహాయమేమీరాదు. ఇదివరకే ఫ్రెంచి సరిహద్దులలోగుండ వెళ్లెడి సహాయాన్ని ఆపడానికి బ్రిటన్ ఒత్తిడిగావించి కొంతవరకు ఆపగల్గింది. ఒక్క నైతిక బలంతప్ప మరే సహాయం లేకుండా పోరాడుతున్న స్పైన్‌కు, ఫ్రాంసునుకూడా విడదీస్తే ఫాసిస్టులకు చాల లాభం. అందుకనే బ్రిటన్ ఫ్రాంసును విడదీయాలని ఇటలీ. ఫ్రాంసునుగూడా తన తోపాటు ఫాసిస్టులకు సలాము కొట్టవలెనని బ్రిటనూ. తలచుతున్నది. కాని ఫ్రాన్సు ఇంకా ఆద్రోహానికి ఒడిగట్టలేదు.

ఇక నాన్ ఇంటర్వెన్షన్ కమిటీలో కొన్నిసూచనలు వచ్చినయి. రష్యా, విదేశ వాలంటీర్లను వెనక్కు పంపునపుడు అయ్యే ఖర్చులలో, ప్రతిదేశం 5వ వంతు పెట్టుకోవాలన్నది. ఈ సూచన కంగీకరించారు చాలామంది. ఈ "విత్‌డ్రాయల్" (వలంటీర్లను తమ దేశాలకు పంపడం) వల్ల లాభమేమైన ఉన్నదా అని ఆలోచించాలి. ఇపుడొక 10 వేల మందిని పంపినా, ఇంకా 70 వేలమంది ఇటాలియనులు ఉంటారు స్పైన్‌లో. ఇంతేగాదు, ముఖ్యమైన వాళ్లు, అంటే యుద్ధాలను నడిపేవాళ్ళు, యంత్ర సాధనాలను, విమానాలను నడుపువారంతా అక్కడే ఉంటారు. పోతే మామూలు సైనికులు వెనక్కిపోతారు. దీనివల్ల ఇటలీ జర్మనీలు తమ విమానాలను పంపవద్దని కాని, యుద్ధసామగ్రిని పంపవద్దని కాని లేదుగదా? అంచేత "విత్‌డ్రాయల్" వల్ల కూడ స్పైన్‌కు లాభమేమీ గల్గించడం లేదు.

నాన్ ఇంటర్వెన్షన్ అనండి - ఇంటర్నేషనల్ కమిషన్ అనండి - తటస్థపు రేవు - అననీయండి - ఏదైనా అంతా నాటకం, బ్రిటన్ తాముచేసే ద్రోహాన్ని మరుగు పరచడానికి ఆడుతున్న నాటకం....

నేటి ప్రపంచం

ప్రపంచ శాంతికి బ్రిటనే అడ్డు వస్తున్నది



విదేశాలలో నెహ్రూ పర్యటనము

ప్రతిచోటా స్వాతంత్ర్య సందేశము—ప్రతిచోటా అఖండ సన్మానము.

"ఇండియాయొక్క నిజమైన సమస్య"

లండన్‌లో. కింగ్సువే హాలులో జవహర్‌లాల్ పండితునికి అనేకమంది బ్రిటీషు సోషలిస్టులు, కార్మిక సంఘప్రతినిధులు లేబర్ పార్టీసభ్యులు ఘనమైన స్వాగతం యిచ్చారు. కొన్ని వేలమంది ప్రజలు సభకు హాజరయ్యారు. సభలో జవహర్‌లాల్ ఉపన్యసిస్తూ, ఈ విధంగా గంభీరమైన వాక్యాలలో భారత దేశసమస్యను గురించి వివరించారు,

"భారతీయ కార్మికులు. కర్షకులు నేడు అతిపేదరికంలో ఉన్నారు, ఇదే భారతదేశం యొక్క నిజమైన సమస్య. భారతదేశపు కార్మికుల, కర్షకుల సమస్య కొద్దిమంది లాయర్ల సమస్యకాదు. అంటే, ఇండియా చట్టంకాదు. రాజ్యాంగనిర్మాణ పద్ధతులసలే కాదు, బ్రిటీషు సామ్రాజ్యవాదంగాని, మరొక సామ్రాజ్యవాదంగాని ఇండియాలో ఉండగా ఈ సమస్య పరిష్కరింపబడజాలదు. కనుకనే. ఆపరిపాలన పోవాలి: కాంగ్రెసుసంస్థ రైతుల ఆకలిమంటలనుండి ఉత్సాహాన్ని, బలాన్ని సంపాదించుకొని, యీసమస్యను సోషలిజం ద్వారా పరిష్కరించాలి."

"యుద్ధంవస్తే స్వాతంత్ర్యంకోసం వినియోగించు కుంటాం"

ప్యారిస్ నగరంలో జవహరలాల్ పండితుని సన్మానించుటకు అంతర్జాతీయ శాంతి సమితివారి యాజమాన్యాన్ని పెద్దబహిరంగ సభజరిగింది. సభలో యీవిధంగా ఉపన్యసించాడు.

"భారత కాంగ్రెసు గత కొద్ది సంవత్సరాలలో బ్రహ్మాండమైన ఒక ప్రజా సంస్థగా అయింది. ఆ సంస్థయే స్వాతంత్ర్య పోరాటం నడుపుతోంది. భారతీయులింకా స్వాతంత్రాన్ని పొందలేదనుమాట నిజమే కావచ్చు. కాని వారు తమ ఆదర్శానికి చాల దగ్గరగా వచ్చారు. అంతర్జాతీయ వ్యవహారములలో భారతదేశం యొక్క ప్రాధాన్యత క్రమక్రమంగా అందరూ గుర్తిస్తున్నారు. అంతర్జాతీయ విషయాల యెడ భారతీయుల వైఖరికీ, బ్రిటన్ వైఖరికీ అంతా వైరుధ్యమే. ఎందువల్లనంటే. గ్రేట్‌బ్రిటన్ ప్రపంచ శాంతికి ప్రతికూలంగా ప్రవర్తిస్తోంది. బ్రిటిషు సామ్రాజ్యవాదులు భారత దేశాన్ని పరిపాలించేటంత వరకు ప్రపంచంలో శాంతిస్థాపన కాదని నా దృఢ విశ్వాసం.

యుద్ధం వస్తే, కాంగ్రెసు బ్రిటిషు ప్రభుత్వానికి ఎట్టి సహాయం చేయకుండా పూర్తిగా ఆటంక పరుస్తుంది, తన ఆశయాలకు యుద్ధం విరుద్ధంగా ఉన్నదని భారతీయులు తలిస్తే తప్పకుండా యిదే జరుగుతుంది. యుద్ధం ప్రకటింపబడితే, భారతీయులు స్వాతంత్ర్యం కొరకు దాన్ని వినియోగించుకుంటారు. ఈ రోజున బ్రిటిషువారు యుద్ధానికీ కాలుదువ్వరు. ఎందువల్లనంటే, కాంగ్రెసు యొక్క బలాన్ని చూచి వారు భయపడుతున్నారు.

రెండవ కారణం: అంతర్జాతీయ పరిస్థితులు బ్రిటిషు వారికి అనుకూలంగా లేవు. కాని, బ్రిటిషు ప్రభుత్వం, యెవరికీ ఇష్టంలేని ఫెడరల్ రాజ్యాంగ విధానాన్ని ఇండియాకు అంటగట్టితే, అప్పుడు తప్పకుండా పోరాటం వస్తుంది. నేడు భారతీయులకు కావలసింది, ప్రజా పరిషత్తు సభ. యుక్తవయస్సు గల భారతీయులంతా దీన్ని ఎన్నుకుంటారు. భారత దేశాని కెట్టి రాజ్యాంగ విధానం ఉండాలో అట్టి దాన్ని, బ్రిటిషువారి జోక్యంలేకుండా యీప్రజా పరిషత్తు సభ ఏర్పాటుచేయాలి.

"అదినాకు మరపురాదు"

"స్పెయిన్‌లో విదేశస్థుల దాడిని ఎదుర్కొవడంలో ప్రజలు మానవాతీతమైన శక్తిని ప్రదర్శించుట చూచాను. ప్రజాప్రభుత్వం అమల్లో ఉన్నప్రదేశాల్లో, ప్రజలు ఈయుద్ధాన్ని అంతర్యుద్ధమని పిలువరు. విదేశీదోపిడి గాండ్రని పిలుస్తారు. ఈదాడిని యెదుర్కొవడంలో ప్రజల జాతీయత, గర్వంకనబడుతుంది. ఎన్ని బాధలు వచ్చినప్పటికీ, వారు చక్కని శిక్షణకు బద్ధులై శత్రువుతో పోరాడుతున్నారు, బార్సిలోనా నగరంలో, శత్రువుల బాంబులు దుకాణములయొక్కగాని, థియేటర్లయొక్కగాని, సినిమాలయొక్కగాని, గానసభలయొక్కగాని నిత్యకార్యక్రమాన్ని అడ్డుపెట్టలేవు.

"అందరికిని సమానమైన శత్రువు నెదుర్కొవటానికి స్పెయిన్‌లో నేడు అన్నిపార్టీల వారు ఒక ఐక్యసంఘటనగా యేర్పడ్డారు,

"బార్సిలోనాలో నేను ఉండేటప్పుడు, ఆకాశంనుండి నగరంమీదపడే బాంబుల వర్షంతో ప్రతిరాత్రి నాకు మెలకువవచ్చేది. నేనుబసచేసే హోటల్‌యొక్క ఆరవఅంతస్తు గదిలోనుంచి యిదినేను చూచేవాడిని, విమానాలు ఎంతో ఎత్తునుండి యెగిరేవి. రాత్రి కాబట్టి మాకు కనబడేవి కావు. కాని, వాటిశబ్దాన్ని, వాటి నుండి పడే బాంబులశబ్దాన్ని మేము వినగలిగేవాళ్ళం, కాని విమానాలకు సూటిగా క్రింది నుంచి అనేక ఫిరంగులు మ్రోగేవి. ఆకాశము మీద అప్పుడు ఒక అందమైన రంగురంగుల చిత్రం యేర్పడేది. అసంఖ్యాకమైన నెర్పి లైట్లు ... అదిఒకభయంకరమైన విషాదదృశ్యం. ఎప్పుడు అది నామరపుకురాదు"

స్వాతంత్ర్యమే ప్రపంచ శాంతికి పునాది,

జవహర్లాలు ప్యారిస్‌లో యిచ్చిన రేడియో ఉపన్యాసంలో యీక్రిందివి కొన్ని భాగాలు.

"ఇండియాలో మేము చేయుచున్న పోరాటం ప్రపంచ శాంతికి మార్గం అవుతుంది. ఈ పోరాటంలో మేమనుసరిస్తూన్న పద్ధతులు అహింసాత్మకం శాంతి పద్ధతులే. వీటి వల్ల ప్రయోజనం లేకపోలేదు. భారత జాతీయ కాంగ్రెసు నానాటికిని బలం సంపాదిస్తోంది. కొన్ని రాష్ట్రాలలో మేము కొంత పెత్తనాన్ని సంపాదించాం. అవి మామంత్రుల అధికారంలో ఉన్నాయి. కాని నిజమైన పెత్తనం యింకా బ్రిటిషు సామ్రాజ్యవాదుల చేతుల్లోనే ఉంది. దీని నుంచి మేముద్రిక్తులమై, స్వాతంత్ర్యం సంపాదించుకోవటానికి బద్ధ కంకణులమై ఉన్నాం.

"స్పెయిన్‌లో నేడు జరుగుతూన్న పోరాటాన్ని భారతీయులు ఎంతో ఆతురతతో చూస్తున్నారు. స్పెయిన్ దేశపు ప్రజల యెడలను, వారి ప్రజా ప్రభుత్వము యెడలను భారతీయులకు పూర్తిగా సానుభూతి ఉంది. ప్రపంచమంతటను జరుగుతూన్న స్వాతంత్ర్య పోరాటాలలో ఇది ఒక భాగమని మా విశ్వాసము. అంతర్జాతీయ శాంతిసమితి ప్రపంచంలో శాంతిని సుస్థిరంగా స్థాపించుటకు చేస్తూన్న కృషికి మా అభినందనాలు. వారి కృషి తప్పక ఫలిస్తుందని నమ్ముతున్నాను: ఆ కృషికి మా భారత కాంగ్రెసు పూర్తిగాను, హృదయపూర్వకంగాను సహాయపడుతుంది.

"స్వాతంత్ర్యమే ప్రపంచశాంతికి పునాది. దీన్నిసాధించడం యెట్లా అనేదే నేటిసమస్య సాధించకపోతే, పెనుభూతంవంటి యుద్ధము ఒకటి ప్రపంచాన్నంతటిని చుట్టివేయకతప్పదు. అప్పుడు నాగరికతఅంతా ధ్వంసం అవుతుంది"

నూతనశక్తి

లండన్‌లో జరిగిన మరొక బహిరంగ సభలో జవహర్లాల్ పండితుడీవిధంగా చెప్పెను

"భారతీయులలో, ముఖ్యంగా రైతులలో, ఒకనూతనశక్తి బయల్దేరింది. వారిప్పుడు తమ బలాన్ని తెలుసుకున్నారు. ఈనూతనశక్తిలో యిన్ని సంవత్సరాలనుంచి వారికి కావలసిన కోరిక ఇమిడిఉంది. భారతశక్తి నేడు రైతులలో ప్రవేశించింది. అప్పుడప్పుడిది తీవ్రంగా పోతున్నప్పటికీ నాకదియిష్టం."

"భారతదేశం నేడు తన సమస్యలను తన అంతర్జాతీయ సమస్యలతో సమన్వయం చేసు కొంటూ పరిష్కరించుకో గల శక్తి సంపాదించుకుంది. కనుకనే అంతర్జాతీయంగా మా దేశం ప్రధాన స్థానాన్ని అలంకరిస్తోంది.

"ఫెడరేషన్‌ను గురించి నేనంతగా ఆలోచించడంలేదు. ఎందువల్ల నంటే, భారతీయుల దృష్టిలో సంపూర్ణ స్వాతంత్ర్యమే అన్నిటికీ కొలతబద్ద. మాకువెంటనే కావలసినది సంపూర్ణ స్వాతంత్ర్యము."

"సరిహద్దు మాటో"

లండన్‌లోనే జరిగిన మరొక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ జవహర్లాలు యీక్రింది విధంగా చెప్పాడు :

"బార్సిలోనా నగరంలోను, చైనాలోను ప్రయోగింపబడుతూన్న బాంబుల విషయమై మీదేశం ఖండించినమాట నిజమే, సరియైన పనేచేసింది. బార్సిలోనా జరుగుతూన్న భయంకరదృశ్యాలను నేను స్వయంగాచూశాను. కాని, సరిహద్దులో కురుస్తూన్న బాంబులవర్షాన్ని యిదివరకే ఎందువల్ల ఖండించలేదు, ఎక్కువతక్కువలున్నాయని నాకుతెలుసు. కాని, బార్సిలోనాను బాంబులతో కొట్టడానికి, మాసరిహద్దును బాంబులతో కొట్టడానికి సిద్ధాంతంలో ఏమైనా భేదమున్నదా? ఒకచోట జరిగిన బాంబుప్రయోగాన్ని ఖండించి మరొకచోట జరిగినదాన్ని విడిచిపెట్టడం బ్రిటీషు ప్రభుత్వానికి తగనిపని"

"నిజమైన స్వాతంత్ర్యం కొరకు ప్రపంచమంతటిలోను సాగుతూన్న ఉద్యమంలో భారతీయులు కూడా పాల్గొనడానికి ఎంతో కుతూహల పడుతూ న్నారు, ఆశతో ముందుకు చూస్తున్నారు. గత రెండు శతాబ్దాలనుంచీ భారతదేశంలో జరిగిన సంఘటన లన్నిటికి బ్రిటిషు దేశస్థులు బాధ్యత వహించవలసి వుంది. మరచిపోవలసిన అంశములెన్నో ఉంటాయి, భారతీయులు మాత్రం బ్రిటిషు ప్రజలను సోదరులుగా భావించి, యిరుదేశస్థులూ ఒకే పోరాటంలో పాల్గొంటున్నారను విశాల దృష్టితో చూచి, తమకు జరిగిన అన్యాయాలను తప్పక మరచిపోడానికి సిద్ధంగా ఉన్నారు.... భారతదేశ సమస్యను మీరు సరియైన దృక్పథంతో చూడాలని కోరుతున్నాను, ముఖ్యంగా, బ్రిటిషు లేబర్ ఉద్యమం స్వాతంత్ర్యమంటే కొంచెం సంకుచిత దృష్టితో ఆలోచించడం చాలా విచారకరమైన విషయం. కొన్ని ప్రత్యేక సమస్యలను గురించి లేబర్ పార్టీ తీసుకొన్న వైఖరి నాకు మరింత విచారాన్ని కలిగించింది."

వివిధ రాష్ట్రాలలో కార్మికుల సంరంభం

రైల్వే కార్మికులు

బెజవాడ

ప్రమోషన్ల విషయములో చాలా అన్యాయాలు జరుగుచున్నవి. ఎక్కువ సంవత్సరములు సర్వీసు వున్నవారికి ప్రమోషను యివ్వకుండా వారికన్న జూనియర్ల కిస్తున్నారు. టింకరు, క్యారేజి క్లీనరు (Tinker, Carriage cleaner) ఉద్యోగాలలో యీ విధంగా జరిగింది. సర్వీసు లెక్కజేయకుండా యింగ్లీషు చదువు, పనివానితనం జూచి యిస్తున్నా మంటారు దొరలు. యింగ్లీషు వచ్చిన యింజను క్లీనర్ల విషయమై ఆలోచించరు. ప్రమోషన్లు దొరల దయా దాక్షిణ్యముమీద ఆధారపడింది.

హుబ్లీ

రైల్వే క్వార్టర్సు దొరకటం చాలా దుర్లభంగా వుంది. ఒక యింటికోసం ముడుపు చెల్లించుకుంటే గాని దొరకదు. ఒక కార్మికునకు 1929 లో యిల్లు యిస్తామని 1935 లో నీపేరు రెండవదని చెప్పి 1938 వరకు యిల్లు యివ్వలేదు. కాబట్టి రైల్వే అధికారులు కార్మికుల కొరకు ఎక్కువ యిండ్లు వెంటనే కట్టాలి.

బిట్రగుంట

కార్మికులకు సెలవులుదొరకటం చాలా కష్టంగా వుంది. యింజనుకో పోవుచున్న ఫైరుమెన్లు, ఆగ్‌వాలాలకు (Firemen, Augwalla) అసలే దొరకటం లేదు. ఒక అగ్‌వాలా తన వివాహము కొరకు సెలవు అడిగితే యివ్వలేదు. ఒకరు జబ్బుగా వుండి నరాలు నెప్పులుగా ఉన్నా సెలవు యివ్వలేదు. కావలసిన తక్కువమంది పనివారలు వుండుటచేత, వున్నవాళ్లచేత ఎక్కువపని చేయించుతున్నారు. రైల్వే అధికారులు వెంటనే స్టాఫ్ (Staff) ను ఎక్కువ జేయాలి. దానికొరకు యూనియన్ ఆందోళన జెయాలి. ఒక డ్రైవరు చెన్నయ్య అనే అగ్‌వాలాను అనవసరంగా కొట్టాడు. దాని విషయమై పై అధికారులకు తెలియపరిస్తే విచారించలేదు.— బిట్రగుంట ఫోరుమెన్‌కు డ్రైవరు బంధువు కాబోలు! తగిన విచారణ జరుగలేదు అని కార్మికులు భావించుచున్నారు.

గుడివాడ

గుడివాడలో పి. డబ్లు. యిన్‌స్పెక్టరుగారు (P. W. Inspector) మారారు కదా తన్నులు తప్పినయి అనుకుంటే. కొత్తగా వచ్చిన దొరగారు బూతులు తిట్టడం ఎక్కువయింది. రైల్వే అధికారులు గ్యాంగువారిని యీవిధంగా బూతులు తిట్టటం, కొట్టటం సాగకుండా వుండేందుకు తగిన చర్య వెంటనే తీసుకోవాలి.

తెనాలి

ఇచ్చట గ్యాంగువారి యిబ్బందులు రోజు రోజుకు ఎక్కువగుతున్నాయి. రాత్రుళ్ళు యిన్‌స్పెక్టరుగారి యింటివద్ద గ్యాంగువారు పడుకోవాలి. యిన్‌స్పెక్టరుగారి బంధువులకు అన్నం తీసుకొని వెళ్ళి యివ్వాలి. ఈ పనులతోపాటు రైల్వే డ్యూటీకూడా సక్రమంగా చేయాలి. పై అధికారులు వెంటనే విచారణ జరిపి గ్యాంగువారి తాత్కాలిక కోర్కెలు యివ్వాలి. గ్యాంగువారు ఎక్కువగా యూనియన్‌లో జేరి తమ కష్టములను పోగొట్టుకొనుటకు ప్రయత్నించాలి.

బాపట్ల

ఇక్కడకూడా పి. డబ్ల్యు. యిన్‌స్పెక్టరుగారు గ్యాంగువారిని కొట్టుట, తిట్టుట, సాగిస్తున్నారు. గ్యాంగువారిలో అసంతృప్తి ఎక్కువగు చున్నది.

ప్రెస్ కార్మికులు

మదరాసు

గత వారం రోజులనుంచి "డయొసేషియన్" ప్రెస్‌లో ఉన్న 250 మంది కార్మికులూ సమ్మె చేస్తున్నారు. గేటువద్ద ఎర్రని యూనిఫారం దుస్తులతో కార్మికులు శాంతముగా పికెటింగు చేస్తున్నారు. ఇప్పటివరకు ఇంచుమించు 50 మంది పికెటర్లను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో 10 మందికి రెండు వారముల చొ॥న, 18 మందికి మూడు వారముల చొ॥న మేజస్ట్రీటు శిక్ష విధించాడు. 18 మంది పికెటర్లు జామీను మీద విడుదలై విచారణకు సిద్ధముగా నున్నారు.

ఈ నిర్బంధ విధానమును ఖండించుటకు మదరాసులో బ్రహ్మాండమైన ఒక ఊరేగింపు బహిరంగ సభ జరిగినాయి. సభకు శ్రీమతి దర్శి సుభద్రమ్మగారు అధ్యక్షత వహించిరి. ఎ. యస్. కె. అయ్యంగార్, పి. రామమూర్తి మొదలైన కార్మిక నాయకులు యజమానుల యొక్కయు, పోలీసులయొక్కయు వైఖరిని తీవ్రముగా ఖండించుచు ఉపన్యసించిరి.

బట్టల మిల్లు కార్మికులు

బరోడా

బరోడా సంస్థానమందలి బిలిమోరా అను పట్టణములో 1000 మంది బట్టలమిల్లు కార్మికులు సమ్మె చేసి, పికెటింగు తీవ్రముగా సాగించుచున్నారు. యజమానులు జీతములనుఎక్కువ చేయక పోవుటే సమ్మెకు కారణం.

నాగపూర్

ఈ నెల 1 వ తేదీని ప్రారంభింపవలసిన సమ్మె కార్మికుల సౌమనస్యమువల్ల ఆగిపోయెను. కార్మికుల కీయవలసిన వేతనముల తగ్గింపులో 100 కి 75 వంవంతుల చొ॥న తిరిగి యిమ్మని కార్మికులు కోరిరి. 100 కి 60 వంతులు మాత్రమే యిప్పించెదమని ప్రభుత్వము చెప్పెను. మిల్లు యజమానులందరు ఈ గవర్నమెంటు నిర్ణయమునకు అనుకూలతను చూపినందున కార్మికులు సమ్మె చేయనవసరము లేదని తీర్మానించుకొనిరి.

మదరాసు

చూళై బట్టలమిల్లులో పనిచేయుచున్న 3000 మంది కార్మికులు గతమాసం 17 వ తేదీనుంచి సమ్మె చేయుచున్నారు. మొన్నటి రోజున, మిల్లులోనుండి ఒక బండీమీద రెండు బట్టలబేళ్లు బయటికి వచ్చుచుండగా పికెటర్లు సత్యాగ్రహ మొనర్చిరి. 40 మంది పికెటర్లను పోలీసులు ఎరస్టుచేసి లాకప్‌లో ఉంచిరి.

కాన్పూరు

కాన్పూరు సమ్మె యించుమించు 50 రోజులనుంచి జరుగుతోంది. రోజు 1కి 3 లక్షల రు. చొ॥న యజమానులకు నష్టం వచ్చుచున్నది. అయినప్పటికి రాజీకి వచ్చుటలేదు. కార్మిక సంఘములో 100 కి 60 మంది చొ॥న సభ్యులుగా ఉండవలెననియు, 1936లో తొలగింపబడిన 400 మంది కార్మికులను తిరిగి తీసుకొనుటకు వీలులేదనియు యజమానులు పట్టుదల వహించుచున్నారు. ఈ 400 మందిని చేర్చుకొన్ననే తప్ప, 100 కి 60 మంది చొ॥న సంఘములో చేరరనియు, కాబట్టి మొట్టమొదట సంఘమును యజమానులు గుర్తించవలె ననియు కార్మిక ప్రతినిధులనుచున్నారు. గుర్తించుటకు యజమాను లంగీకరించుట లేదు.

ప్రతి రోజు పికెటింగు తీవ్రముగా సాగుతోంది. ఈ వారంలో సుమారు 100 మంది పికెటర్లను పోలీసులు ఎరస్టుచేశారు. కార్మిక సంఘం, నగర కాంగ్రెసు కమిటీ సమ్మెదార్లకు విరివిగా సహాయము చేస్తున్నాయి. కోరిన కోరికలు సఫలమయ్యే వరకు సమ్మెను మానవద్దని కాంగ్రెసు నాయకులు, కార్మిక నాయకులు ప్రబోధించు చున్నారు. బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సమ్మెదార్ల సహాయార్థమై రు. 100 యిచ్చుటకు తీర్మానించెను. కాన్పూరు మునిసిపాలిటీ రు. 25,000 ల విరాళ మిచ్చుటకు రెండవసారి తీర్మానించెను.

ఏ షరతులపై కార్మికులు యజమానులతో రాజీకి వచ్చుటకు సిద్ధముగా ఉన్నారో ఆ షరతులను కార్మిక నాయకులు ఒక లేఖలో వ్రాసి. సంయుక్తరాష్ట్రం యొక్క పరిశ్రమల శాఖ కార్యదర్శికి పంపిరి. అవి:

1. బట్టల మిల్లులలో పనిచేయు కార్మికులందరిలోను అయిదవ వంతుకు తక్కువ కాకుండా కార్మిక సంఘములో సభ్యులుగా ఉండవలెను.

2. సమ్మె చేయుటకు ముందు 15 రోజుల నోటీసు ఈయవలెను.

3. సమ్మె చేయుటకు పూర్వము కార్మికులందరిని సమావేశపరచి. ఓటు తీసుకొనవలెను. పోల్ చేసిన వోట్లలో 100 కి 60 వంతు సమ్మెకు అనుకూలంగా ఉన్నప్పుడే సమ్మె ప్రకటింప బడవలెను.

4. ప్రతి కార్మికునికి ఒక్కొక్క కార్డు ఈయవలెను. దానిలో కార్మికుడు చేసిన పనిమొత్తం. సంపాదించిన జీతము. జీతముయొక్క రేటు - యివి వ్రాయబడి యుండవలెను.

5. కాన్పూరు కార్మిక సంఘము మిల్లు యజమానులతో కార్మికుల తరపున సంప్రదింపులు జరుపుటకు, ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు హక్కు గలిగి యుండవలెను.

బి. ఓ. సి కార్మికులు

రంగూన్

రంగూన్‌లో బి. ఓ. సి. కంపెనీలో పనిచేయు కిరసనాయిల్ కార్మికులు 4000 మందిలోను 3000 మంది సమ్మె ప్రారంభించిరి. "తకీన్" సంఘసభ్యులు సమ్మెదార్లకు సహాయము చేయుచున్నారు. జీతములను రివైజు చేయుట, అందరికీ ఉచిత వైద్య సహాయం, 10 సంవత్సరముల సర్వీసు పూర్తి అయిన తరువాత బోనస్ సదుపాయము, 25 సంవత్సరముల సర్వీసు పూర్తి అయిన తరువాత పించన్, స్త్రీలకు నెల జీతములు మొదలైనవి కార్మికుల షరతులు. గుమాస్తాలు కూడ సమ్మెలో చేరి పని చేయుచున్నారు.

సిమ్మెంటు కార్మికులు

బీహార్ రాష్ట్ర మందలి పాట్నా సిమెంటు ఫ్యాక్టరీలో చాలా కాలమునుండి సమ్మె సాగుచున్నది. 5000 మంది సమ్మెలో చేరిరి. మొన్నటి రోజున ఫాక్టరీ యజమానులు కార్మికుల ప్రధాన కోరికలను అంగీకరించిరి. అందువల్ల సమ్మె ఆపివేయ బడెను. పనివారికి రు. 15 లు కనీసపు వేతనము, 100 కి 25 వంతుల చొ॥న జీతము హెచ్చుచేయుట, ప్రతి సంవత్సరము బోనస్ ఏర్పాటు - వీటికి యజమానులు అంగీకరించిరి.

లేఖలు

కాంగ్రెసు వారికి విజ్ఞప్తి.

ఆర్యా

నర్సాపురం బస్ డ్రైవర్ల యూనియన్‌ను ఏలాగైన చెడగొట్టాలని, యజమానులు పోలీసు ఇనస్పెక్టర్ల సహాయం కోరుతున్నారు. కాన స్థానిక కాంగ్రెసు సంఘాలవారు కొంచెం జాగ్రత్తగా పరిశీలింపుచుండ ప్రార్థన.

ఇట్లు,
ఒక డ్రైవర్.
నర్సాపురం.

* * *

అకార్యము

ఆర్యా,

నేను 1930లో సత్యాగ్రహంలో పాల్గొనడం వల్ల నా కారు డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేశారు. 1937 వరకు నాకు లైసెన్సుతో నిమిత్తం లేకపోయింది. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చాక, నేను లైసెన్సు కోరాను. నెలా పదిహేను రోజులు రికార్డంతా వెదికి, 10 రూపాయలు చలానా కట్టించుకొని, తిరిగి ట్రయలు చూచి, లైసెన్సు ఇచ్చారు. 7 మాసాలయింది. నా లైసెన్సు వచ్చి. అయినా నేనెక్కడా డ్రైవ్ చేయలేదు. ఇప్పుడు డి. యస్. పి. ఆఫీసు నుండి లైసెన్సు రద్దుచేయ బడినదని ఉత్తర్వు వచ్చింది. ఇది, నేను జిల్లా డ్రైవర్ల యూనియను ప్రెసిడెంటు నగుటచేత కాదుగదా? వల్లని కాంగ్రెసు ప్రభుత్వంలో ఇలాంటి అకార్యాలు జరుగుకుండా కాంగ్రెసు సంఘాలు చూడలేవా?

ఇట్లు,
తోట నరసయ్య.
బందరు

* * *

సి. ఐ. డీల బాధ.

ఆర్యా,

మొన్న మంతెనవారిపాలెం. సమ్మర్ స్కూలుకు వచ్చిన విద్యార్థుల వెంట, సి. ఐ. డీలు తగులు చున్నారు. పేర్లు అడుగుచున్నారు. ఎందుకయ్యా అంటే ఎంక్వైరీకి వచ్చిందని జవాబు. ఏమిటి? ఇలాంటి స్కూళ్లలో చదువరాదనా ప్రభుత్వ అభిప్రాయం? తక్షణం మీరీ విషయం చర్య దీసికోవాలి.

ఇట్లు,
లక్కరాజు వెంకట్రావు.
విజయనగరం.

* * * *

పోలీసుల నిర్లక్ష్య ప్రవర్తన

28—6—38 తేదీని నేను పెంపనుండి నరసాపురము వెళ్లినాను. సాయంత్రము 5½ గంటలకు కార్లస్టాండు దగ్గరకు వెళ్ళితిని. 70వ నెంబరు పోలీసు హెడ్ కానిస్టేబులు స్టాండులో షోడాషాపు దగ్గర నుండెను. ఆ సమయముననే W. G. O. నెం 351 రు గల బస్సు తణుకు వెళ్ళుచున్నది. ఆ బస్సులో 22 రు మాత్రమే ప్రయాణము చేయవలయును. కాని బస్సులో 29 గురు ప్రయాణీకు లుండిరి. బస్సును యజమానిగారగు రంగిశెట్టి అంజనేయులుగారు నడుపుచుండిరి. బస్సు వెళ్ళిపోవు సమయమున స్టాండింగులోని డ్రైవర్సు కొందరు హెడ్‌కానిస్టేబులుగారితో బస్సు ఓవర్ లోడ్ గా పోవుచున్నదని చెప్పిరి. కాని హెడ్‌గారు తనకు వేరే పని యున్నదయుని అందుచే ఓవర్ లోడ్ విషయము చూచుటకు తనకు వీలులేదనియు చెప్పిరి.

తరువాత నేనా విషయము దర్యాప్తుచేసితిని. దానినిబట్టి కొందరు డ్రైవర్సు యూనియన్ పెట్టుకొని ఓవర్ లోడ్ చేయరాదని నిశ్చయించుకొనిరట. అందుచే వారు ఆ హెడ్‌గారిని బ్రతిమాలిరి. కాని హెడ్‌గారు ఆపని నిమిత్తమే అచ్చట నియమింపబడినను, ఆ బస్సు విషయము ఓవర్ లోడ్ కేసుపెట్టక దానిని విడిచిపెట్టెను.

ఈ విషయము ఆలోచించినచో డ్రైవరు యూనియన్ పెట్టుకొని ఓవర్ లోడ్ చేయకపోయినచో పోలీసుల యొక్క నిరంకుశత్వమునకు వారణగియుండ నక్కరలేదు. కాని బస్సుల యజమానులకు కూడ పూర్వమంత లాభములు గిట్టవు. బస్సు యజమానియగు ఆంజనేయులుగారు ఓవర్ లోడ్ చేసినను హెడ్ కానిస్టేబులు కేసు పెట్టకపోవుటచే వీరు లాలోచియై ఈపని చేయుచున్నట్లు తోచుచున్నది. ప్రజల సౌకర్యార్థము డ్రైవరులందరు లా ప్రకారము సరిగా నడచుచున్నపుడు శాంతి భద్రతలను కాపాడుటకు గవర్నమెంటుచే నియమింపబడ్డ బాధ్యతగల హెడ్ కానిస్టేబులు ఇట్లు నిర్లక్ష్యముగా ప్రవర్తించుట వల్ల బీద ప్రజల పన్నులు వృధాగా ఖర్చుపెట్టబడుచున్నవి.

పూర్వమువలె గాక ఇప్పుడు కాంగ్రెసువారు మంత్రులుగా నున్నారు. శాంతి భద్రతలు కాపాడు విషయము వారిదైయున్నది. కాని ఈ పోలీసులు తమ పూర్వపు వాసనను విడుచునట్లు కాన్పించుటలేదు. అందుచే కాంగ్రెసువాదులమైన మనమందరము కాంగ్రెసు గవర్నమెంటు యొక్కయు. కాంగ్రెసు యొక్కయు ప్రతిష్ట నిలుపుటకును అమాయకులగు ప్రజలకు నిరంకుశాధికార వాంఛాప్రియులగు పోలీసు వారిచే అక్రమము. అన్యాయములు జరుగకుండ చూడవలసిన బాధ్యత మనదై యున్నది.

నరసాపురం మకాం 29-6-38 } ఇట్లు, భీమవరం తా॥ కాం॥ సహాయ కార్యదర్శి
కృత్తివెంటి వెంకటేశ్వర్లు.

* * * *

తూర్పు గోదావరి జిల్లా ఆర్థిక రాజకీయ పాఠశాల. రాజమండ్రి.

నేర్పబడే విషయాలు;

కాంగ్రెసు చరిత్ర - రైతు, కార్మిక, యువజన, మహిళా, వ్యవసాయ కూలీ, సోషలిస్టు ఉద్యమాల చరిత్రలు - నిర్మాణ సమస్యలు - దైనందిన కార్యక్రమం - కార్మిక కర్షక చట్టాలు - ఆర్థిక శాస్త్రము - ప్రపంచ రాజకీయాలు - రాజకీయ విజ్ఞానము - జీవశాస్త్రము - మానసిక శాస్త్రము - తత్వ శాస్త్రము - స్థానిక సంస్థలు - జర్నలిజం - విప్లవ చరిత్రలు - సామ్రాజ్యవాద యుద్ధాలు - సంస్థానాలు - మినహాయింపు ప్రదేశాలు - ఫెడరల్ రాజ్యాంగ విధానం - జాతీయైక్య సంఘటనా విధానం - ప్రథమచికిత్స - వ్యాయామక్రీడలు.

జూలై 15వ తేదీనుండి పాఠశాల ప్రారంభింపబడును. ప్రత్యేక విషయాల గురించి అకుంఠితమైన కృషి చేసిన మహా తత్వ విజ్ఞానవంతులచే ఉపన్యాసములచే నుదహరించిన ప్రత్యేక విషయాలు బోధింపబడును. కల్లోలంగా ఉన్న నేటి భారతదేశం అన్ని విధాలా అభివృద్ధి పొందాలంటే, రాజకీయ విజ్ఞానం ఎంత అవసరమో సహృదయులకు తెలుసు. తగినంత ఉత్సాహం. కార్యదీక్ష ఉండి, చలిత దృక్పధంతో పనిచేసే కుతూహలం గల యువకులు నేడు ఎంతో మంది ఉన్నా, వారికి క్రమశిక్షణ, సిద్ధాంతాలపై నిర్మింపబడిన కార్యక్రమం వారికి ఇచ్చే పాఠశాలలు కొరతగా ఉన్నవి. ఆంధ్ర దేశంలోని అన్ని సంస్థలూ యీ ఉద్యమానికి తగినంత చేయూతనిచ్చి సాధారణ శాలా నిర్వహణానికి తోడ్పడతారని ఆశించుచున్నాము.

ఖండాంతరాల్లో రాజకీయ విజ్ఞానం అయిదు సంవత్సరాలు ప్రత్యేక కృషి చేసి, విదేశాలలో రాజకీయ పాఠశాలలు నడిపి, అంతర్జాతీయ రాజకీయాలు జీర్ణించుకున్న కామ్రేడ్ సి. వి. కృష్ణారావుగారు ప్రధాన అధ్యాపకులుగా నుందురు. ఉత్సాహవంతులు, దీక్షాపరులునగు 50 మంది యువకులు, యువతులు పాఠశాల్లో చేర్చుకో బడుదురు. ఇతర జిల్లాల వారు 15 గురకు మించకుండా తీసికోబడుదురు, స్త్రీలకు ప్రత్యేక సదుపాయములు చేయబడును.

జూలై 8వ తేదీవరకు దరఖాస్తులు అంగీకరింప బడును. బస, భోజన, ఫలహార సదుపాయములకు రూ. 8-0-0 తీసికోబడును. బస, భోజనాదులు అవుసరములేక పాఠశాలకు వచ్చు వారినుండి రూ. 2-0-0 తీసికోబడును.

దరఖాస్తులు, రుసుము, జూలై 8వ తేదీ లోగా యీ క్రింది చిరునామాకు పంపవలెను.

ఇట్లు.
పుసులూరి కోదండరామయ్య.
1—7—1938 ఆర్గనైజరు
ఆర్థిక రాజకీయ పాఠశాల
C% తూ. గో. జిల్లా రైతు సంఘం ఆఫీసు.
రాజమండ్రి.

* * * *

తూ॥ గో॥ జిల్లా కాం॥ సో॥ పార్టీ కార్యవర్గ సమావేశము

1—7—'38 తేదీ శుక్రవారం రాత్రి 8 గం॥లకు రాజమండ్రిలో కామ్రేడ్ పి. సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగినది.

సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా అంగీకరించబడినాయి

(1) కామ్రేడు రావు వెంకటజగ్గారావుగారు వరుసను 3 సమావేశాలకి హాజరు కానందున ఏర్పడిన ఖాళీ స్థానానికి కామ్రేడు సి. వి. కె. రావుగారిని కార్యవర్గ సభ్యున్నిగా ఎన్నుకొనడమయినది.

(2) జూలయి. ఆగస్టు నెలలలో రాజమండ్రిలో జరుగబోయే తూ॥ గో॥ జిల్లా ఆర్థిక రాజకీయ పాఠశాలకు విద్యార్థుల్ని పంపియు. ధనము వసూలుచేసియు, సహాయపడ వలసినదిగా పార్టీ సభ్యుల్ని కోరడం అయినది.

(3 4 తీర్మానాలు పౌరస్వత్వ హక్కుల పేటీలో)

* * * *

"యావదాంధ్ర యాత్ర"

"ఆంధ్రరాష్ట్రం మన జన్మహక్కు"

రాష్ట్రాభిమానులతో సంప్రదించడానికి ఆంధ్ర యాత్రచేయదలచినాను

ఆంధ్ర రాష్ట్రం ఎట్లాగైనానరే సంపాదించవలెననే కుతూహలం ఆంధ్రులలో ప్రజ్వరిల్లియున్నది, కాంగ్రెసును వదలి శిద్ధామని కొందరు, రాజీనామాల పరంపరలతోనని కొందరు, బహిష్కారంతోనని కొందరు, రాయబారాలతోనని కొందరు, తీవ్రోద్యమంతోనని కొందరు తలకొక మార్గం చూపుచున్నారు

ఈ భావాలకు కార్యసాధన మేమిటో. ఆ యా కార్య సాధనలకు కార్యక్రమము లేమిమో అట్టి కార్యక్రమములను అనుసరించుటానికి ఎందరు సంసిద్ధులై యున్నారో తెలిసి కొనుటకు అట్టివారితో పరిచయ భాగ్యం కలిగించు కొనుటకు యావదాంధ్ర యాత్రనుచేయ సంకల్పించితిని, తమ తమ సలహాల నివ్వదలచినవారు, సంప్రదించుట కనుమతించువారు. నా అభిప్రాయములు బహిరంగ సభల మూలముగా గాని, మిత్రులతో సమావేశ మూలమున గాని సంప్రదించ దలంచినవారు. ఆంధ్రరాష్ట్రము వాంఛించు సంస్థలు, సంఘములు, సమాజములు, వ్యక్తులు, గ్రంథాలయములు, నాతో నుత్తర ప్రత్యుత్తరములు జరుప ప్రార్థన

నా యాత్ర జూలైనెల 14 తేదీ ప్రారంభింప దలచినాను ప్రథమమున దక్షిణాంధ్రము. తరువాత పశ్చిమాంధ్రము, అటుపై ఉత్తరాంధ్రము. అటుపై నైజాం, బర్మా మొదలగు రాష్ట్రేతరాంధ్రము సందార మొనర్ప దలంచినాను, జిల్లాకు కనీసము పది స్థానములైనను సందర్శింపదలచితిని, రాష్ట్రాభిమానులు ఆయా స్థలముల సహాయపడ ప్రార్థించుచున్నాను

సత్తెనపల్లి 20-6-38 } ఇట్లు తమ విధేయుడు. వావిలాల గోపాలకృష్ణయ్య
సభ్యుడు, ఆంధ్రమహాస్థాయీ సంఘము: కార్యదర్శి, ఆంధ్రమండలి సహాయ కార్యదర్శి అంధ్రదేశ గ్రంథాలయ సంఘము.

* * * *

స్త్రీల పాటలు వ్రాయు కవులకు మనవి.

కృష్ణా జిల్లా మహిళా సంఘము తరపున స్త్రీల పాటలు వ్రాయించ నుద్దేశించి మంచి మంచి పాటలకు బహుమతు లిచ్చెదమని లోగడ ప్రకటించి యుంటిమి. స్త్రీ వుద్యమము నందు అభిమానముగల ఈ దిగువ వ్యక్తులు మేము కోరిన ప్రకారం పాటలు రచియించి పంపియున్నారు. ఇంకనూ పంపదలచు వారు జూలై నెలాఖరులోగానే పంప ప్రార్థన.

జూలై నెలాఖరులోగా రాని పాటలకు బహుమతు లివ్వబడవు.

సదరు పాటలకు బహుమతుల నిర్ణయము నవశక్తి పత్రికా సంపాదకులు కామ్రేడ్ మద్దూరి అన్నపూర్ణయ్యగారి సమక్షమున జరుగును.

ఇంతవరకు పాటలు పంపినవారి పేర్లు (1) డాక్టరు కొండేపూడి వెంకట చలపతిరావు (2) బత్తుల సీతయ్య (3) కంచెర్ల వెంకట హనుమయ్య (4) కాళే విశ్వం (5) పోలంరెడ్డి బుజ్జమ్మ (6) కామ్రేడ్ శెట్టిపల్లి (7) కోదండ రామశాస్త్రి (8) కాట్రగడ్డ రాజగోపాలరావు గార్లు.

29—6—38. గుడివాడ } ఇట్లు, వ॥ సీతామహాలక్ష్మమ్మ అధ్యక్షురాలు. కృష్ణా జిల్లా మహిళా సంఘం

రాజకీయాలనుండి విద్యార్థులను తరుముట హానికరం

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు

> మద్రాసు ప్రభుత్వ ప్రకటనతో విద్యార్థులలో అలజడి హెచ్చింది. దీనిని [illegible]గా గాని, అప్పుడే విద్యార్థుల పై దాడి అచ్చటచ్చట సాగింది. హాస్టల్సులో, [illegible]లలో, నిబంధనలు, కట్టుబాట్లు, బిగింపులు జాస్తి అయినవి. ఈ నిర్బంధములు [illegible] ర్థులను మరింత రెచ్చగొట్టుతాయంటే విపరీత మేమీలేదు. ఆ యా స్థానిక [illegible] గ్రెసు, ప్రజా సంఘాలన్నీ విద్యార్థుల కష్టాలను రూపు మాపడానికి పూనుకోవాలి. [illegible] తే ఇప్పి విపరీత సంఘటనలకు విద్యార్థులే బాధ్యులని నిందించుట భావ్యం [illegible].
>
> —సంపాదకుడు.

సోషలిస్టుల తీర్మానము

1937 నవంబరు 23వ తేదీన పాలకొల్లులో జరిగిన [illegible]య ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ [illegible]లో "మద్రాసు ఎడ్యుకేషనల్ రూల్సు 8వ అధ్యాయము విద్యార్థుల రాజకీయ విజ్ఞానమునకు చాల అభ్యంతరముగాను. వారి [illegible] స్వాతంత్ర్యమునకు భంగకర[illegible]గాను ఉన్నది గాన అట్టి నియమములలో [illegible] ఆ అధ్యాయమును రద్దు చేయవలసిన[illegible] మద్రాసు ప్రభుత్వమును [illegible]చున్నారు" అను తీర్మానము ప్రబల[illegible]ముగా [illegible]నించబడ్డది. ఆనాటినుంచి ప్రజా[illegible] యొక్క నష్టపరంపరలను పోగొట్టుటే పరమావధిగా భావించిన కాంగ్రెసువారు [illegible]లో ఉండవని అనేక సభలలో తీర్మా[illegible] కావించబడ్డవి. ప్రభుత్వానికి దోలెడు [illegible]లు పంపుకో బడ్డవి. విద్యార్థులంతా వాపో[illegible] ఎప్పుడు వస్తుందా "మనల నుద్ధరించే [illegible]" అని.

ప్రభుత్వ ప్రకటన

ఆందోళనా ఫలితంగా 1938 మే 19వ తా॥ [illegible]గా "8వ అధ్యాయంలో మార్పు" అని ప్రభుత్వ ప్రకటన పడింది. విద్యార్థులం [illegible]లయ్యారు. నిరాశ, నిస్పృహ చెం[illegible] కొట్టినందుకు ఏమిపురాలేదట గాని [illegible]కోతలు హేళన చేస్తుందేమోనని ఏమిపు నష్టోంద"ని సామెత ఒకటున్నది. ఆల్లానే కోటి విద్యార్థులు బొంబాయి రాజధానిలో ఆందోళన గావించి విద్యార్థుల రాజకీయ ప్రవేశా[illegible] కనువయ్యేటట్లు చట్టాన్ని మార్పు చేయి[illegible]కొంటే. అచ్చటి ప్రధాన మంత్రి ఖేరు "విద్యార్థులు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొ[illegible] తప్పక మన గమ్యస్థానాన్ని చేరగ [illegible] ఉద్బోధ చేస్తుంటే మద్రాసు రాజధా[illegible] విద్యార్థులెంత ఆందోళన చేసినా "రాజకీ[illegible] పాల్గొనటానికి వీలులేద"నే చట్టాలు [illegible]తున్నాయి. మద్రాసు ప్రధాని "విద్యా[illegible] రాజకీయాలలో పాల్గొనవలసిన అవసరం ప్రస్తుతం భారతదేశానికి లేద"ని చాటట పరు[illegible] అక్కడా కాంగ్రెసు మంత్రివర్గమే. [illegible] కాంగ్రెసు మంత్రివర్గమే. అక్కడ [illegible], ఆ ఉద్బోధ, యిక్కడ యీ[illegible] [illegible] మంత్రము. ఇదేమి రాజనీతో [illegible].

నాయకుల ఉద్బోధ

[illegible] సత్యాగ్రహ సమరంలో మహాత్మా గాంధిగారు "విద్యార్థులు [illegible]

మంలో పాల్గొనాల"ని అనేక హెచ్చరికలు కావించారు. అఖిల భారత విద్యార్థి మహాసభా ధ్యక్ష పీఠమునుండి సరోజినీ, నెహూౄలు "విద్యార్థులు రాజకీయములలో పాల్గొనితీరాలి" అని చాటినారు. నిరుడు నవంబరు 5వ తారీఖున మితవాద నాయకుడును, రిటైర్డు హైకోర్టు జడ్జి యును అగు సర్ వజీరు హుస్సేను "విద్యార్థులు స్వాతంత్ర్యమునకై ప్రయత్నింపదగును. జీవింపదగును, మరణింపదగును" అని ఢిల్లీ విద్యా విషయక మహాసభను ప్రారంభిస్తూ గర్జించారు. సుభాస్‌బాబు అనేక పర్యాయములు విద్యార్థులు రాజకీయములో పాల్గొనిననే గాని దేశమునకు ముక్తిలేదని ప్రకటనలు చేశారు. ఈ విధంగా కాంగ్రెసువారూ, మితవాదులు కూడా విద్యార్థులకు రాజకీయములందు హక్కున్నదని చాటుతూంటే మన మంత్రి వర్గము యీ విధంగా చేయటం కడు శోచనీయము. చైనా, స్పెయిన్, ఫ్రాన్సు మొదలైన దేశాలలో విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొని దేశాభివృద్ధికి తోడ్పడ్డ సంగతి మన మంత్రివర్గము మరచెను కాబోలు.

ఆందోళన

గత ఎసెంబ్లీ ఎన్నికలలో విద్యార్థులు యే విధంగా రాత్రింబగళ్ళు కష్టించినారో శాసన సభ్యులకు తెలియనిదికాదు. ఆయా జిల్లా కాంగ్రెసు సంఘములకు ఎట్టి తోడ్పాటు నిచ్చినది వేరుగా చెప్పనక్కరలేదు. నూతన ఓటింగు పద్ధతి ప్రకారం తామంతా ఓటర్లు కావడం వల్ల ఎన్నికలలో పాల్గొనాల్సిన అవసరం ఉందని గ్రహించి తాముకూడా కాంగ్రెసు ప్రభుత్వమే ర్పడటానికి చేతనైనంత ప్రయత్నిస్తే తమ కనీ సపు కోర్కెలైనా నెరవేరకపోవునా అని ఆశ పడ్డారు. కష్ట పరంపరల ననుభవించి కాంగ్రెసు జయదుందుభులను మ్రోగించటంలో భాగస్వాములయ్యారు. ఇది గుర్తించియే కొన్ని జిల్లా, తాలూకా కాంగ్రెసు సంఘములవారు 8వ అధ్యాయం రద్దు చేయాల్సినదిగా ప్రభుత్వానికి విన్నవించారు. రాష్ట్ర కాంగ్రెసు సంఘం కూడా సిఫార్సు చేసినట్లున్నది. (సరిగా తెలియదు) కాని ఫలితం యిట్లుండునని ఏనాడూ ఊహించ లేదు. ఆ చట్టములోని పదములను మార్పుచేసి తిమి కదా అని మంత్రివర్గము సంతోషించిన సంతోషించవచ్చు కాని ఫలితం మాత్రము మామూలే. శిక్షింపబడ్డ వారిని కాలేజీలలో ఎట్టి అనుమతి లేకయే చేర్చుకోవచ్చునని మార్పుటచే అదనంగా వచ్చు లాభమేమియు లేదు. వెనుకటి చట్ట మమలులో నున్నపుడే ఎంతమందికో ఎట్టి ఆటంకములు లేకయే కాలేజీలలో ప్రవే శము నిచ్చియున్నారు. విద్యార్థులు రాజకీయము లందు పాల్గొనరాదనునది రెంటిలోనూ సమానమే. ఇదే విద్యార్థులు మిక్కిలి వాపోవలసిన సమస్య. ఈ విషయమై గట్టి పట్టుదలతో తీవ్రమైన ఆందోళన రేకెత్తించిన గాని మన కోరిక సిద్ధించదు. విద్యార్థులకు తోడుగా ప్రజాసామాన్యం కూడా తీవ్రమైన ఆందోళను లేపి మంత్రి వర్గమునకు కర్తవ్యమును తెలియజేయ వలెను. ప్రజాభిప్రాయాని కనుకూలంగా కాంగ్రెసు ప్రభుత్వం తప్పక ఆ చట్టాన్ని రద్దు చేస్తుందని విద్యార్థుల ఆశ. కాన ప్రతి విద్యార్థి సంఘమూ, విద్యార్థియూ యీ క్రింది కార్యక్రమాన్ని వెంటనే కొన సాగించాలి.

(1) ప్రజల బహిరంగ సభలు జరిపి చట్టాన్ని రద్దు చేయాల్సిన ఆవశ్యకత తెలియజేయుట.

(2) తీర్మానముల గావించి ప్రభుత్వమునకు మహజర్లు పంపుట.

(3) స్థానిక కాంగ్రెసు సంఘముల ద్వారా (తాలూకా, జిల్లా రాష్ట్ర సంఘములు) సిఫార్సులు చేయించుట.

యీ కార్యక్రమమునే జూన్ 1వ తారీఖున మంతెనవారిపాలెంలో సమావేశమయిన ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి సంఘమువారు సూచించి యున్నారు. కాన యీ ప్రకారము సక్రమమైన ఆందోళనము తీవ్రగతి నడిపించినచో మన ఆశ యము సిద్ధింపక ఏమగునో చూతము.

విద్యార్థులపై దాడి

బందరు హిందూ కాలేజి ప్రిన్సిపాలుగారు నాపై మరియుద్దరు విద్యార్థులపై విచిత్రచర్య గైకొని కళాశాల నుండి వెడలగొట్టిరి. నేను ప్రిన్సిపాలుగారిని ప్రత్యేకముగా కలిసి కొంటిని. నేను అచ్చుపని వారల సంఘములో తీవ్రముగా పనిచేయు చున్నాననియు, గడచిన సం॥ కళాశాల సమ్మెకు నేను కారణమనియు సమ్మెలందు నాకు మిక్కిలి ప్రీతినియు ఆరోపణచేసి నన్ను కళాశాలనుండి వెడల గొట్టిరి.

ఇక్కడ పూర్వం జరిగిన గాథ కొంచెము వ్రాసినసర్వ విషయములు అవగాహన మగును.

పూర్వం నుండి రామా అచ్చు ప్రెస్ యజమానులు, ప్రెస్ కార్మికుల జీతములు బహు స్వల్పము ఐనప్పటికి, ఆ జీతములు సక్రమముగా ప్రతినెల ఇవ్వబడక బకాయలు పడినవి. ప్రెస్ పనివారలు 7వ తారీకులోగా జీతము కోరుచు. సంవత్సరమునకు 15 రోజులు కాజుయల్ లీవు కోరిరి. వీటిలో దేనిని యజమాను లంగీకరించ లేదు. అందువలన పనివారలకు సమ్మె అనివార్యమైనది. పనివారలకున్న కష్టముల నివారించుకొనుటకు సమ్మె జరిగినదని సర్వజన విదితము. ప్రిన్సిపాలు గారు నేను చేయించితి నని నాపై చేసిన వాదము నిరాధారము.

మా కళాశాలలో సమ్మె జరుగుటకు పూర్వము మాకు రావలసినవి కావలసినవి మొత్తము పంద్రెండు కోర్కెలను నివేదించుచు ప్రిన్సిపాల్‌గారికి ఒక పత్రమును పంపితిమి. వారు వాటి నంగీకరించని కారణముద మేము సమ్మె చేయుటకు అనివార్య మైనది. వారము రోజులలో సమ్మె దిగ్విజయముగా అంతమైనది. మేము కోరిన విధముగా సైకిల్ షెడ్ నిర్మించుచుండిరి, ప్రత్యేకముగా ఒక మేడపై ప్రైపును పెట్టిరి. డబ్బిచ్చి డబ్బారేకుల నీరు త్రాగు దశ పోయినది. ఇంతమంది విద్యార్థులు చేసిన సమ్మె జయముగా జరిగి నప్పటికి, ఇంకను తాను సమ్మె అశాస్త్రీయమని చెప్పుచున్నారు. ఏమి వింతంతవాదము! అవసరమని అంగీకరించి మాకు విజయచిహ్నములుగా, ప్రిన్సిపాల్‌గారి అపజయ చిహ్నములుగా నెలకొల్ప బడిన సైకిల్ షెడ్డు, పైపులు నిర్ణయించవా! సమ్మె కారణమున ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని ఏమి చర్య గైకొన బడదని జిల్లా కలెక్టరు, జిల్లా సూపరింటెంటు ముందు వాగ్దానముచేసి, మా పత్రములో వ్రాసియిచ్చిన షరతు ఏమైనది?

నాకు యిప్పుడు కాండక్టు సర్టిఫికెటిచ్చుటకు నిరాకరించిరి. నేను మూడు సంవత్సరముల నుండి అనుభవించుచున్న సగము జీతము గురించి వ్రాయుట ఆచారము కాదనిరి. ఆంగ్లమునందు, తెలుగునందు ఇతర కాలేజీలయందు మేము పఠింపని పుస్తకములను కొన్ని జూనియర్‌లో జరిగినవి. ప్రిన్సిపాల్‌గారు సంఘములో పాల్గొనువారిని, సత్యమును, ధర్మమును వెలిబుచ్చు విద్యార్థులపై చర్యలు మితిమీరుచున్నవి. వెనుక మద్రాసు మంత్రివర్గము తమ ప్రకటనలతో ఇట్టి వారిని సమర్థించుచున్నది. విద్యార్థులను సంకుచిత పరచుచున్నది. మద్రాసు ప్రభుత్వమువారింక చేసిన ప్రకటనలను ఉపసంహరించుకొని ప్రిన్సిపాల్‌గారు వింత వాదములను, వింత చర్యలను కట్టిపెట్టించవలెను. విద్యార్థులు వందలకొలది సంఘములందు చేరి మన ఉద్యమమునకు గొప్ప శక్తిని కలుగజేసి ప్రతిఘటకులను ధైర్యముతో నెదుర్కొనవలెను.

ఇట్లు,
పరుపిళ్ళ అప్పలస్వామి.
బందరు పట్టణ విద్యార్థి సంఘ కార్యదర్శి.

బాబోయ్! జీతాలబాధ!!

కళాశాలలలో ఈ మధ్య జీతాలు హెచ్చించారు. ఇది సరికాదని, తమ నిర్ణయం మార్చుకోవాలని విద్యార్థులు గత నెల 22 వ తేదీ లందు రాయబారం వెళ్లారు విద్యామంత్రి వద్దకు.

ఆంధ్ర విద్యార్థుల ఫెడరేషన్, రాయలసీమ విద్యార్థి సంఘం, మద్రాసు విద్యార్థుల సంస్థల తరపున రాయబారం నడిచింది.

పి. రామచంద్రారెడ్డిగారు (మద్రాసు విద్యార్థి సంఘ కార్యదర్శి) నాయకత్వం వహించారు. చదువులు ఇంతకన్నా చౌకగా ఉండటానికి బదులు, జీతాలు హెచ్చించడం భావ్యంకాదని రాయబారవర్గం మంత్రివర్గాన్ని కోరారు

దీర్ఘంగా ఆలోచించే ఈ పని చేశామని, ఇక మార్చడానికి వీలులేదని, మంత్రిగారు సెల విచ్చారు.

విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనువిషయమై ప్రభుత్వ ప్రకటన విద్యార్థులను కలవర పరుస్తున్నదని రాయబార వర్గం మంత్రిగారికి తెలియజేశారు.

విద్యార్థులు రాజకీయ పార్టీలందు, కార్య నిర్వాహక వర్గములందు, సభ్యులుగా ఉండ రాదని ప్రభుత్వ ప్రకటనలో ఉన్నది కాని, ఆయా పార్టీలందు సభ్యులై, తమ ఇష్టప్రకారం ఓటు చేయవచ్చునని ప్రత్యుత్తరం విద్యా శాఖామాత్యులు సెలవిచ్చారు.

ఆంధ్రదేశంలో జమీందారీ దౌర్జన్యం

తుంటరులు స్వేచ్ఛగా విహరిస్తున్నారు

దాదాపు 2 వారాలు ఆంధ్రదేశంలో సంచారము చేసిన పిమ్మట అఖిల భారత రైతుసంఘ కార్యదర్శియగు ఇందులాల్ యాజ్ఞిక్ గారీ క్రింది స్టేటుమెంటు నొసంగిరి.

"మదనపల్లి రైతాంగ విద్యాలయంలో కొన్ని ఉపన్యాసము లొసంగిన పిమ్మట క్షామదేవత తాండవించుచున్న రాయలసీమలోను, జమీందారీ దౌర్జన్యాల కాకరమైన కష్ణాజిల్లాలోను కొలది రోజులు సంచారము చేసితిని. ఆ ప్రదేశాలలోని రైతులయు, వ్యవసాయ కూలీలయు కష్టాలు చెప్పనలవి గాకున్నవి.

రాయలసీమ తరతరాలనుండి కరువుకాటకాలకాటపట్టు. వర్షాలు తక్కువ. కాలవలులేవు నిరుటినుండి వర్షాలు అసలేలేవు. ఫలితంగానేడు 500000 పైగా దీనులగు ప్రజలు 4.5 నెలల నుంచీ కరువు సహాయపు పనులవల్ల పోషింపబడుతు న్నారు.

గుత్తి, తాడిపత్రి, బళ్ళారి దాపునున్న కొన్ని కరువునివారణ తావులను చూసాను. వాటిలో పెద్దలు, బాలురు, స్త్రీలుకూడా పగలల్లా చెమటోడ్చి కష్టబడ్డా 0-0-6 మొదలుకొని 0-1-6 వరకుమాత్రమే కూలి ఇవ్వబడుచున్నదని విని దిగ్భ్రాంతుడ నైతిని. ఈ అత్యల్పమగు కూలితో తమపొట్ట పోసికొనుటకు దుర్భరంగా ఉన్నదని. వెన్నుముక కంటిన డొక్కలతో వీరు నాచుట్టూ మూగి గోలపెట్టారు

మనిషిపుష్టికి ఎంతతిండికావాలో సర్జను జనరలు చెప్పింది నాకుగుర్తే. కాబట్టి కూరలు ఎంతపెట్టికొంటారని ఆ క్షామ పీడితుల్ని అడిగాను. "కూటికి కావల్సిన జొన్న గింజలకే మాకూలి చాలనప్పుడు ఈ కూరలకు దమ్మిడీయైనా కన్నుపెట్టగలమా" అని వాపోయారు.

గుడ్డపీలికలు చుట్టుకొనియున్న ముసలమ్మలు మరీగోల పెట్టేవారు. వారివెనకాల స్త్రీలు, యావ్వనులు, బాలురు జాలి కల్గించే చూపులతో నిలబడి వుండేవారు. వీరికి అర్జంటుగా కావలసిన దేమిటని అడిగాను. చింపిరి జుట్టును పైకెగరేసి "చూడు, తలదువ్వు కుంటానికి నూనెకావాలి" పిమ్మట చింకిరి గుడ్డలను చూపి "గుడ్డ లిప్పించండి, బాబూ" అనేవారు.

కూలీ ఎందుకెక్కువ ఇవ్వరని ఆ కరవు అధికారుల్ని అడిగాను. కృతయుగపు కరవుచట్టాన్ని చూపించి అంతకన్న ఎక్కువ ఇవ్వటానికి లేదని చెప్పారు. ఆచుట్టు పక్కల దొరకు ధాన్యాలకల్లా చవుకన్ను, మోటున్ను అయిన ధాన్యపు ధరలబట్టి ఈ కూలీ నిర్ణయింపబడుతుంది. జొన్నలు రూపాయికి 14 సేర్లు కాబట్టి రోజుకు మగవానికి 0-1-6 స్త్రీకి 0-1-3 బాలునికి 0-1-0 చొ॥ హెచ్చుకూలి ముట్టుతుంది. దయార్మ భిక్షంగా ఇచ్చే ఈ కూలికూడా ఇచ్చిన పనిలో 5వ వంతుకు తగ్గించేస్తే 0-0-3-కి కూడా తగ్గుతుంది.

ఈవిధంగా ఈ దౌర్భాగ్యపు కరువుచట్టం ప్రజలను జీవన్మృతుల జేస్తోంది. హంతకులకన్న, పశువులకన్న అధమంగా చూస్తోంది

బళ్ళారిలో కరువుచట్టాన్ని సపరిస్థానికి ఏర్పడ్డ కమిటీ సభ్యుని ఒకరిని కల్సుకొని తాత్కాలింగా ఉపశమనము కొరకు కొన్ని సూచనలు చేయరాదాయని అడిగాను. ఆయన తాపీగా రోజుకు ఒక కానీకూలి ఎక్కువజేస్తా మన్నారు. కాని ఆకానీయైనా ఇంకా యివ్వబడుట లేదు.

తాడిపత్రివద్ద కోమలి గ్రామంలో ఒక గుడ్డి ముసలమ్మ వచ్చి తనకురోజూ యిచ్చే 0-1-0 డబ్బులూ తహశీల్దారు ఇవ్వ నన్నాడనియు, కావలసివస్తే కరువు సంతర్పణలకు పోవలసినదని అన్నాడనియు చెప్పి గోలకెత్తింది. కాంగ్రెసు హయాములోకూడా ముసలమ్మలను ఏడ్పించే దుర్మార్గులగు ఆఫీసర్లు ఉండటం మన దౌర్భాగ్యం కాదా?

జమీందారీ ప్రదేశాలలో.

ప్రొఫెసర్ రంగా, వాసుదేవరావు మొ॥రైతు నాయకులతో మరి ఇతర కాంగ్రెసు నాయకులతోను కృష్ణాజిల్లా జమీందారీలలో 4 రోజులు సంచారం చేసాను. కొంతమంది తుంటరులు జట్లు జట్లుగా గ్రామాల వెంబడి తిర్గుతూ అల్లరి చేస్తున్నారనియు, ప్రజలను కొడుతున్నారనియు మా సభలనుకూడా చెడగొడ్తారనియి మాకు ముందుగానే తెలిసింది. కాంగ్రెసు ప్రభుత్వం నియమించిన జమీందారీ విచారణ సంఘం ముందు ధీమాతో సాక్ష్యమిచ్చి నందుకు గాను కొల్లి బుచ్చయ్యయను మోతుబరి రైతును చావగొట్టగా ఆతడిప్పుడు తిరువూరు ఆస్పత్రిలో చికిత్స నందుచున్నాడని వినియున్నాము.

రెండు సభలు జర్గిన పిమ్మట తిరువూరు వెళ్ళి బుచ్చయ్యను చూశాము. అతని ఎడమ భుజము, ముంజేయి, కుడికాలు కట్లు కట్టబడి యున్నాయి. అయినా లేచి తన దుస్థితినిగూర్చి చెప్పారు. ఊళ్ళో ఎక్కడనో గలభా జర్గుతోందని బయటకు రాగానే తుంటరుల జట్టు ఒకటి మీద పడ్డదనీ, ఒక అరడజను లాఠీలు తలపై బడ్డాయనీ, కాలు, చేయి విరిగిందనీ, తన కేకలు విని గ్రామస్థులు పరుగెత్తుకొని రాగా తాను వారిని శాంతపర్చితిననీ బుచ్చయ్యగారు మాతో చెప్పారు.

అప్పటికి 15 రోజులైనా జమీందారు గాని, జమీందారు మనుష్యులు గాని అరెస్టు కాబడలేదను విషయమును విని దిగ్భ్రాంతుడనైతిని. కొన్ని ప్రదేశాలలోనికి రాకూడదని గంపలగూడెం జమీందారు పైననూ, మరి కొందరి పైననూ ఈ నెల మొదట్లో 144 సెక్షను ప్రయోగింప బడింది. (జిల్లా కలెక్టరు 19వ తా॥ చిట్టేల వెళ్ళి చూసిన పిమ్మట ఈ 144 వ సెక్షను మరింత బిగించబడింది. —సం॥) ఆయనకు తగిలిన ఒక్కొక్క దెబ్బయు జమీందారీ విధానమునకు ఒక్కొక్క సుత్తి పెట్టు అనియూ, తుంటరులు శిక్షింపబడుటకు మేము చేయదగినంత చేయుదుమనియు బుచ్చయ్యగార్కి ధైర్యము పల్కి వెడలితిమి.

తర్వాత బుచ్చయ్యగారి గ్రామం చిట్టేల వెళ్ళాము. జమీందారీ దౌర్జన్యంచే ప్రజలు భయభ్రాంతులై యుందురని భావించాము. కాని యావత్తు "జమీందారీ విధానం నశించాలి."మొదలగు నినాదాలతోను, గంభీరమగు గొంతుకలతో పాడు పాటలతోను ఎదుర్కొని స్వాగతమిచ్చింది. నాల్గు వీధులు తిరిగి బుచ్చయ్యగారి యింటికి చేరాము. వాలంటీర్ల పాటలు చెలరేగాయి, భజనలు సాగాయి.

మరునాడు ఉదయం బ్రహ్మాండమగు సభ జర్గింది. నేను, ఆచార్య రంగా, తుంటరుల దౌర్జన్యాన్ని గూర్చి, పోలీసుల నిర్లక్ష్యతను గూర్చి, కాంగ్రెసు పెత్తందార్లయు, మంత్రులయు నిరాదరణను గూర్చి ఖండించాము (జిల్లా కాంగ్రెసు నాయకులు, కమిటీకి సంపూర్ణంగా తోడ్పడ్డారు. యాజ్ఞిక్‌గారి భావం రాష్ట్ర కాంగ్రెసు పెత్తందారులు కాబోలు— సం.)

పిమ్మట 3 రోజులు జమీందారీ ప్రదేశాలలోనే సంచారం చేసాము. ఎక్కడకు పోయినా జమీందార్ల దౌర్జన్యాలు గూర్చిన వార్తలు, నానాటికి విజృంభించుచున్న రైతుల ప్రతిఘటన గోచరించింది. ఎక్కడ చూచినా, రైతాంగ విద్యాలయం, సోషలిస్టు పాఠశాలలో తర్ఫీదు పొందిన విద్యార్థులు గ్రామాలలో నివాస మేర్పర్చుకొని లైబ్రరీలు, పఠనాలయాలు నడుపుట, రైతు జాతీయగీతాలను పాడుటను నేర్పుట, గ్రామాలలో నూత్నజీవనానికి బీజాలను వేయుట చూశాము.

ఈ చక్కటి కృషి నిరాఘాటంగా సాగి, రైతు పోరాటాలుగా పరిణమిస్తే, ప్రభుత్వ జమీందారీ విచారణ సంఘం యొక్క నిర్ణయాలు ఏవైనా జమీందారీ విధానం యొక్క చరమదశ సమీపంలోనే ఉన్నది.

కత్తిరింపులు

....రైతు లిప్పుడు నాల్గు మొగములతో (కాంగ్రెసు, జస్టిస్, సామ్యవాద కార్మిక-కర్షక) నడచు చుండుటచేతను, వీనిలో నే మూడు మొగములనో యూడ గొట్టవలసిన యవసర ముండుటచేతను, అట్టి పనికి నింతకన్నను నుచితమగు నదను దొరకదను గాఢమగు నమ్మిక చేతను, బెట్టు చేయకుండ నూకొట్టితిని. ఈ పదవికి నేను తగుదునా తగనాయను యోచన నన్ను బాధించలేదు.

* * *

పెద్దమనుష్యులగు రైతుల నందరిని రమ్మని గోరియుంటిమి. పెద్దమనుష్యలయిన వారందరు వత్తురని మా విశ్వాసము. రానిచో మాత ప్పేమియు లేదు....

[పోతవరం లంకలో జరిగిన ఆంధ్రరాష్ట్ర ప్రత్యేక సభాధ్యక్షోపన్యాసములో త్రిపురనేని రామస్వామి చౌదరిగారు.]

★

"ఇండియాలో ఎచ్చటికి పోయినప్పటికీ. అతి బీదరికంలోఉన్న స్త్రీలుగాని, పురుషులుగాని ఉచితమైన వైద్యసహాయము, ఉచితమైన మందులు, ఉచితమైన పరుపులు, ఉచితమైన నర్సులు పొందగలుగు చున్నారు. అయినప్పటికీ బీదప్రజలకు ఇండియా ఏమియు చేయుట, లేదనే నింద మోపబడుచున్నది. గవర్నమెంటు తీసుకొనుచున్న శ్రద్ధవల్ల, ఇండియాలో కలరా, ప్లేగు, మశూచి చాలా అరుదుగా నున్నవి."

[ఇండియా గవర్నమెంటు ప్రతినిధి సర్ ఫిరోజ్‌ఖాన్‌నూన్ అను ఆయన జనీవా అంతర్జాతీయ కార్మిక మహాసభలో ఇచ్చిన ఉపన్యాసమునందలి ఒక భాగము.]

* * *

కలరావల్ల చనిపోయినవారి సంఖ్య

1935—36	....	59,605
1936—37	....	76,100

మశూచివల్ల చనిపోయినవారి సంఖ్య

1935—36	....	7,548
1936—37	....	46,267

నెమోనియావల్ల చనిపోయినవారి సంఖ్య

1935—36	....	41,938
1936—37	....	49,155

—ఇది బెంగాలు ప్రభుత్వ ప్రకటన.

★

సంయుక్త రాష్ట్రములలో యీ సంవత్సరం ఏప్రిల్ 1 మొదలు జూన్ 18వ తేదీలోగా కలరావల్ల 17,000 మంది మరణించిరి.

—ఇవి సంయుక్తరాష్ట్ర ప్రభుత్వపు లెక్కలు.

★

నిరుద్యోగం

"నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరించవలెనంటే, యీ దేశంలో అనేక పరిశ్రమలు వృద్ధిచెందవలెను".

— గిరిగారు

(హిందూ 30-6-38)

* * *

మే, 1938 నాటికి అత్యధిక పారిశ్రామిక దేశమయిన అమెరికాలో మొత్తం 1,03,10,000 మంది నిరుద్యోగులున్నారు.

వార్త— (హిందూ: 29-6-38)

★

"బ్రిటిషు ప్రభుత్వమొక పాము. నేను ఆ పామును ఆడించు ఒక గారడీవాడను."

—రాజగోపాలాచారిగారి మదరాసు ఉపన్యాసం నుండి.

* * *

"ఈ రోజున నేను మీతో కలసియున్నాను. కాని రేపు జైలులో ఉండవచ్చును."

—బొంబాయి ప్రధాన మంత్రి యొక్క సిమ్లా ఉపన్యాసం నుండి.

★

"చైనాలో మేమందరం ఐకమత్యంలో ఉందుము. ఆ దేశంలో అయిదు మతముల వారున్నప్పటికీ, ఒక మతము యొక్క అనుచరులకూ మరొక మతము యొక్క అనుచరులకూ ఏ మాత్రము కలహములు లేవు. చైనాయందలి మహమ్మదీయులకు, మహమ్మదీయేతరులకు ఎట్టి విరోధము లేదు.

ప్రతివాడూ, చైనాపై జపాన్ ఏ విధముగా దాడి సలుపుచున్నదో తెలుసుకొన్నాడు."

—చైనా నుండి వచ్చిన ప్రొఫెసర్ మహమ్మద్ ఇబ్-షా-కో-షి గారు బొంబాయిలో యిచ్చిన ఉపన్యాసంలో ఒక భాగము.

* * *

ఎం. ఏ. జిన్నాగారు కూడ అక్కడ హాజరై యుండిరి.

—[illegible]

సంస్థానములలో ప్రజల కడగండ్లు

ప్రాణములకు రక్షణ లేదు—పత్రికలకు స్వాతంత్ర్యం లేదు—అనేక రాజకీయ ఖైదీలు జైళ్లలో మగ్గుచున్నారు—లాఠీ చార్జీలు ఎక్కువౌచున్నవి.

కొచ్చిన్‌లో మేడిపండువంటి నూతన రాజ్యాంగ విధానము

భూపాల్

పత్రికలపై నిషేధం

భూపాల్ సంస్థానములో, యీక్రింది పత్రికలకు విపరీతమైన సెక్యూరిటీలు అడుగుటవల్ల వాటి ప్రచురణను ఆపివేయవలసి వచ్చెను.

'సుభాయి వతన్': 'సుభాయి వతన్ సని': 'ముషీర్-ఈ-వతన్': 'కర్వాన్': 'అజాద్': 'రెహనూమా': 'షఫాక్': 'ప్రజాపుకార్': 'ప్రజామిత్ర'.

ఇవిగాక, యితర రాష్ట్రముల నుంచి యీ క్రింది 13 పత్రికలు భూపాల్ సంస్థానములోనికి రాకూడదు. 'మదీనా': 'బిజనౌర్': 'హిందూ': 'తేజ్': 'హిందుస్థాన్' 'అర్జున్': 'సుభాయి వతన్' (ఢిల్లీ): 'రియాసత్': తాకత్': 'మిలాప్': 'కర్మవీర్': 'హిందూ' (ఢిల్లీ): 'స్వరాజ్': 'అఖండ భారత్'.

రాజకీయ శిక్షలు.

గత మూడు సంవత్సరములలో 16 గురను ప్రభుత్వం రాజద్రోహ నేరమునకు వివిధ శిక్షలు విధించి, జైళ్లలో పెట్టినది. వారు:

1. యస్. ఎ. ఖాన్ (మొదటిసారి 3 నెలలు, రెండవసారి 2 సం. కఠినశిక్ష)
2. యఫ్. ఎ. సరూర్ (1½ సం. కఠిన శిక్ష)
3. మౌలానా తాజ్‌మషరిక్ (9 నెలల కఠిన శిక్ష)
4. ఎ. ఆర్. కాకాట్ (6 నెలల కఠిన శిక్ష)
5. లాల్‌సింగు, బి. యే. (6 నెలల కఠిన శిక్ష)
6. చట్టూర్ నారాయణ్, బి. యే., ఎల్. ఎల్. బి. (6 నెలల కఠిన శిక్ష)
7. భైరవప్రసాద్ (4 నెలల కఠినశిక్ష)
8. ఉద్ధవదాసు (4 నెలల కఠిన శిక్ష)
9. సన్నేలాల్ (2 నెలల కఠిన శిక్ష)
10. శివనారాయణ (2 నెలల కఠినశిక్ష)
11. భగవన్‌దాసు (2 నెలల కఠినశిక్ష)
12. డా॥ జమునా ప్రసాద్ (4 నెలల కఠిన శిక్ష)
13. అహమ్మద్ మక్కీ (2 నెలల కఠిన శిక్ష, జుల్మానా)
14. హఫీజ్ ఆలే (2 నెలలు, జుల్మానా).
15. మౌల్వీ అఫర్ హుస్సేన్ (2 నెలలు, జుల్మానా).
16. హఫీక్ హుస్సేన్ (1½ నెల కఠిన శిక్ష).

గతమూడు సంవత్సరములలో యీ ముగ్గురు ప్రచారకులను డిటెన్యూలుగా ఉంచబడిరి.

1. యం. మహదీ.
2. ఫజుల్ అన్సారీ.
3. యం. ఇర్‌ఫాన్.

పౌరసత్వపు హక్కుల సంఘము యీ సంస్థాన మందలి పరిస్థితులను గురించి విచారణ చేయుటకు కోరగా, కోరిక నిరాకరింపబడెను.

ఒరిస్సా

ఒరిస్సాలో, నీలగిరి సంస్థానాధీశ్వరుడు యీ క్రింది ఫర్మానాను జారీ చేసెను.

" ఈ సంస్థానములో ప్రస్తుతము పనిచేయు చున్నట్టియు, ఇకముందు స్థాపింపబడ నున్నట్టియు సంస్థలు రిజిస్టరు చేయబడ వలెను. కాబట్టి, ఈరోజు లగాయతు 7 రోజులలో ప్రస్తుతము పనిచేయుచున్న సంస్థలు రిజిష్ట్రేషన్ కొరకు దివాణం వారి అనుమతిని పొందవలెను. ఇకముందు స్థాపింపబడు సంస్థలు 15 రోజులకు ముందే ఇట్టి అనుమతిని పొంది యుండవలెను."

ఇది 1938 వ సం. యొక్క మొదటి రిగ్యులేషన్. రెండవ రిగ్యులేషన్ ప్రకారం, ఏ బహిరంగ సభనైనను జరుపదలచుచో వారం రోజులకు ముందుగా దివాణపు అనుమతిని పొందవలెను.

రామదుర్గ

రామదుర్గ కర్ణాటక రాష్ట్రములో చిన్న సంస్థానం. దానిలో 40 గ్రామములు. 35,454 మంది జనసంఖ్య. సంస్థానాధిపతి యీ క్రింది విధముగా తన ఆదాయమును ఖర్చు చేయుచున్నాడు.

	రూ.
పరిపాలన	38,000
పోలీసు	17,000
విద్య	98,000
పి. డబ్ల్యూ. డి.	41,000
దేవస్థానం	10,000
సరంజాం	9,000
ఆరోగ్యం.	5,718
సంస్థానాధిపతి యొక్క సొంత ఖర్చు	34,000

20 సంవత్సరములలో యీ సంస్థానాధిపతి తన సంవత్సరాదాదాయమును రు. 70,000 నుండి రు. 2½ లక్షలకు పెంచెను. పన్నుల భారమును రైతులపై హెచ్చించుట వల్లనే యీ పెరుగుదల వచ్చెను.

తమకు ప్రక్కనున్న బ్రిటిషు ఇండియా రైతులకు కాంగ్రెసు ప్రభుత్వం రిమిషన్ యిచ్చుట చూచి, రామదుర్గ రైతులుకూడ పన్నుల తగ్గింపునకు ఒక ఉద్యమమును లేవదీసిరి. కొన్ని వేల మంది రైతులు తమ సంస్థానాధీశ్వరుని వద్దకు రాయబారము వెళ్ళి పన్నులు తగ్గించమని కోరిరి. కాని, అతడు నిరాకరించెను. నిరాకరించుటే గాక, పోలీసుల చేతను, మిలిటరీ చేతను లాఠీచార్జి చేయించెను. అయినప్పటికి రైతులు ధైర్యమును వీడక సత్యాగ్రహమును ప్రారంభించిరి. సుమారు 2 నెలల నుంచి పన్నుల నిరాకరణోద్యమమును సాగించి తుదకు చాలమట్టుకు జయమును పొందిరి. సత్యాగ్రహము జరుగుచున్నంత కాలము, బహిరంగ సభలు సంస్థానాధీశ్వరుని అనుమతి లేకుండా పెట్టరాదని ఒక ఆర్డినెన్సు ప్రకటింపబడెను.

మైసూరు.

ఈ మధ్యనే, మైసూరు శాసనసభలో పత్రికా శాసనము సవరింప బడెను. సెక్యూరిటీలకు సంబంధించిన క్లాజులు పూర్వముకంటె కఠినము చేయబడెను.

తిరువాన్కూరు

చెంగన్నూర్‌లో, తిరువాన్కూర్ సంస్థాన ప్రజల కాంగ్రెసు తరపున జరుగుచున్న బహిరంగ సభను సంస్థాన పోలీసులు చెదరగొట్టి, ప్రజలపై లాఠీఛార్జి చేసిరి. 500 మంది ప్రజలకు లాఠీదెబ్బలు తగిలెనని అచ్చటి కాంగ్రెసు నాయకులు ప్రకటించి యున్నారు. మాట్లాడవలసిన ఉపన్యాసకులు ఉపన్యాస వేదికపై ఉండగా, చాలమంది రౌడీలును, వారితో కలిసి పోలీసులును దౌర్జన్యముగా క్రిందికి త్రోసిరి. అనేక మంది పెద్దమనుష్యులను రాళ్లతో కొట్టిరి.

తిరువాన్కూర్ సంస్థానంలో నేటి సమస్య రాజకీయ సంస్కరణములు కాదు; శాంతి మార్గములలోపోవు ప్రజలు సామాన్య పౌరసత్వ హక్కులు లేకుండా, రౌడీల వల్లను పోలీసుల వల్లను ఎంత కాలము హింసింప బడవలెననేదే నేటి సమస్య అని రామచంద్రన్ (అ. భా. కాం. కమిటీ సభ్యుడు) గారు వ్రాయుచున్నారు.

ఈ లాఠీఛార్జిని గురించి విచారణచేసి నేరస్థులను శిక్షించుటకు బదులు తిరువాన్కూరు ప్రభుత్వం ఒక కమ్యూనిక్ యిచ్చింది. ఇట్టి దౌర్జన్యము లన్నియు సంస్థాన ప్రజల కాంగ్రెసు చేయుచున్న తప్పుడు ప్రచారమువల్లను, చేబట్టిన హింసాయుత పద్ధతుల వల్లనేననియు, కాబట్టి ప్రజలు కాంగ్రెసు యెడల ఎట్టి విశ్వాసమును చూపవలదనియు ఆ కమ్యూనిక్ యొక్క సారాంశము.

అంతేగాక, మిస్ మాస్‌కారినీ, కె. పి. నీలకంఠ పిళ్లే గార్లపైనను, యిరువుర పత్రికా సంపాదకులపైనను రౌడీలవల్ల జరిగిన అత్రమములను గురించి ప్రభుత్వము విచారణ చేసెననియు, కాని నేరస్థులు పట్టుబడలేదనియు, మిస్ మాస్‌కారినీగారి ఆరోపణలలో ఆధారమేమియు లేదనియు ప్రభుత్వ ప్రకటనలో గలదు.

కొచ్చిన్

కొచ్చిన్ సంస్థానములో యీమధ్యనే మేడిపండు వంటి ఒక నూతన రాజ్యాంగ చట్టము నంటగట్టి, అదే బాధ్యతాయుత ప్రభుత్వమని పిలుచుచున్నారు. ఈ చట్టముతో కొచ్చిన్ యితర సంస్థానములకు మార్గదర్శక మైనదనిన్నీ, ఇక భూతల స్వర్గం కొచ్చిన్‌లో వెలయుననిన్నీ పత్రికలు శ్లాఘించుచున్నవి.

ఈ చట్టము ననుసరించి, కొచ్చిన్‌లో కార్యనిర్వహణ మంతయు మహారాజాగారి దివాన్‌యొక్కయు, ఆయన చేతనే నియమింపబడు ఒక మంత్రి యొక్కయు స్వాధీనములో ఉండును. ఈ మంత్రి మహారాజాగారి యిష్టమున్నంత కాలమే ఉద్యోగములో నుండును. కాని, శాసన సభకు జవాబుదారీ వహించు నంతవరకు ఉద్యోగము నుండి తొలగించ బడదని ఆక్టులో ఉన్నది.

ఈ మంత్రి వ్యవసాయము, ఆయుర్వేదము, పంచాయతీలు, ఆరోగ్యము, గృహ పరిశ్రమలు, పరపతి సంఘములు, హరిజనోద్ధరణ — యీ ట్రాన్సుఫర్డు శాఖలపై సంపూర్ణాధికారమును కలిగి యుండును.

శాసనసభ

శాసననిర్మాణము విషయమై కొచ్చిన్‌లో 58 సభ్యులతో గూడిన ఒక శాసన సభ ఉండును. అందు 38 రు మాత్రమే ఎన్నికల ద్వారా వచ్చు సభ్యులు. మిగిలిన 20 మంది నామినేటెడ్ సభ్యులు. ఈ శాసనసభ మామూలుగా 3 సం.ల వరకు ఉండును. కాని, మహారాజావారు తమ యిష్టమైనప్పుడు రద్దు చేయవచ్చును. స్కూలుఫైనల్ పరీక్ష ప్యాసైన వారికిని, గవర్నమెంటుకు పన్ను కట్టువారికిని మాత్రమే ఎన్నిక హక్కుగలదు. దివానే యీ శాసన సభాధ్యక్షుడు.

ఈ శాసనసభలో చర్చింపరాని అంశములు చాల గలవు. మహారాజావారి కుటుంబ వ్యవహారములు, సంస్థానము యొక్క బయటి వ్యవహారములు, దేవస్థానపు విషయములు, మిలిటరీశాఖ, హైకోర్టు, నాణెములు - వీటిని గురించి చర్చ పనికిరాదు.

ఇంతేకాదు. కొన్ని బిల్లులపై గాని, సవరణలపై గాని చర్చ జరుగునప్పుడు, అట్టి చర్చను ఆపివేయుటకు దివానుకు అధికారము గలదు.

ఆర్థిక విషయములలో, సంస్థానమునకు గల 87 లక్షల రూపాయల ఖర్చులలో 30 లక్షల రూపాయలపై శాసన సభకు అధికారము లేదు.

ప్రత్యేకాధికారములు.

సంస్థానములో ఎట్టి సమయము నందైన శాసనములు చేయుటకు గాని ఆర్డర్లు పంపుటకు గాని, ప్రకటనలు చేయుటకు గాని మహారాజావారికి సంపూర్ణాధికారములు గలవు.

మన మంత్రుల కర్తవ్యము

1. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించాలి

2. విడుదల చేయాలసిన రాజకీయ ఖైదీలు

ప్రేమ ప్రకాశ్, హజారా సింగ్, ఖుశీరాం, శంభునాద్, బచ్చు లాల్.

(ఊటీ బ్యాంకు, మద్రాసు బాంబు కేసు ఖైదీలు)

3. నిషేధము తొలగించాలసిన పుస్తకాలు

సామ్రాజ్యవాదము, కమ్యూనిస్టు కరపత్రము, కారల్ మార్క్సు ఉపదేశములు, 1905 రష్యను విప్లవము, వినాయక సావర్కారు జీవితము, రాజనీతిసారము, నీతిమంజరి, అభినవభారత చరిత్ర.

4. రద్దు చేయాలసిన నిర్బంధ చట్టాలు

ప్రెస్సు ఆక్టు, క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు, 124. A. సెక్షను, 108 సెక్షను, 144, 153. A. 144 కమ్యూనల్ తగాదాలకే వర్తింప జేయాలి.

5. క్రొత్తపట్టణముపై నిషేధము తొలగించాలి

6. పోలీసు అధికారాలను అరికట్టాలి

సభలలో సి. ఐ. డి. పోలీసు రిపోర్టింగు మానివేయాలి. పోలీసులు ప్రజాసేవకుల వెంటాడడము ఆపివేయాలి.

డిసిప్లినరీ చర్యల కసమ్మతి

తూ. గో. జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గము గావించిన తీర్మానం.

ఈ క్రింది పౌరస్వత్వపు హక్కుల్ని సంరక్షించడానికి మద్రాసు మంత్రి వర్గంవారు వెంటనే పూనుకోవలసినదిగా ఈ సంఘం వారు కోరుతున్నారు.

1. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగింపబడాలి.
2. రాజమండ్రీ శ్రీనివాస ప్రెస్ కిచ్చిన నోటీసు ఉపసంహరించు కోవాలి.
3. పుస్తకాలపై నిషేధం తొలగించబడాలి.
4. పోలీసు నిఘా తొలగించబడాలి.
5. 124 ఎ. మొదలగు నిర్బంధచట్టాల్ని రద్దు చేయాలి.

రాజమండ్రీ, 1—7—38. | పి. అనంతం, కార్యదర్శి

ఇట్టి తీర్మానమునే రాజమండ్రి పట్టణ యువజన సంఘ సమావేశము చిలకమర్రి సత్యనారాయణాచార్య గారి అధ్యక్షత క్రింద సమావేశమై కావించినది.

★

"పట్టాభిగారి ప్రెస్టేజికి భంగం లేదు!"

'సోషలిస్టు, యువజన నాయకులతో సమాధానపడాలి'

ఇటీవల పట్టాభిగారి అధ్యక్షత క్రింద ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘ వర్కింగు కమిటీ సమావేశంలో అల్లూరి సత్యం మొదలగు ఆంధ్ర యువజన సోషలిస్టు నాయకులమీద అనేక నేరాలుమోపి డిసిప్లినరీ చర్య తీసుకోబడ్డది. ఇది చాల అక్రమమని అన్యాయమని అనేక సంస్థలు వ్యక్తులు బహిరంగంగాను, కాన్ఫరెన్సుల ద్వారాను తెలియపరిచారు. కాని ఇంతవరకు వీటిని గురించి ఏమీ జవాబులేదు. నిజంగా చూస్తే ఉడసనాతన కాంగ్రెసువాదులమని అనుకుంటేవారు అనుదినము కాంగ్రెసు ఆజ్ఞలకు స్వలాభాలకోసం ధిక్కరించే వారిపైనీ కాంగ్రెసులోనే వుండి కాంగ్రెసు ఆజ్ఞల నుల్లంఘించి ఘంటాపథంగా ఎలెక్షన్లలో వ్యతిరేకించి చేసినవారిని; చూచి చూడకుండా విడిచిపెడుతూ సర్వకాల సర్వావస్థలయందు కాంగ్రెసు స్వాతంత్ర్యోద్యమాన్ని అణుమాత్రమైనను మరవక తీరని సేవచేయుచున్న ప్రజాసేవకులు ఉద్రేకములో వ్యక్తిగతంగా 'డు యువర్ వర్క్స్' అనేపదా లుపయోగించినందుకు కత్తిగట్టి, రంధ్రాన్వేషనముచేసి, పనికట్టుకొని రిపోర్టులు తీసుకొని ఈ విధంగా చేయటం మట్టుకు పట్టాభిగారిబోటి వ్యక్తికి తగిన పనికాదని నామనవి.

నేను వారిని రెండు మూడు తడవలు కలుసుకొనినపుడు 'అయ్యా వారు మీరు అంతా ఒకచో సమావేశమై ఒకరు చేసిన నేరముల నింకొకరు పేర్కొని ఎవరివల్ల తప్పుంటే వారుగాని, ఉభయపక్షముల వారివల్ల తప్పుంటే ఉభయ పక్షములవారుగాని క్షమాపణలు చెప్పుకోమని' చెప్పాను. కాని మహానాయకులకు నాబోంట్ల మాటలు లెక్కా!

ఇప్పటికైనా ఆంధ్రయువజన సోషలిస్టు పక్షముల తరపున బాధ్యత గలవారిని కొందరిని తాము పిలిపించి విపులముగా విచారించి తమ తప్పును దిద్దుకొని తీసుకున్న చర్యలను రద్దుచేసి, ఇకముందు జాతీయ ఐక్యతకొరకు కవలంబించ వలసిన పద్ధతులను నిర్ధారణ చేసుకుంటే బాగుంటుందని నామనవి.

ఇంతలోకే పట్టాభిగారి ప్రెస్టేజికి భంగం ఏమీ వాటిల్లదు. స్వాతంత్ర్య పోరాటమును ముమ్మరముగా సాగించవలసిన రోజులలో యోధులలో యోధుల కెందులకీ మనస్పర్థలు, వ్యక్తిగత ద్వేషాలు?

రాజకీయంగా ఈ సోదరులు తప్పుమార్గము త్రొక్కారనిగాని, స్వాతంత్ర్య పోరాటానికి ముప్పు వాటిల్లు పనులేమైనాచేసి, స్వాతంత్ర్య విరోధులతో కలిసి పోయినారనిగాని వారు చెప్ప సాహసించరనుకుంటాను.

అటువంటప్పు డెందుకీ ప్రెస్టేజీ? అందరిని పిలిచి చెప్పవలసిన మాటలు చెప్పి పంపరాదా?

అన్నాప్రగడ కామేశ్వరరావు,
28—6—38.

అల్లూరి సత్యనారాయణ ప్రభృతులపై గావించిన డిసిప్లినరీ చర్యలకు ఈ క్రింది సంఘాలవారు అసమ్మతిని తెల్పిరి.

(1) వీరులపాడు విద్యార్థి సంఘం
(2) పెండ్యాల గ్రామకాంగ్రెసు సంఘం
(3) మల్లిపూడి గ్రామకాంగ్రెసు కార్యవర్గము
(4) అంపాపురం గ్రామ కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం
(5) తూ. గో. జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గము
(6) రాజమండ్రి పట్టణ యువజన సంఘం

నెల్లూరు తాలూకా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం

యీనెల 8 తేది కనుపర్తిపాడు గ్రామంలో సాయంత్రం 5 గం॥లకు జరుగును. కాన సభ్యులెల్లరు రా గోరుచున్నాను.

కార్యక్రమము

1. యిరిగేషను విషయము
2. మద్రాసు ప్రధాన మంత్రిగారి నెల్లూరిరాక
3. కార్యదర్శి తెచ్చు యితర విషయములు

యం. బాలసుబ్రహ్మణ్యము
నెల్లూరు తాలూకా రైతుసంఘ సెక్రటరీ.

★

పశ్చిమ గోదావరిజిల్లా రైతుసంఘ సాధారణ సభ్యుల సమావేశము.

ది 9—7—1938 న శనివారం మధ్యాహ్నం 2 గం.లకు తాడేపల్లిగూడెంలోని లోకల్‌ఫండు విశ్రాంతి భవనమున జిల్లా రైతుసంఘ సాధారణ సభ్యుల సమావేశము జరుగును గాన సభ్యులెల్లరు రా ప్రార్థితులు.

చర్చనీయాంశములు

(1) 7వ ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభకు ప్రతినిధుల ఎన్నిక
(2) కార్యదర్శిచే పెట్టబడు యితర విషయములు

ఏలూరు, 2—7—38. | పేటేటి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి.

★

కృష్ణాజిల్లా విద్యార్థి సంఘము

ప్రధాన మంత్రిగారు ఈ నెల 15 వ తారీఖున కృష్ణాజిల్లాయందు పర్యటనము చేయు సందర్భమున బందరులో జిల్లా విద్యార్థి సంఘము తరపున మెమోరాండము సమర్పింపబడును. జీతములను హెచ్చుజేయుట, 8వ అధ్యాయము సవరించబడినను, విద్యార్థుల అభివృద్ధికి ఆటంకముగా నుండుట మొదలగు కోర్కెలపై తీవ్రాందోళన చేయవలసియున్నది. ఆనాడు బందరులో విద్యార్థుల డిమాన్‌స్ట్రేషన్ వుండునుకాన అన్ని స్కూళ్లనుండి విద్యార్థులు విరివిగా విచ్చేసి పాల్గొనవలసినదిగా ప్రార్థన.

ఇట్లు
కాట్రగడ్డ రాజగోపాలరావు,
ప్రధాన కార్యదర్శి.

ఒకే గదిలో ఏడెనిమిది కుటుంబములు

బొంబాయిలో శిశువుల చిత్రవధ

భారతీయ కార్మికుల అధోగతిని గురించి జనీవాలో ఉపన్యాసం

భారతదేశము నుండి కార్మిక ప్రతినిధిగా వెళ్ళిన యస్. వి. పరులేకర్‌గారు యీమధ్య జనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశములో ఉపన్యసించుచు, భారతీయ కార్మికుల స్థితిగతులను గురించి యీక్రింది విధముగా మాట్లాడిరి:—

జీతములు

"భారత దేశంలో, సామాన్య కార్మికుడు సంపాదించే జీతముతో అత్యవసరమైన జీవితావసరములు కూడ దొరకుట దుర్లభము. 1921 వ సం॥ లో, ఫింద్లేషిర్రాస్‌గారు బొంబాయి కార్మికుల ఆదాయ వ్యయములను గురించి విచారణచేసి ప్రకటించిన రిపోర్టులో కరవుకాలమందు ఒక్కొక్క మనుష్యునికిచ్చు ధాన్యములో సమానముగాగాని, బొంబాయి జైలు రూల్సు ప్రకారం ఒక్కొక్క ఖైదీకిచ్చు ఆహారము కంటె తక్కువగాగాని పారిశ్రామిక కార్మికుడు తెచ్చుకొను చున్నాడని యున్నది. ఆ రిపోర్టు ప్రకటింపబడిన తరువాత నుండి నేటివరకు పరిస్థితులు నానాటికి క్షీణించు చున్నవి. 1921 లో కంటె యీరోజున కార్మికుల జీతములు చాల తక్కువ. ఈ మధ్య, 1933 లో బొంబాయి ప్రభుత్వం కార్మికుల జీతములను గురించి కొన్ని లెక్కలు తయారు చేసెను. వానిప్రకారం, గోకక్ బట్టల మిల్లులలో పనిచేయు కార్మికులలో 100 కి 18 మంది నెలకు రు 2 మొదలు రు. 6 ల వరకును, షోలాపూర్ బట్టలమిల్లు కార్మికులలో 100 కి 32 రు నెల 1కి రు. 5 మొదలు రు. 10 ల వరకును; బొంబాయి నగరంలో 100 కి 32 రు కార్మికులు నెల 1కి రు. 15 మొదలు రు. 20ల వరకును సంపాదించు చున్నారని తెలియు చున్నది.

యజమానుల క్రౌర్యం

"భూములనుండి వెడల గొట్టబడిన రైతుల సంఖ్య ఆనాటికానాడు విపరీతంగా పెరిగి పోవుచున్నది. వారు పల్లెలనుండి పట్టణములకు చేరుచున్నారు. యజమానులిది కనిపెట్టి, జీవితావసరములను కొనుక్కొనుటకు కావలసిన వాటికంటె చాలా తక్కువ జీతములను కార్మికుల కిచ్చుచున్నారు. ఇంతకంటె యెప్పుడూ ఎక్కువ చేయరు. యజమానుల ప్రతికూల వైఖరివల్ల కార్మిక సంఘములు చాల బలహీనముగనున్నవి. జీతములను హెచ్చుచేయగల శక్తి వాటికి లేకుండా పోవుచున్నది.

ప్రభుత్వపు నిర్లక్ష్యము.

"కార్మికులకు కనీసపు జీతము నిర్ణయించుటకు ఇండియా ప్రభుత్వమెట్టి శాసనమును చేయకుండుటచే, భారతీయ కార్మికులు నిత్యము అనుభవించు బాధలయెడ నిర్లక్షము వహించు చున్నదని చెప్పవలసి యున్నది.

ఆరోగ్య వసతులు

"భారతీయ కార్మికులు జబ్బులనుండి, మునలితనమునుండి, బాపునుండి రక్షించుకొనుటకెట్టి సదుపాయములు లేవు. క్షయ, మొదలైన ప్రమాదకరమగు రోగములతో బాధపడు కార్మికులు జీవితావసానము వరకును మిల్లులలోనే బానిసలవలె పనిచేయుచున్నారని బొంబాయి ప్రభుత్వముచే నియమింపబడ్డ లేడీ డాక్టరు యొక్క రిపోర్టు తెలుపుచున్నది. ఈ విధముగా అధోగతిలో నున్న మానవ జాతియొక్క హృదయ విదారకమగు దృశ్యమును చూచుచు కూడ, ప్రభుత్వము కార్మికుల ఆరోగ్యమును కాపాడుట కెట్టి శాసనమును చేయలేదు. అందువల్ల, కార్మికులలో మరణముల సంఖ్య నానాటికిని భయంకర స్వరూపమును దాల్చుచున్నది.

కొత్త కార్మిక వర్గం.

"ఐరోపా ఖండములోవలె భారతదేశంలో నిరుద్యోగ సమస్య అంత యెక్కువ ప్రాధాన్యత వహించుట లేదనియు, కారణమేమనగా, భారతీయ కార్మికులు మాటిమాటికి పట్టణములను విడిచిపెట్టి పల్లెలకు పోవుచుందురనియు, కాబట్టి, నిరుద్యోగ భీమా మొదలైన సౌకర్యములు యిక్కడ చేయ నవసరము లేదనియు ప్రభుత్వము వారు అనేకసార్లు వాదించి యున్నారు. కాని యదార్థము చెప్పవలసి వచ్చుచో, భారత దేశమందు ఒక కొత్తరకపు శ్రామికవర్గం (proletarians) నేడు స్థావర మేర్పరచుకొని యున్నది. పల్లెలతో వారికి గల సంబంధము పూర్తిగా తెగిపోయెను. ఇందలి సత్యము గవర్నమెంటు రిపోర్టుల వల్లను, యీ సమస్యను గూర్చి పరిశోధనలు సల్పిన అర్థ శాస్త్రజ్ఞుల గ్రంథముల వల్లను తెలియగలదు. లక్షలాది నిరుద్యోగులు దేశములో తిండిలేక అల్లాడుచున్నారు. నిరుద్యోగ బాధనుండి విముక్తులగుటకు అనేకమంది ఆత్మహత్యలు చేసికొనుచున్నారు. అనేకమంది ఆకలికి ఆగలేక చనిపోవుచున్నారు. ఈ వివరములు బొంబాయి నగరమందలి మ్యునిసిపాలిటీ లెక్కలలో దొరకగలవు. దేశములో నిరుద్యోగ బాధ ఉన్నదని చెప్పుటకు ఇంతకంటె ప్రబల నిదర్శనము లేదు.

కార్మికుల యిండ్లు.

"1931 వ సంవత్సరపు గవర్నమెంటు జనాభా లెక్కలలో, దేశమంతటికి యెక్కువ పరిశ్రమలు గల బొంబాయి నగరమునందు కార్మికుల యిండ్లు చూచినచో, ఎట్టి నాగరికత జాతికైనను అవమానము తెచ్చిపెట్టునని వ్రాయబడి యున్నది. బొంబాయిలోని కార్మికులు 100కి 95 మంది ఒక్కొక్క గదికి ఒక్కొక్క కుటుంబము చొ॥న నివసించుచున్నారు. కాలిబాటలే యిండ్లుగా చేసికొన్న కార్మికులు కొన్ని వేలమంది ఉన్నారు. ఒకే గదిలో రెండేసి కుటుంబముల చొప్పున నివసించు కార్మికులు వేలకొలది ఉన్నారు, ఒకే గదిలో యేడెనిమిది కుటుంబముల చొప్పున నివసించు కార్మికులు కూడా చాలమంది ఉన్నారు.

శిశువుల చిత్రవధ.

"1923-24లో బొంబాయిలో శిశువుల మరణ లెక్కలు యీక్రింది వివరములను తెలియ జేయును.

1 గదిలో నివసించువారు.	1000 కి	524
2 గదులలో	,,	395
3 గదులలో	,,	255
4 గదులలో	,,	247

నేటికిని ఈ పరిస్థితులిట్లే ఉన్నవి. కార్మికులు ఆరోగ్యమైన యిండ్లలో నివసించుటకును, శిశువుల ఈచిత్రవధను ఆపుటకును ప్రభుత్వము యింతవరకును తగిన యేర్పాట్లు చేయలేదు. భారతీయ కార్మికుల స్థితిగతులను గురించి విచారణ సల్పి వ్రాయబడ్డ రాయల్ కమీషన్ రిపోర్టులోని ప్రధానాంశముల వేటినీ ఇండియా ప్రభుత్వం అంగీకరించ లేదు. కార్మికుల ఆరోగ్యము, యిండ్లు జీతములు మొదలైన సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించలేదు. అంగీకరించిన కొన్ని సిఫార్సులను ఆచరణలో పెట్టలేదు.

కార్మిక సంఘములు

"కార్మికులు సమ్మె చేయునప్పుడు యజమానులు, గవర్నమెంటు వీటిని పూర్తిగా వ్యతిరేకింతురు. గవర్నమెంటు క్రూరమైన నిర్బంధ విధానము నవలంబించును. ఇందువల్లనే ఇండియాలో బలమైన కార్మికోద్యమము యేర్పరచుట కష్టము. లక్షలాది కార్మికులను పనులనుండి తొలగించుచున్నప్పటికి, ఎమర్జన్సీ పవర్సు అక్టు, క్రిమినల్ లా ఎమెండుమెంటు అక్టు, 144 వ సెక్షను, కార్మిక నాయకులను కార్మిక సేవకులను ఎరస్టు చేయుట—యివి పూర్తిగా అమలు జరుగుచున్నప్పటికి భారతీయ కార్మికులు తమ సంఘములను కట్టుదిట్టము చేసికొనుచున్నారు. ఇది శ్లాఘింప వలసిన విషయము.

యజమానుల వైఖరి.

"కార్మికుల కష్టములు ఒక పెద్ద గుట్టవలె ప్రోగుపడే వరకు యజమానులు ఊరకొందురు. అనేక ఉపాయములతో కార్మికుల స్థితిని దుర్భరమయ్యేటట్లు చేయుదురు, తమలో తమకుగల పోటీద్వారా వచ్చే నష్టములను కార్మికులపై త్రోయుటకు మార్గములు వెదకెదరు. కార్మికులు తాళజాలక సమ్మెలకు దిగుచో, యివి తీవ్రవాదుల ఆందోళనా ఫలితములని నిందింతురు. కాని, సంతృప్తి చెందిన యే కార్మికుడును ప్రచారము వల్లగాని, ఆందోళన వల్లగాని సమ్మెచేయడు. కార్మిక సంఘములను గుర్తించుటకు బొంబాయి మిల్లు యజమానులు 23 షరతులు కోరిరి. వీటి సారమేమనగా, ఇండియాలో స్వతంత్రమైన కార్మిక సంఘములు ఉండరాదనియే. ఆ షరతులు కార్మిక సంఘముల ఉద్దేశమునే భంగపరచునవై యున్నవి.

రైతుల అగచాట్లు.

"వ్యవసాయ పరిశ్రమ నేటికంటె అభివృద్ధి దశలో ఉంది, రైతుల ఆదాయము హెచ్చిననే తప్ప, పారిశ్రామిక కార్మికుల స్థితిగతులు బాగుపడవని డైరెక్టరుగారు నిర్ణయించిరి. ఈ మాటలను ఇండియా ప్రభుత్వమువారు, మిల్లు యజమానులు ఒక సాకుగా తీసికొని, కార్మికుల అభివృద్ధి విషయంలో నిర్లక్షము వహించగలరు. నా దేశమందు ప్రస్తుతము అమలులోనున్న వ్యవసాయ నిర్మాణమును చూచినచో, యీ పరిశ్రమలో యెట్టి అభివృద్ధికి అవకాశముండదని స్పష్టపడగలదు. భూమిపై కష్టపడే రైతుయొక్క ఆదాయం ఇప్పటికంటే ఎక్కువ కాదనే చెప్పవలసి యుండును. దేశమందు 100 కి 47 వంతుల భూమి జమీందారీ పద్ధతి ప్రకారమును, 53 వంతులు రైత్వారీ పద్ధతి ప్రకారమును సాగుచేయబడుచున్నవి. రైత్వారీ భూములు సహితము అన్నియు రైతుల స్వాధీనంలో ఉండుటలేదు. క్రమ క్రమముగా షాహుకార్ల చేతుల లోనికిని, పెద్ద పెద్ద భూస్వాముల చేతుల లోనికిని పోవుచున్నవి. 1931 లో భారతీయ రైతాంగము యొక్క మొత్తపు ఋణము 900 కోట్ల రూపాయలనియు, ప్రతియేటా ఈ ఋణముపై 187 కోట్ల రూపాయలు వడ్డీగాను చెల్లించవలసి యున్నదనియు ప్రభుత్వ విచారణ సంఘ నివేదికయే చెప్పుచున్నది. కాబట్టి, రైతుల స్థితి బాగుపడినప్పుడే, పారిశ్రామిక కార్మికుల స్థితిని బాగుచేయుట సాధ్యమని చెప్పుటలో అర్థమేమనగా, శాశ్వతముగా యీ కార్మికులను నేటి స్థితిలోనే ఉంచవలెనన్న మాట; మరొక అర్థము దీనికి లేదు".

ఆర్థిక విధానములో అవకతవకలు.

"కొద్ది సంవత్సరముల క్రిందటనే, ఉత్పత్తి శక్తుల (productive forces) ఒత్తిడికి ఫలితంగా, ప్రస్తుతపు ఆర్థిక విధానం (అనగా, పెట్టుబడిదారీ విధానం) యేరీతిగా శిథిల మయినదో అందరము చూచియే యున్నాము. సరకుల ఉత్పత్తి అత్యధికముగానున్నప్పటికిని, ఈ అధికోత్పత్తియే ప్రజలకు బాధకరముగా పరిణమించెను; లక్షలాదిగా ఉన్న కష్టజీవులు, తాము ఉత్పత్తి చేసిన సరకులు ఎక్కువైపోయి నందున, తిండికి గతిలేని స్థితికి వచ్చిరి; ప్రస్తుతపు ఆర్థిక విధానమును ఎట్లయినను నిలబెట్టుటకు, అర్థములేని అమానుష పద్ధతులు అవలంబించ బడెను. ప్రజలకు ఎక్కువగా అవసరమైన సరకుల ఉత్పత్తిని తగ్గించివేసిరి, ఉన్న సరకులను నాశనముకూడ చేసిరి; సరకులను ఉత్పత్తి చేసే పద్ధతులకును, వాటిని ఉపయోగించుకొను విధానమునకును ఎడతెగని వైరుధ్యము ప్రస్తుతము అమలులోనున్న ఆర్థిక విధానము గల దేశము లన్నిటియందును కనపడుచున్నది. ఒక్క సోవియట్ రష్యాలోనే యీ అవకతవకలు లేవు."

మద్రాసు ప్రధాని ఆగమనము —మన కర్తవ్యము

శ్రీ పోతేపెద్ది నరసింహ మూర్తి

మన మద్రాసు ప్రధాన మంత్రిగారు త్వరలో మన ప్రాంతాలకు ప్రజల పరిస్థితులను వారి దైనందిన బాధక సాధకాలను స్వయంగా తెలుసుకొని పోవటా నికి రాబోతున్నారు. వారి రాకను పూర్తి అవకాశంగా తీసుకొని రైతు సంఘాలవారు, కూలి సంఘాలవారు, వ్యవసాయ కూలి సంఘాలవారు, క్రిమినల్ ట్రైబ్సు చట్టం కింద నగ్గిపోతున్న యానాదులు మొదలగు వారందరు పెద్దపెద్ద ప్రదర్శనాలు చేసుకుంటూ వచ్చి తమయొక్క బాధలను, కోర్కెలను మెమోరాండముల ద్వారా వారి కెరిగించవలెను. సామ్రాజ్య వ్యతిరేక లక్ష్యాలతో ఉండే యిటువంటి ప్రజాసామాన్య ప్రదర్శ నాలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఢీకొంటున్న కాంగ్రెసు సంస్థ తరపున వ్యవహరిస్తున్న మన మంత్రులకు యెక్కడలేని బలమును చేకూరుస్తయి. ప్రజల కష్టాలు తొలగించటానికని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు చేసే శాసన సభాందోళనాన్ని బలత్తరంపరిచి మరింత తీవ్రపరుస్తయి. ప్రభుత్వంపై ఒత్తిడిగా పరిణమిస్తయి. మన మంత్రులకు వారు కొనసాగించే కార్యక్రమంలో ప్రభుత్వాన్ని అడ్డం రానివ్వకుండా చేస్తయి. మన మంత్రులను ప్రజాపోరాటం నుంచి మరల్చి సంస్కరణ తత్వంలోకి లాక్కొని వెళ్లడానికి బ్రిటిషు ప్రభుత్వం పన్నే పన్నాగాలను అరికట్టుతయి.

ప్రజాసామాన్యం తమయొక్క కష్టాలను యెరి గించటమే కాకుండా, ప్రత్యేక రాజకీయ సమస్యలైన చీరాల ఖైదీలు, వూటీ బ్యాంకు కేసు ఖైదీలవిడుదల, గ్రంథ నిషేధాలు, భాషా ప్రయుక్తరాష్ట్రాలు మొదలగు వాటిమీద కూడ మెమోరాండములను సమర్పించ వలెను. ఈ ప్రదర్శనాలలో సోషలిస్టులు. యితర తీవ్ర శక్తులు పూర్తిగా పాల్గొని. వాటిని జయప్రద మొన ర్చాలి. అటువంటి ప్రదర్శనాలను తీసుకొని వచ్చే కార్యంలో గ్రామాల్లోని రైతులకు, పట్టణాల్లోని కూలీ లకు యితర ప్రజాసామాన్యానికి సాయపడాలి.

ఆంధ్రరాష్ట్రం మొదలగు సమస్యల మీద ప్రధాన మంత్రి యెడల అసంతృప్తి చెందిన కొంత మంది కొన్ని కొన్ని చోట్ల, తమ నిరసనను వెల్లడిం చడానికి గాను నల్లజెండాలను చూపుదామనుకుంటు న్నారు. దీనివల్ల, మన మంత్రులను బలవత్తర మొన ర్చటానికి బదులుగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని బలవత్తర మొనర్చిన వారగుతారు. ప్రజామోదము కలిగి, ప్రజల హక్కుల కొరకు పోరాడుతున్న మన మంత్రులకు నల్ల జెండాలను చూపటం ఆత్మహత్య చేసుకోటమే. మనము దీనిని తీవ్రముగా నిరుత్సాహ పర్చాలి. ప్రజా తంత్రపు ఆశయంతో పనిచేస్తున్న మనమంత్రుల యొక్క చేతలలో లోపాలున్న. ఆలోపాలను పోగొ ట్టుకొని, వారు పూర్తి ప్రజాతంత్ర పంథాకి అంటిపెట్టు కొని ఉండునటుల చేయాలసిన మార్గం నల్లజెండాలను చూపటం కాదు. ప్రజా ఉద్యమాన్ని పెంపు చేయవలసి ఉంటుంది. ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని అభివృద్ధి పర్చవలసి ఉంటుంది. ప్రజా ఉద్యమము తీవ్రమగు తున్నకొద్దీ, మన మంత్రులు తమ తప్పులను సర్దు బాటు చేసుకొంటూ ఉద్యమానికే అంటిపెట్టుకొని ఉండేట్టు ప్రోత్సహింప బడుతుంటారు. కనుక ప్రజల మధ్య మనయొక్క దైనందిన కృషి ద్వారా ప్రజా ఉద్యమమును పెంపొందించాలసి ఉంటుంది. కాని, అసంతృప్తిని కారణంగా పెట్టుకొని నల్లజెండాలను చూపటం సరియైన మార్గంకాదు. నల్లజెండాల ద్వారా మనయొక్క నిరసన చూపటం, ప్రజా పోరాటానికి వ్యతిరేకంగా, బ్రిటిష్ ప్రభుత్వ పక్షంగా ఉండే రియాక్ష నరీ మంత్రుల విషయంలో గాని, ప్రజాతంత్రంగా ఉండే మంత్రుల విషయాంలో కాదు. కనుక మన మంత్రులను ప్రభుత్వ పక్షంగానుండే అభివృద్ధి నిరోధక మంత్రిత్వా లతో సరి సమానంగా అంటకట్టగూటదు. మనము మన మంత్రులకు తగిన ఆదరణ, సన్మానము చూపాలి. నల్లజెండాలను ప్రదర్శించే ప్రయత్నాలను నిరుత్సాహ పర్చాలి.

★

స్కావెంజర్ల ఇబ్బందులు

ఈ రాజధానిలో స్కావెంజరు దాదాపు 50 వేల మంది వున్నారు. వీరి ఆర్థిక పరిస్థితులు చాల హీనమున నున్నను కాంగ్రెసు మంత్రివర్గము యిప్పటి వరకు కార్మికుల కనుకూల చట్టములేమి చేయనందుకు విచారించుచు వెంటనే యీ క్రింది కోర్కెలను నెర వేర్చుటకు తగిన చట్టమును ప్యాస్ చేయవలయునని ప్రధాన మంత్రిగారి ఆంధ్రదేశ పర్యటనములో స్కావెంజర్ల సంఘాలన్నియు కనీసము ఈ విషయము లను తెలియజేయ వలయునని కోరుచున్నాను.

1. స్కావెంజర్లను ఖాయపు నౌకరులుగచేయుట
2. రోజుకు 8 గంటలు మించనిపని
3. సంవత్సరమునకు జీతముపై 15 దినములు సెలవు. ఒక నెల ప్రెవిలేజి సెలవు.
4. నెల 1కి రు 15—0—0 లకు తక్కువ కాని జీతము
5. సర్వీసునుబట్టి జీతమెక్కువ చేయుట
6. రెండు నెలలు మెడికల్ సెలవు
7. స్త్రీలకు ప్రసవించు కాలమున నెల రోజులు జీతముతో సెలవు
8. ప్రావిడెంట్ ఫండ్
9. చెప్పులు, యూనిఫారము డ్రస్
10. శుభ్రమైన వసతి గృహము కట్టి ఇచ్చుట

పై విషయములన్ను ఆచరణలోనికి వచ్చునట్లు చేయుటకు ప్రతి స్థానిక స్కావెంజర్సు యూనియన్ తీవ్రమైన ఆందోళన చేయుచు వెంటనే తగు ప్రయత్న ములు చేయవలెనని స్థానిక సంఘములను హెచ్చ రించుచున్నాము.

నెల్లూరు, 1—7—38. రావి ఆదిశేషయ్య, కార్యదర్శి, నెల్లూరు మునిసిపల్ స్కావింజర్ల సంఘము.

Printed, Edited and Published by M. Annapurniah at Navasakti Press, Governorpet, Bezwada

END OF VOLUME